సూర్య www.suryaa.com 18వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
శనివారం | 3 మే 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 190
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, వైశాఖ శుద్ధ షష్టి మ.1.20, పునర్వసు సా.5.50 వరకు, వర్జ్యం ఉ.6.05 నుంచి 7.39 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.37 నుంచి 7.18 వరకు



## నగరంగా కాదు... ఓ శక్తిగా
# అమరావతి

● ప్రజల కలలు సాకారమయ్యే దిశగా తీర్చి దిద్దుతా ● వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా నిలవనుంది ● ఏపీకి నిధుల కేటాయింపులోనూ పెద్దపీట వేస్తున్నాం ● అగ్రశ్రేణి నగరంగా అమరావతి నిలవటం ఖాయం ● పెద్ద ప్రాజెక్టులు పూర్తి చేయడం చంద్రబాబుకే సాధ్యం ● అమరావతి పునః నిర్మాణ సభలో ప్రధాని మోడీ వరాల జల్లు

దేశ ప్రగతిలో ఆంధ్రప్రదేశ్ ఒక చోదకశక్తిగా నిలవనుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వం వికసిత్ భారత్ నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమిస్తోందని, వికసిత్ భారత్ నిర్మాణంలో ఏపి ఒక గ్రోత్ ఇంజిన్ గా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపిలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి, సంక్షేమ పథకాల జోరు పెరిగిందని, అందుకు అవసరమైన మేరకు కేంద్రం నుండి నిధులు ఇస్తున్నామని మోడీ చెప్పారు. ఏపీ రాజధాని అమరావతిని అగ్రశ్రేణి నగరంగా తీర్చిదిద్దేందుకు కేంద్రం పూర్తి సహాయ, సహకారాలు అందిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.





6 లో



సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



● ఆరంభ భారీ లాభాలు ఆవిరి ● ఒకానొక సమయంలో 900 పాయింట్లకు పైగా పెరిగిన సెన్సెక్స్ ● చివరకు 259 పాయింట్ల లాభంతో ముగిసిన సెన్సెక్స్

వివరాలు-5లో

## 600 చదరపు అడుగులకు మించొద్దు

● ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో 500 ఇండ్లు ● 5 నుంచి 20వ తేదీ వరకు 28 మండలాల్లో భూభారతి ● నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు ● జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి


3 లో

ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇండ్లకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

## కేంద్రం బీసీలపై చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి


2 లో

● బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చేసిన చట్టాన్ని అమలు చేయాలి ● దేశ వ్యాప్తంగా కుల గణన చేస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం ● ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే ముందు ఆత్మవిమర్శ చేసుకోవాలి ● గవర్నర్‌ను కలిసిన అనంతరం మీడియాతో మంత్రి పొన్నం

## పాక్‌పై ఆర్థిక దాడులకు భారత్ ప్లాన్


6 లో

● పహల్గామ్ దాడికి ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయం ● ఈ సారి ఆర్థికంగా దాయాదిని దెబ్బకొట్టే అవకాశం

పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది భారతీయులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదుల, దాని వెనక ఉన్న పాకిస్తాన్‌పై భారత్ తీవ్ర ఆగ్రహంతో ఉంది.

## అంతా ఇంతే!




లేకుంటే బాబు సహకరించరు సార్...

## బీసీల చిరకాల డిమాండ్‌ను గుర్తించిన ప్రధాని

● ప్రధాని సంచలన నిర్ణయంతో యావత్ దేశం హర్షిస్తోంది ● కులగణన తర్వాత చట్టసభలలో 50% రిజర్వేషన్లు.. ● కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ వంటి నిర్ణయాలు తీసుకోవాలి ● బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారేష్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య

ప్రధాని నరేంద్రమోడీ బీసీల చిరకాల డిమాండ్ను గుర్తించి..జనగణనలో కులగణన చేపడతామని సంచలన నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం విజయవాడ వేదికగా బెంజ్ సర్కిల్లోని ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్ ఆధ్వర్యంలో ఆర్ కృష్ణయ్య భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేయడం జరిగింది.


2 లో

## తెలంగాణలో డిగ్రీ ప్రవేశాలకు దోస్త్ నోటిఫికేషన్ విడుదల

మూడు విడతల్లో ప్రవేశాలకు అవకాశం

తెలంగాణలో డిగ్రీ ప్రవేశాలకు ఉన్నత విద్యామండలి దోస్త్ నోటిఫికేషన్ను విడుదల చేసింది. మూడు విడతల్లో ప్రవేశాలకు అవకాశం కల్పించారు. మే 3 నుంచి 21 వరకు మొదటి ఫేజ్ దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది.


2 లో

## కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపం



● తెలంగాణను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది ● మరోవైపు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది ● మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు

వివరాలు-2లో

## ఆర్టీసీ ప్రయాణికులకు తీపి కబురు


2 లో

● జనరల్, మెట్రో బస్ పాస్ దారులకు టీజీఎస్ఆర్టీసీ కొత్త సౌకర్యం ● రూ. 20 అదనపు చెల్లింపుతో 'మెట్రో కాంబో టికెట్' అవకాశం ● నగర ప్రయాణికుల సౌకర్యార్థం నిర్ణయం తీసుకున్నామన్న టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్

# హైదరాబాద్ ఆర్టీసీ ప్రయాణికులకు తీపి కబురు

● జనరల్, మెట్రో బస్ పాస్ దారులకు టీజీఎస్ ఆర్టీసీ కొత్త సౌకర్యం ● రూ. 20 అదనపు చెల్లింపుతో మెట్రో కాంబో టికెట్ అవకాశం ● ఈ టికెట్‌తో మెట్రో డీలక్స్ బస్సు సర్వీసుల్లో ప్రయాణించే వెసులుబాటు ● నగర ప్రయాణికుల సౌకర్యార్థం నిర్ణయం తీసుకున్నామన్న టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్




తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః హైదరాబాద్ నగరంలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే సాధారణ పాస్ హోల్డర్లకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) శుభవార్తను అందించింది. ఇకపై వారు అదనంగా రూ. 20 చెల్లించి మెట్రో డీలక్స్ బస్సుల్లోనూ ప్రయాణించేందుకు అవకాశం కల్పిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. నగర ప్రయాణికుల ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఈ కొత్త పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. దీనిని 'మెట్రో కాంబో టికెట్' పేరుతో పరిచయం చేశారు. జనరల్ బస్పాస్తో పాటు మెట్రో బస్పాస్ కలిగిన ప్రయాణికులు కూడా ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చు. కేవలం 20 రూపాయల అదనపు రుసుము చెల్లించి ఈ కాంబో టికెట్ను పొందితే, ఆ రోజు నగరంలోని అన్ని మెట్రో డీలక్స్ బస్సు సర్వీసులలో ప్రయాణించవచ్చు. ఈ నూతన విధానం వివరాలను టీజీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.
హైదరాబాద్లోని అన్ని మెట్రో డీలక్స్ బస్సు సర్వీసులకు ఈ 'మెట్రో కాంబో టికెట్' వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణ మార్గాలను అందించడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్టీసీ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

# వడగాలులపై హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్

● వడదెబ్బ మరణాలకు ఎక్స్ గ్రేషియో రూ.50 వేల నుంచి రూ.4 లక్షలకు పెంపు
● అన్ని ప్రాంతాల్లో చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్ల సరఫరా ● హీట్ వేవ్‌పై 12 విభాగాలతో సమీక్షించిన రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ :- రాష్ట్రంలో పెరుగుతున్న ఎండలు, వడగాలుల నుంచి ప్రజలను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఆమేరకు సంబంధిత శాఖలు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది -2025లో ఎండలు , వడగాలులు అధికంగా వీచే అవకాశం ఉందని, జూన్ వరకు కూడా అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని, ఐఎండి హెచ్చరికల నేపథ్యంలో తీసుకోవలసిన చర్యలపై 12 సంబంధిత శాఖలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమీక్షాసమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ, ఇండియన్ మెట్రాలాజికల్ శాఖ కలిసి సమగ్ర తెలంగాణ స్టేట్ హీట్వేవ్ యాక్షన్ ప్లాన్-2025 ను రూపొందించాయని ఇందులో భాగంగా. ప్రతి జిల్లాకు ఒక నోడల్ అధికారిని నియమించారని తెలిపారు. ఈ సందర్భంగా హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్ -2025ను మంత్రిగారు విడుదల చేశారు. సమావేశంలో మంత్రిగారు మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పుల దృష్ట్యా చలివేంద్రాలలో త్రాగునీరుతోపాటు ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్ల సరఫరా చేయాలని, సి ఎస్ ఆర్ కింద వివిధ కంపెనీలు వీటిని సరఫరా చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, హైదరాబాద్, వరంగల్, ఖమ్మం,మహబూబ్నగర్, నిజామాబాద్, కొత్తగూడెం, మెదక్, కరీంనగర్ తదితర పట్టణ ప్రాంతాల్లో ప్రధానంగా దృష్టిసారించాలని సూచించారు.

తెలంగాణలో 612 మండలాల్లో 588 మండలాలను వడగాలుల ప్రభావిత ప్రాంతాలుగా వర్గీకరించామని తెలంగాణ రాష్ట్రం గతనెల 15న హీట్వేవ్ను స్టేట్ స్పెసిఫిక్ డిజాస్టర్గా నోటిఫై చేశామని తెలిపారు. మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియోను రూ. 50 వేల నుంచి నాలుగు లక్షలకు పెంచినట్లు తెలిపారు.వడగాలుల ప్రభావం సామాన్యప్రజలపై పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అయినా కూడా అనుకోని పరిస్థితులలో ఎవరైనా చనిపోతే మానవతా దృక్పధంతో వ్యవహరించి తక్షణం ఎక్స్ గ్రేషియో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఎండలకు సంబంధించిన సమాచారం, అధిక ఉష్ణోగ్రతల వేళ ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు, కూల్ వార్డుల ఏర్పాటు, ఆసుపత్రులలో ఫైర్ సేఫ్టీ ఆడిట్ నిర్వహణ వంటి అంశాలపై చర్యలు చేపట్టాలని ప్రజా ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రులలో ఓఆర్ఎస్ ప్యాకట్లను అందుబాటులో ఉంచాలని, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖను మంత్రి గారు ఆదేశించారు. అదేవిధంగా వేడి ప్రదేశాలలో పనిచేసే కార్మికులను రెండు బృందాలుగా విభజించి కనీసం గంట లేదా రెండు గంటల విశ్రాంతి ఇచ్చేలా రొటేషన్



పద్ధతి అవలంభించేలా పరిశ్రమలకు సూచించాలని పరిశ్రమలు, వాణిజ్య శాఖకు సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణా కార్మికులకు అవసరమైన విశ్రాంతి, త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ సదుపాయం వంటి వైద్య సౌకర్యాల అందుబాటు వంటి విషయాలలో దృష్టిసారించాలని కార్మిక సంక్షేమ శాఖకు సూచించారు. బస్టాండ్లు, మార్కెట్లు, పర్యాటక కేంద్రాలు, ప్రార్ధనా స్థలాల వంటి పబ్లిక్ ప్రాంతాలలో అవసరమైన షెల్టర్లు, త్రాగునీరు, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పబ్లిక్ అడ్రస్ సిస్టమ్,ఎల్ ఇ డి స్క్రీన్ల ద్వారా ప్రచారం కల్పించాలని స్థానిక సంస్థలు, మున్సిపాల్టీలు ముందుజాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా పార్కుల వద్ద పక్షులు, వీధి జంతువుల కోసం నీటి సరఫరాను సమకూర్చాలని చెప్పారు. రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి. పంచాయితీరాజ్ శాఖల తరవున ప్రజలకు క్లోరినేట్ చేసిన త్రాగునీటిని సరఫరా చేయాలని, అవసరమైన ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. అదేవిధంగా సమాచార శాఖ, మత్స్య, పశుసంవర్దక శాఖ, రక్షిత మంచినీటి సరఫరా, అటవీ, విద్యుత్ శాఖల అధికారులకు మార్గదర్శనం చేశారు.

ఈ సమావేశంలో విపత్తుల నిర్వహణాశాఖ ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్, ప్రణాళికా శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సందీప్కుమార్ సుల్తానియా ఫైర్ సేఫ్టీ డీజీ నాగిరెడ్డి, ఐ పిఆర్ కమీషనర్ వినయ్కుమార్ రెడ్డి, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్కుమార్ ,గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ ,మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ కార్యదర్శి శ్రీదేవి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ సృజన,తెలంగాణ ఐఎండి విభాగాధిపతి డాక్టర్ నాగరత్న,జిహెచ్ ఎం సీ కమీషనర్ ఆర్ వి కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## 12 వ తేదీ నుంచి మరో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్



హైదరాబాద్ :- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానానికి ప్రజల నుంచి మంచి స్పందన రావడంతో ఈనెల 12వ తేదీ నుంచి మరో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేయబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత నెల 10వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేశామని 30వ తేదీ నాటికి 22 కార్యాలయాల్లో సగటున 866 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తెలిపారు. గురువారం నాడుసచివాలయంలోని తమ కార్యాలయంలో స్టాంప్స్ రిజిస్ట్రేషన్ విభాగంపై సుదీర్ఘంగా మంత్రిగారు సమీక్షించారు. రెండవ దశలో రంగారెడ్డి జిల్లాలోని ఫరూక్ నగర్ , షాద్నగర్, మహేశ్వరం, వనస్థలిపురం, షేర్ లింగంపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఉప్పల్, ఘట్కేసర్, నారపల్లి, మల్కాజ్గిరి, జనగాం, ఘన్పూర్, నర్సంపేట, బీబీనగర్, అదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల,పెద్దపల్లి, కల్వకుర్తి , వనపర్తి, గద్వాల్, గజ్వేల్ మెదక్ జిల్లాలో సిద్దిపేట అర్బన్ రూరల్, రంగారెడ్డి వరంగల్ హైదరాబాద్, హైదరాబాద్ సౌత్ రిజిస్ట్రార్ ఆఫీస్లలో అమలు చేస్తామని తెలిపారు. 22 కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానంలో వచ్చిన ఫీడ్బ్యాక్ను అధికారులను అడిగి తెలుసుకున్నారు స్లాట్ బుకింగ్ విధానం అమలు అవుతున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచి పోస్ట్ కార్డుద్వారా అభిప్రాయాలను సేకరించగా 94 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారని అధికారులు మంత్రికి ఈసందర్భంగా వివరించారు. పోస్టు కార్డులో ఉన్న ఫోన్ నెంబర్తో చంపాపేట్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న విష్ణుగౌడ్ అనే వ్యక్తితో మంత్రిగారు స్వయంగా ఫోన్లో మాట్లాడి స్పందన తెలుసుకున్నారు. స్లాట్ బుకింగ్కు అవసరమైన ఇంటర్నెట్ స్పీడ్ను పెంచుకోవాలని సూచించారు. వచ్చే నెల 3వ వారం నాటికి రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరింత వేగవంతం చేయడానికి ఆధార్ -ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని వీలైనంత త్వరితగతిన అమలులోకి తేవాలని అధికారులను ఆదేశించారు.

**అభినందనలు - కృతజ్ఞతలు**

స్లాట్బుకింగ్ విధానం విజయవంతం కావడంలో అధికారుల పాత్ర ప్రశంసనీయం. ఇందుకు కృషి చేసిన అధికారులందరికీ అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా పనిచేసి స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ మంచిపేరు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా అధికారులు ఏ పనిచేసినా ప్రజలు సంతృప్తి చెందేలా సేవలందించడమే లక్ష్యంగా ఉండాలని అభిలషించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, స్టాంప్స్ రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్, సిసిఎల్ఎ సెక్రటరీ మకరంద్, మీసేవ డైరెక్టర్ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సాహసోపేత నిర్ణయాలతో దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణ : ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో కులగణన చేసి రోల్ మోడల్గా నిలిచామని తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం సీఎల్పీ మీడియా పాయింట్లో బీర్ల ఐలయ్య మాట్లాడారు. సాహసోపేత నిర్ణయాలతో దేశానికే రోల్ మోడల్గా తెలంగాణని ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. జనగణనలో కులగణన చేస్తామన్న మోదీ కేబినెట్కి ధన్యవాదాలు తెలిపారు. దేశం అంత బీసీలకి న్యాయం జరగాలని అన్నారు. ఇక్కడ ఉన్న బీజేపీ నేతలు విమర్శలు చేస్తున్నారని అన్నారు. గతంలో రాహుల్ గాంధీ పాదయాత్రలో ప్రజల సమస్యలు చూసి కులగణన జరగాలని పోరాడారని చెప్పారు. తెలంగాణలో కులగణన రాహుల్ గాంధీ విజన్ అని చెప్పారు. కేంద్రమంత్రి అయ్యి ఉండి కిషన్‌రెడ్డి ఆలోచించి మాట్లాడాలని అన్నారు. ఏ లెక్కల ప్రకారం తమ కులగణన తప్పని కిషన్ రెడ్డి అంటున్నారని నిలదీశారు. రేవు కేంద్రం కులగణన చేసిన తర్వాత ఆ లెక్కలు చూసి చెప్పాలని సవాల్ విసిరారు. తెలంగాణని కేంద్రం రోల్ మోడల్గా తీసుకున్నందుకు రాష్ట్ర బీజేపీ నేతలకి దిమ్మ తిరిగిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి భారత్లో హీరోగా నిలబడటం కేంద్ర మంత్రులు జీర్ణించుకోలేక పోతున్నారని బీర్ల ఐలయ్య అన్నారు.




## జన గణనలో కుల గణనకు తెలంగాణ మోడల్

తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః అఖిల భారత కాంగ్రెస్ అత్యున్నత నిర్ణాయక మండలి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానం చేసింది.
నాలుగు గోడల మధ్య నలుగురి ఆలోచనలతో కాక మొత్తం పౌర సమాజం తెలంగాణ మేధావులు వివిధ కుల సంఘ నాయకులు విద్యావేత్తల నుండి అత్యంత పారదర్శకంగాసలహాలు, సూచనలు స్వీకరించి శాస్త్రీయంగా తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేపట్టిన విషయాన్ని తన తీర్మానంలో ప్రస్తావించింది. ఇది తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంఒక గొప్ప సామాజిక విప్లవానికి నాంది పలికే ప్రక్రియ విషయంలో దేశానికే తెలంగాణ రోల్ మోడల్‌గానిలవడం నాకెంతో గర్వంగా ఉంది. ఈ సందర్భంగా మరొక్కసారి నా అభినందనలు.

## అమెరికా వీసా కోసం కాన్సులేట్ కార్యాలయానికి కేసీఆర్

తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః గచ్చిబౌలిలోని అమెరికన్ కాన్సులేట్ కార్యాలయానికి మాజీ సీఎం కేసీఆర్ చేరుకున్నారు. అమెరికా వీసా కోసం కాన్సులేట్ కార్యాలయానికి వచ్చారు.
ఇప్పటికే సికింద్రాబాద్ పాస్ పోర్ట్ కార్యాలయంలో పాస్పోర్ట్ రెన్యువల్ కి సంబంధించిన లీగల్ టీమ్ సమర్పించారు.. ఎర్రవల్లి ఫామ్ హౌస్ నుంచి నేరుగా అమెరికన్ కాన్సులేట్ కి చేరుకున్నారు.. కేసీఆర్ తో పాటు జోగినపల్లి సంతోష్, జీవన్ రెడ్డి ఉన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 19 కేసీఆర్ సికింద్రాబాద్ పాస్‌పోర్ట్ కార్యాలయానికి వచ్చిన విషయం తెలిసిందే.
పాస్ పోర్ట్ రెన్యువల్ కోసం ఆయన కార్యాలయానికి వచ్చారు. ఆయనతో ఉన్న డిప్లమాటిక్ పాస్‌పోర్ట్ ను సబ్మిట్ చేసి సాధారణ పాస్‌పోర్ట్ ను తీసుకునేందుకు సికింద్రాబాద్ పాస్‌పోర్ట్ కార్యాల యానికి చేరుకున్నారు. అనంతరం నందిని నివాసానికి బయలుదేరారు. తాజాగా మరోసారి గచ్చిబౌలిలోని అమెరికన్ కాన్సులేట్ కార్యాలయానికి వచ్చారు.



## కేంద్రం బీసీలపై చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి

● బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చేసిన చట్టాన్ని అమలు చేయడానికి ఆమోదించాలి ● దేశ వ్యాప్తంగా కుల గణన చేస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం ● ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించేముందు ఆత్మవిమర్శ చేసుకోవాలి ● గవర్నర్‌ను కలిసిన అనంతరం మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42% రిజర్వేషన్లు పెంచుతూ చేసిన చట్టాన్ని అమలు చేయడానికి ఆమోదించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ బీసీ నేతలు శుక్రవారం ఉదయం రాజ్భవన్లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, కేకే, మధుయాష్కీ నేతృత్వంలో గవర్నర్ను కలిశారు. బీసీలకు రాజకీయ, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉభయ సభల్లో చేసిన బిల్లుకు గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపినందుకు కాంగ్రెస్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా గవర్నర్ను కలిసిన వారిలో ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరలు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్ గా బీసీ లకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు చట్టం చేసింది. చట్టం కన్నా ముందు ఎంపెరికల్ డేటా ప్రామాణికమైన సమాచారాన్ని సేకరించి సబ్ కమిటీ వేసి కేబినెట్ అప్రూవల్ తీసుకొని శాసనసభ ఆమోదించుకొని చట్టాన్ని ప్రభుత్వానికి అనుమతి కొరకు కేంద్రానికి పంపే సందర్భంలో గవర్నర్ న్యాయ పరమైన అంశాలను పరిశీలించి రాష్ట్రపతికి పంపడం జరిగింది. అందుకు తెలంగాణ కాంగ్రెస్ బీసీ నాయకులం గవర్నర్ ని కలిసి ధన్యవాదాలు తెలపడం జరిగింది. తెలంగాణ లో తీసుకున్న కుల గణన రోల్ మోడల్ దేశ వ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వం 2025 జన గణన లో కుల గణన చేస్తామని చెప్పడాన్ని స్వాగతిస్తున్నాం. దీనిపై విమర్శిస్తున్నారు ఆత్మవిమర్శ చేసుకోవాలి. గతంలో వ్యతిరేకించిన వారు ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వ ఆలోచనను కేంద్రం మార్గదర్శకత్వం గా తీసుకుంటే జీర్ణించుకోలేక విమర్శిస్తున్నారు. దేశ వ్యాప్తంగా బలహీన వర్గాల సంక్షేమానికి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. గవర్నర్ కి ధన్యవాదాలు తెలువుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.
కాగా..స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం (మార్చి 18న) శాసనసభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులు ఆమోదం పొందాయి. ఆ మరుసటి రోజు (మంగళవారం) వాటిని శాసన మండలిలో ప్రవేశపెట్టి ఆమోదంపొందిన అనంతరం వాటిని ప్రభుత్వం గవర్నర్కు పంపారు. ఆయన వాటిని పరిశీలించి.. రాష్ట్రపతికి పంపారు. తొలుత.. తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ (విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు) బిల్లు-2025, తెలంగాణ బీసీ (స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు) బిల్లు-2025ను మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు.
ప్రస్తుతం రాష్ట్రంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లు 29 శాతం. వాటిని 42 శాతానికి పెంచుతూ ఆమోదించిన బిల్లు చట్ట రూపం దాల్చాలంటే.. పార్లమెంటులో 2/3 మెజారిటీతో వాటికి ఆమోదం పొందాల్సి ఉంది. ఇందుకు కారణం.. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన పలు తీర్పులే. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలందరికీ అమలు చేసే రిజర్వేషన్లన్నీ కలిపి 50 శాతాన్ని మించకూడదని గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. ఒకవేళ.. రిజర్వేషన్లను పెంచితే వాటిని రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో చేర్చాల్సి ఉంటుంది. అందుకే.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 31 (సి) ప్రకారం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపుతున్నట్టు బిల్లుల్లో పేర్కొంది.
న్యాయ సలహా తీసుకుని రాష్ట్రపతి వాటిపై ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అవి చట్టపరంగా నిలబడాలంటే మాత్రం.. బిల్లులను పార్లమెంటు ఉభయ సభలు 2/3 మెజారిటీతో ఆమోదించాలి. అప్పుడు మాత్రమే అవి రాజ్యాంగంలోని షెడ్యూల్-9లో చేరి, వాటికి రాజ్యాంగ రక్షణ లభిస్తుంది.

# బీసీల చిరకాల డిమాండ్‌ను గుర్తించిన మోడీ

● ప్రధాని సంచలన నిర్ణయంతో యావత్ దేశం హర్షిస్తోంది ● కులగణన తర్వాత చట్టసభలలో 50% రిజర్వేషన్లు..
● కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ వంటి నిర్ణయాలు తీసుకుంటారని ఆశిస్తున్నాం ● బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారేష్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః ప్రధాని నరేంద్రమోడీ బీసీల చిరకాల డిమాండ్ను గుర్తించి..జనగణనలో కులగణన చేపడతామని సంచలన నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం విజయవాడ వేదికగా బెంజ్ సర్కిల్లోని ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్ ఆధ్వర్యంలో ఆర్ కృష్ణయ్య భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వచ్చే జనగణనలో కులగనన చేయాలని నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం. ఇది చారిత్రాత్మకమైన నిర్ణయం. బీసీ సంఘాల బీసీ ప్రజల మనోభావాలను ప్రధాని నరేంద్ర మోడీ గుర్తించి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకోవడం పట్ల దేశం మొత్తం హర్షిస్తుంది. ప్రధాని నరేంద్ర మోడీ కి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. దేశంలో75 కోట్లు పైగా ఉన్న బీసీ వర్గాల చిరకాల డిమాండ్ ను కేంద్రం గౌరవించినట్లుగా భావించాలి. 1931లో బ్రిటిష్ ప్రభుత్వం తీసిన లెక్కల తర్వాత నరేంద్ర మోడీ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయం తీసుకుందని ప్రశంసించారు.
కులగణన తర్వాత బీసీలకు చట్టసభలలో 50% రిజర్వేషన్లు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ జనాభా ప్రకారం విద్య ఉద్యోగ రిజర్వేషన్ పెంపు వంటి నిర్ణయాలు కూడా తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం. బీసీల ఆశలకు ఆశయాలకు అలాగే డిమాండ్లకు అనుగుణంగా ప్రధానమంత్రి నిర్ణయాలు తీసుకోవటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం. బీసీ రిజర్వేషన్లను జనాభా గ్రూపులుగా వర్గీకరణ చేయడానికి ప్రత్యేక సంక్షేమ పథకాలను రూపకల్పనకు అవసరమైన బడ్జెట్లో కేటాయింపుకు సంక్షేమ పథకాల అమలకు ప్రణాళికలు రూపొందించుకోవడానికి కులగణన కు సంబంధించిన డేటా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేస్తున్నాను స్థానిక సంస్థల రిజర్వేషన్ స్థానాలను కేటాయించడానికి కులగణం డేటా ఉపయోగపడుతుంది. ఇది సామాజిక న్యాయ చరిత్రలో ముందడుగుగా భావించాలి బీసీల లెక్కలు పక్కాగా ఖచ్చితమైన సంఖ్యను తెలువుతాయి.
గత ఐదు దశాబ్దాలుగా చేస్తున్నటువంటి ఉద్యమం ఫలించి నేడు కులగనునకు కేంద్రం అంగీకరించటం శుభ పరిణామం 50 సంవత్సరాల కాలంలో 160 సార్లు పైగా ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నాలు మేధావులు సమావేశాలు నిర్వహించడం జరిగింది . సుప్రీంకోర్టులో వేసిన కేసు ఉపసంహరణ. జనగణనలో కులగనను చేయాలని సుప్రీంకోర్టులో వేసిన కేసును కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో ఉపసహరించుకోవాలని నిర్ణయించాము. ఈ సందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర ఎన్ మారేష్ మాట్లాడుతూ కులగనునకు కేంద్ర ప్రభుత్వం అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం వలన రాబోయే రోజుల్లో బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు న్యాయం జరుగుతుందని తెలియజేస్తున్నాను ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నం విజయవాడ తిరుపతి నగరాల్లో ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఆధ్వర్యంలో సమావేశాలు ఏర్పాటు చేస్తామని తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ సందీప్, ఎల్ల బాబు, నరేష్ గౌడ్, మురళీకృష్ణ, పీతాని ప్రసాద్, లక్ష్మణరావు తో పాటు పలువురు బీసీ నేతలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది

● తెలంగాణను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది
● మరోవైపు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది
● మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శ




తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణను పూర్తిగా విస్మరించిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్రావు విమర్శించారు. జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు బీజేపీ నేతలు, కార్యకర్తలు ఆయన సమక్షంలో బీఆర్ఎస్లో చేరారు. ఈ సందర్భంగా హరీశ్రావు మాట్లాడుతూ.. తెలంగాణకు బీజేపీ అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపైనా విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ మొదలుపెట్టిన బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టుల నిర్మాణాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పక్కనపెట్టి జహీరాబాద్ నియోజకవర్గానికి అన్యాయం చేసిందన్నారు. ప్రాజెక్టులు పూర్తయితే జిల్లా మొత్తం సాగునీటితో సస్యశ్యామలం అవుతుందని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులు పూర్తి చేయడానికి భారాస పోరాటం చేస్తుంది. తాగు, సాగునీరు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో వచ్చిన నీళ్లు ఇప్పుడు ఎందుకు రావడం లేదు? పాలనా వైఫల్యం, కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. వాళ్ల మోసం ప్రజలకు తెలిసిపోయింది. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. తెలంగాణ అభివృద్ధి మాతోనే సాధ్యమవుతుంది హరీశ్ రావు తెలిపారు.

## పాలమూరు ప్రాజెక్ట్‌కి ద్రోహం చేస్తున్నారు

### రేవంత్ ప్రభుత్వంపై నిరంజన్ రెడ్డి ఫైర్



తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ 90 శాతం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పూర్తయిందని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. పాలమూరు ప్రాజెక్ట్ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. పాలమూరు వాడైన ముఖ్యమంత్రి రేవంతడ్డి ఈ ప్రాజెక్టు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. శుక్రవారం తెలంగాణ భవన్లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. పాలమూరు ప్రాజెక్టో ఆంధ్రా ప్రాంతానికి చెందిన టీడీపీ నాయకుడికి టెండర్ దక్కిందని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. ఆయన పనులను ఎందుకు పూర్తి చేయలేదని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. వాళ్ల అధినాయకుడి ఆజ్ఞలతో జాప్యం చేస్తున్నారా అని నిలదీశారు. నీటి పారుదలశాఖ మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తక్కువ ఖర్చుతో పూర్తి అయ్యే ప్రాజెక్ట్ డిజైన్లు మార్చి అంచనాలు పెంచారని ధ్వజమెత్తారు. రేవంత్ ప్రభుత్వం ప్రజాధనం వృథా చేస్తుందని విమర్శించారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ రిపోర్ట్ గెజిట్ నోటిఫై చేయటం కోసం మే 7వ తేదీ సమావేశం ఉందని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. ట్రిబ్యునల్ రిపోర్టో ఉమ్మడి రాష్ట్రాలకు 1050 టీఎంసీల నీళ్లు కేటాయించినట్లుగా తెలుస్తోందని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ రిపోర్టును ప్రభుత్వం యథాతథంగా ఆమోదిస్తే తెలంగాణకు గొడ్డలి పెట్టు అని చెప్పారు. జూరాల ప్రాజెక్టు ద్వారా కొడంగల్ నారాయణపేట లిఫ్టు నీళ్లు వచ్చే పరిస్థితి ఉండదని అన్నారు. రుణమాఫీ కాలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారని చెప్పారు. ఈ ఏడాది ధాన్యం ఎంత సేకరించారు...బోనస్ ఎంత ఇచ్చారని ప్రశ్నించారు. అన్ని రంగాల్లో ఈ ప్రభుత్వం దారుణంగా వైఫల్యం చెందిందని అన్నారు. రేవంత్ ప్రభుత్వాన్ని భరించటం రాష్ట్ర ప్రజలకు శిక్ష అని చెప్పారు. కృష్ణా జలాల విషయంలో అనుసరించాల్సిన వ్యూహంపై అఖిల పక్షాన్ని బ్రిజేష్ కుమార్ సమావేశానికి పిలవాలని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి కోరారు.

## గొర్రెల స్కామ్.. దళారి మొయినుద్దీన్ అరెస్ట్..

తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన గొర్రెల పంపిణీ స్కాం కేసు లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో మొదటి నుంచి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏ1 నిందితుడు మొయినుద్దీన్ను శుక్రవారం ఉదయం ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. గతంలో మొయినుద్దీన్పై పోలీసులు ఎల్వోసీ జారీ చేశారు. మొయినుద్దీన్ కొడుకు ఈక్రముద్దీన్ ఇద్దరి పాస్ పోర్టును అధికారులు ఇన్పౌండ్ చేశారు. ఈ క్రమంలోనే మొయినుద్దీన్ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. గొర్రెల స్కామ్లో కేసు నమోదు అయినప్పటి నుండి మొయినుద్దీన్ ఆయన కొడుకు ఈక్రముద్దీన్ ఇద్దరూ పరరీలోనే ఉన్నారు. ఈ నేపథ్యంలో మొయినుద్దీన్ హైదరాబాద్ చేరుకోగానే ఇమ్మిగ్రేషన్ సహకారంతో శంషాబాద్ ఎయిర్ పోర్టులోనే అదువులోకి తీసుకున్నారు.
గొర్రెల స్కీమును స్కాముగా మర్చి రూ. 1200 కోట్ల అవినీతికి పాల్పడ్డారు. ఇప్పటి వరకు గొర్రెల స్కాములో 17 మందిని అరెస్ట్ చేశారు. మాజీ మంత్రి తలసాని ఓఎస్డీ కళ్యాణ్, గొర్రెల మేకల పెంపకం సమైక్య మాజీ ఎండీ రామచందర్ నాయక్, పలువురు వెటర్నరీ అధికారులు అరెస్ట్ అయ్యారు. లోలోన ది లైవ్ కంపెని పేరుతో దళారి వ్యాపారానికి మొయినుద్దీన్ అతని కుమారుడు ఈక్రముద్దీన్ తెరలేపారు.

## కిషన్ రెడ్డికి బీసీల గురించి ఏం తెలుసు



తెలంగాణ బ్యూరో|ప్రతినిధి:కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి బీసీల గురించి ఏమి తెలుసని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్లో మీడియాతో దానం నాగేందర్ మాట్లాడారు. బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు కిషన్‌రెడ్డికి లేదని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కులగణన ఎక్కడ చేయలేదని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణని రోల్ మోడల్గా తీసుకొమ్మన్నారని చెప్పారు. బీసీలం అల్ప సంతోషులమని అన్నారు. విమర్శలు ప్రతి విమర్శలు వల్ల సాధించేది ఏమీ లేదని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు.

## తెలంగాణలో డిగ్రీ ప్రవేశాలకు దోస్త్ నోటిఫికేషన్ విడుదల

### మూడు విడతల్లో ప్రవేశాలకు అవకాశం




తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: తెలంగాణలో డిగ్రీ ప్రవేశాలకు ఉన్నత విద్యామండలి దోస్త్ నోటిఫికేషన్ను విడుదల చేసింది. మూడు విడతల్లో ప్రవేశాలకు అవకాశం కల్పించారు. మే 3 నుంచి 21 వరకు మొదటి ఫేజ్ దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. మే 10 నుంచి 22 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. మే 29న మొదటి ఫేజ్ సీట్ల కేటాయింపు. రెండో ఫేజ్: మే 30 నుంచి జూన్ 8 వరకు దరఖాస్తుల స్వీకరణ. మే 30 నుంచి జూన్ 9 వరకు వెబ్ ఆప్షన్లు. జూన్ 13న సీట్ల కేటాయింపు. మూడో ఫేజ్: జూన్ 13 నుంచి 19 వరకు దరఖాస్తుల స్వీకరణ. జూన్ 13 నుంచి 19 వరకు వెబ్ ఆప్షన్లు. జూన్ 23నసీట్ల కేటాయింపు. జూన్30నుంచి డిగ్రీ కళాశాలల్లో తరగతులు ప్రారంభం.



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రప్రభుత్వ సహకారం లేకపోయినా రైల్వే పనులకు నిధులు మేమే పూనుకొని తీసుకొని వస్తున్నాం అని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కేంద్రం నిధులు రాష్ట్రం నిధులు అని సంకుచిత వాదులు మాట్లాడతారు. ఫలాలు అందాల్సింది నిరుపేదలకు అని మర్చిపోవద్దు. సమస్యలపై లెటర్ రాస్తే అధికారులు స్పందించకపోతే ఎలా అని ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ దిశ సమావేశానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో కలిసి హాజరైన మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్. ధనికులకు పేదలకు మధ్య అంతరం పెరుగుతుందని నిజమైన పేదలు వర్ధిల్లేవృద్ధి కోసం కొన్ని స్కీములను కేంద్ర ప్రభుత్వం

## తెలంగాణ బాగుపడడమే మా లక్ష్యం

ప్రవేశపెట్టింది. కేంద్రం నేరుగా స్కీములను తీసుకురావడం కాని.. స్మార్ట్ సిటీ, అమృత్ నగరాలు, స్వచ్ఛభారత్ వంటి స్కీములను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. నగరాల అభివృద్ధికి నేరుగా డబ్బులు కేటాయిస్తున్నారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వ పథకాల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాయనే ఉద్దేశంతో.. వారికి దిశా నిర్దేశం చేయడానికి దిశ సమావేశం అని అన్నారు. అనేక స్కీములలో 60 శాతం నుండి 90 శాతం నిధులు కేంద్రమే ఇస్తుంది.. అయినా రాష్ట్ర ప్రభుత్వ వాటా కేటాయించకపోవడం వల్ల నిధులు ఖర్చు చేయలేకపోతున్నారు. స్కిల్ డెవలప్మెంట్ కోసం పెద్దఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారు. 4 లక్షల కోట్ల రూపాయలు బాజ్‌పా బడ్జెట్లో పెట్టారు. కేంద్రం స్ఫూర్తి అర్థం చేసుకోవాలని అధికారులను కోరారు. కేంద్రం నిధులు రాష్ట్రం నిధులు అని సంకుచిత వాదులు మాట్లాడతారు.నిజమైన అభివృద్ధి కోరుకునేవారు ఇలా మాట్లాడరు.ఎవరు ఖర్చు చేసినా అవి ప్రజల చెమటపైసలతో కట్టిన టాక్స్ లే.హైదరాబాదులో ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలను కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఫ్లైవర్లు తీరుస్తున్నాయి. ఈ నెల ఐదవ తేదీ నడ్డా గారు అనేక ఫ్లైవర్లను ప్రజలకు అంకితం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఏం నిధులు ఇచ్చిందని ప్రశ్నించి నవారికి ఇవి కనిపించడం లేదా ? అధికారులు సమస్యలు మా దృష్టికి తీసుకురండి ఇంకా ఎన్ని నిధులు అయినా తీసుకువస్తామన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు 600 చదరపు
# అడుగులకు మించొద్దు

- ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో 500 ఇండ్లు
- ఈనెల 5 నుంచి 20 వతేదీ వరకు 28 మండలాల్లో భూభారతి
- నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్: ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇండ్లకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. లబ్దిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు ఏరోజుకారోజు ఇన్చార్జి మంత్రుల నుంచి లబ్దిదారుల జాబితాకు ఆమోదం తీసుకోవాలని అలాగే ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో కనీసం 500 ఇండ్లను కేటాయించి లబ్దిదారులను ఎంపిక చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం నాడు చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావుతో కలిసి భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, నీట్ పరీక్ష ఏర్పాట్లు పై జిల్లా కలెక్టర్ లు, ఎస్.పి లతో మంత్రిగారు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ఇంటి నిర్మాణం 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగేలా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరమైతే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు చేస్తామన్నారు. లిస్ట్-1, లిస్ట్-2 , లిస్ట్-3 లతో సంబంధం లేకుండా నిరుపేదలను ఎంపిక చేయాలన్నారు.

**5 నుంచి 20వ తేదీవరకు..** : గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీవరకు జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. పైలెట్ మండలాల్లో వచ్చిన దరఖాస్తులను ఈనెల 31వ తేదీవరకు పరిష్కరించాలని , పరిష్కారం కాని వాటికి ఎందుకు పరిష్కరించడం లేదనే విషయాన్ని లిఖిత పూర్వకంగా తెలియజేస్తూ దరఖాస్తులను తిరస్కరించాలని కలెక్టర్లకు సూచించారు. 605 మండలాలకు గాను ఇప్పటి వరకు 590 మండలాల్లో అవగాహనా సదస్సులను నిర్వహించడం జరిగిందని ఇందులో 85,527 మంది పౌరులు, 1,62, 577 మంది రైతులు పాల్గొన్నారని తెలిపారు. ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని, అసైన్డ్ ల్యాండ్లకు సంబంధించి పొజిషన్ మీద ఉండి పట్టా లేనివారు, పట్టాఉండి పొజిషన్ మీద లేనివారి వివరాలను సేకరించాలని సూచించారు.

**నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు** : విద్యార్దులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈనెల 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్షకు ఏర్పాట్లు చేయాలని అధికారులను సూచించారు. ఈ ఏడాది రాష్ట్రం నుండి 72,572 మంది విద్యార్ధులు నీట్ పరీక్షకు హాజరవుతున్నారని ఇందుకోసం 24 జిల్లాల్లో 190 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరుతోపాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్ లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

పరీక్షకు హాజరయ్యే విద్యార్ధులకు అవసరమైన సూచనలను ముందుగానే ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని సూచించారు. ఈ సమావేశం లో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, సి.సి.ఎల్. ఏ డైరెక్టర్ మకరంద్, హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి. వి. పి. గౌతమ్ , లా ఆర్డర్ డిజి మహేష్ భగవత్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ అభివృద్ధిలో
## మొదట ప్రతిబింబించేది హైదరాబాద్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ముగిసిన అనంతరం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మొదట ప్రతిబింబించేది హైదరాబాద్ సిటీ అని అన్నారు. అభివృద్ధి అంటే కేవలం హైటెక్ సిటీ కాదు ఓల్డ్ సిటీ, గోల్కొండ, అంబర్ పేట్, సనత్ నగర్, ఖైరతాబాద్, సికింద్రాబాద్ వంటి ప్రాంతాలు కీలకం అని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ సంస్థలు నగర మౌలిక వసతుల కల్పనలో కీలక పాత్ర పోషిస్తాయి. నిధుల కొరత లేకుండా చూసేందుకు చర్యలు తీసుకోవాలి. ఎడ్యుకేషన్, మహిళా సంక్షేమం కూడా కీలకంగా ఉంటాయి. డ్రింకింగ్ వాటర్, డ్రైనేజ్ వంటి సమస్యలు బస్తీల్లో సాధారణంగా కనపడుతుంటాయి. నగరంలో అవసరమైన ప్రతిచోట స్ట్రీట్ లైట్లు అవసరాలు, రీస్టోరేషన్ తక్షణ చర్యలు అవసరం. జీహెచ్ఎంసీలో కూడా విస్తరణ, జనాభా పెరుగుదల నేపథ్యంలో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టిని సారించాలి. దీన్ని బాధ్యతగా తీసుకోవాలి.దిశా సమావేశంతో కేంద్ర నిధులతో జరుగుతున్న కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించడం జరిగింది. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం పూర్తిస్థాయిలో సమాచారాన్ని సమర్పించాలి. హైదరాబాద్ నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, పాతబస్తీ ప్రాంతాల్లో మౌలిక వసతుల కొరత, ప్రాథమిక సౌకర్యాల సమస్యలు మరింతగా తలెత్తుతున్నాయి. హైటెక్ సిటీతో పాటు ఓల్డ్ సిటీ అభివృద్ధిపై సమాన దృష్టితో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. అభివృద్ధి బడ్జెట్ కేవలం కొత్త ప్రాంతాలకే కాకుండా, పాతబస్తీకి కూడా సమానంగా కేటాయించాలి. ప్రతి డివిజన్‌ను సంబంధించిన అవసరాలను గుర్తించి కేంద్రానికి



వివరాలు అందించాలి. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసే విషయంలో పూర్తి స్థాయిలో సహకరిస్తుంది. దంపార్యాలు పేరుకుపోయిన ప్రాంతాలను శుభ్రపరచడానికి అవసరమైన నిధులను తీసుకురావడానికి స్థానిక అధికార యంత్రాంగం సమగ్ర సమాచారం ఇవ్వాలి. కేంద్ర నిధులను సమర్ధవంతంగా ఉపయోగించేలా ప్రణాళికలు రూపొందించాలి. మెట్రో రైలు ప్రాజెక్టులో అప్డేషన్ వరకే పరిమితమైన ఫస్ట్ ఫేజ్‌ను విస్తరించి, సెకండ్, థర్డ్, ఫోర్త్ ఫేజ్ కోసం ప్రతిపాదనలు వెంటనే కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని సూచిస్తున్నారు.

## మదర్సాల పేరుతో అన్యాయం చేస్తున్నారు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో ఒకవైపు ప్రభుత్వ యంత్రాంగం, మరోవైపు సమాజంలోని కొన్ని విభిన్న సంస్థలు వ్యవహరిస్తున్న తీరు బాధ కలిగిస్తోంది. బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మెదక్ పార్లమెంటు సభ్యులు ఎం. రఘునందన్ రావు మాట్లాడారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని జిన్నారం మండల కేంద్రంలో శివుడి విగ్రహ ధ్వంసానికి సంబంధించి, పోలీసులు మూడో రోజున ఒక వీడియో విడుదల చేశారు. అందులో మదర్సా విద్యార్థులకు సంబంధం లేదని, ఓ కోతి విగ్రహం వైపు వెళ్లి ధ్వంసం చేసిందని చెప్తూతూ వీడియో ఫుటేజ్ చూపించి వ్యవహారాన్ని ముగించేశారు. అయితే, సంఘటన జరిగిన మరుసటి రోజే 19 మంది హిందువులను అరెస్టు చేశారు. ఆ తరువాత మరో 5 మందిని అరెస్టు చేసి మొత్తం 24 మందిని రిమాండ్‌కు తరలించారు. ఈ సంఘటనపై నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు.ఆ రోజు కొంతమంది హిందువులు చైతన్యంగా .. ఆరోజు ఇది ఎందుకు జరుగుతోందని నిలదీస్తే వారిని పోలీసులు రిమాండ్‌కు పంపారు. ఈ నేపథ్యంలో మాకు కలిగిన అనుమానాలను రాష్ట్ర డీజీపీ దృష్టికి తీసుకెళ్లాం. ఆ మదర్సాలో ఎవరు ఉన్నారు? మదర్సాలో ఉన్న 70 మంది విద్యార్థులు ఎక్కడి వారు? వారు ఏ ఊర్ల నుంచి వచ్చారు? మదర్సా ఎప్పుడు స్థాపించారు? మదర్సా ఏర్పాటుకు అనుమతులు తీసుకున్నారా? ఇది ఎవరి కోసం నిర్మించారు? ఏ జాతీయుల కోసం నిర్మించారు? ఈ విషయాలపై విచారణ జరపాలని కోరాం. మెదక్ పార్లమెంట్ పరిధిలోనే జిన్నారంలోని శివనగర్‌లో ఒక మదర్సా ఉంది. అలాగే సంగారెడ్డి నుంచి నాందేడ్‌కు వెళ్లే హైవే పైన మరో మదర్సా ఉంది. ఈ మదర్సాలల్లో జరుగుతున్న కార్యకలాపాలపై అనుమానాలున్నాయని డీజీపీ కి వివరించాం. వాటి అసలు వివరాలపై విచారణ జరపాలని విజ్ఞప్తి చేశాం.జిన్నారం మదర్సాల్లో 70 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వారిలో 65 మంది బీహార్ రాష్ట్రంలోని కిషన్ గంజ్ జిల్లాకు చెందినవారిగా చెప్పారు. వారి తల్లిదండ్రులు బీహార్‌లోనే ఉన్నారని చెప్పారు. కిషన్ గంజ్ ప్రాంతం బంగ్లాదేశ్ సరిహద్దుకు సమీపంగా ఉంది.

## కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో బేషరత్ చర్చలు జరపాలని వామపక్షాల సదస్సు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో బేషరతుగా శాంతి చర్చలు జరపాలి, ఆదివాసీలను హననం చేసే ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలని అని డిమాండ్ చేస్తూ రాష్ట్ర సదస్సు వామపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ బషీర్ దేశోధ్ధారక భవన్ జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈ రాష్ట్ర సదస్సులో సిపిఐ ఎంఎల్ నేత సిటిజన్ సత్యం, జస్టిస్ బి.చంద్ర కుమార్, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.జి.రాంచందర్, ఎంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న, ఆర్ ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి ఎ.జానకిరాములు, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజా రమేష్, ఎస్ (కమ్యూనిస్టు) రాష్ట్ర కార్యదర్శిని సిహెచ్.మురహరి, ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు ప్రసాద్, సిపిఐ న్యూడెమోక్రసీ నాయకులు విశ్వనాథ్, అరుణోదయ నాయకురాలు విమలక్క ప్రసంగించారు. కగార్ ఆపరేషన్ పేరుతో రాజ్యాంగానికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న మానవ సంహారాన్ని తక్షణమే నిలిపివేసి మావోయిస్టులతో బేషరత్ చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులు శాంతి చర్చలు ప్రతిపాదించడం, ఆ తర్వాత వారు ఒక్క దాడికి పాల్పడిన ఘటన కూడా లేదన్నారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన కేంద్ర ప్రభుత్వం తక్షణమే వారిని శాంతి చర్చలకు పిలవాల్సిందిపోయి అందుకు పూర్తి విరుద్ధంగా 25 వేల మంది కేంద్ర సాయుధ బలగాలతో కర్రెగుట్టలను అష్ట



దిగ్బంధనం చేసి ఆదివాసీల హననానికి వ్యూహ రచనలు చేయడం దుర్మార్గమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మనుషులను చంపే హక్కు కేంద్ర ప్రభుత్వానికి ఎవరిచ్చారు : కూనంనేని సాంబశివరావు.**

ఈ దేశ పౌరులైన మావోయిస్టులను తేదీ, సమయం నిర్దేశించి మరీ సంహరిస్తామని ప్రకటించే హక్కు కేంద్ర హోంమంత్రి అమిత్ ఎవరిచ్చారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. ప్రజలు ఎన్నుకొని తప్పు చేస్తే వారిని రాజ్యాంగ బద్ధంగా చట్టం ప్రకారం శిక్షించాలే తప్ప కాల్చి చంపే అధికారం ఏ ఒక్కరికీ లేదని ఆయన స్పష్టం చేశారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన కేంద్ర ప్రభుత్వం ఇలాంటి చర్యల ద్వారా ప్రజలకు ఏమి చెప్పాలనుకుంటున్నదని నిలదీశారు. గతంలో రాజీవ్ అత్యంత దారుణంగా చంపినా వారికి క్షమాభిక్ష పెట్టాలని ఆయన కుమారుడు రాహుల్ గాంధీ, కుమార్తె ప్రియాంక గాంధీ మానవత్వంతో కోరారని సాంబశివరావు గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం మాత్రం అత్యంత దుర్మార్గంగా మావోయిస్టులను చంపుతోందని, అసలు వారి ఎజెండా ప్రశ్నించే వారిని చంపడమేనా సమాధానం చెప్పాలన్నారు. ఈ దేశ ప్రజల హితం కోసం కమ్యూనిస్టుల ప్రతి ప్రకటన కోట్లాది మంది ప్రజలను కదిలిస్తుందని, ఆలోచింపజేస్తుందని, అందుకే ఈ భావజాలంతో పాలకులకు భయమని ఆయన పేర్కొన్నారు. దేశ పరిస్థితులు పూర్తిగా విభిన్నమైనవని, ఇది శాంతి, సామరస్యాన్ని కోరుకునే దేశమని, అందుకు అనుగుణంగా వచ్చిన రాజ్యాంగం ప్రకారమే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందన్నారు. ఇతర దేశాలతో యుద్ధం జరిగే క్రమంలో కూడా యుద్ధనీతి అనేది ఒకటి ఉంటుందని, కానీ కేంద్ర ప్రభుత్వం ఈ దేశ పౌరులపైనే యుద్ధం ప్రకటించి వారిని అత్యంత దారుణంగా వేటాడి వెంటాడి కాల్చి చంపే హక్కు వారికి ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ఈ ఘటనలను న్యాయస్థానాలు సుమోటోగా స్వీకరించి న్యాయ విచారణ చేపట్టాలని కోరారు. గతంలో హిట్లర్, ముసోలిని సైతం తామే శాశ్వతం అనుకున్నారని, చరిత్ర వారిని కాలగర్భంలో కలిపివేసిందని గుర్తు చేశారు. ఇప్పుడు బిజెపి పాలకులు తామే శాశ్వతమని అనుకుంటున్నారని, అయితే ప్రజాస్వామ్యంలో ప్రజలు, చట్టాలు మాత్రమే శాశ్వతమని, అవే శక్తివంతమని ఈ ఫాసిస్టు బిజెపి ప్రభుత్వం గుర్తుంచుకోవాలని సూచించారు. దేశంలో కమ్యూనిస్టులు అవసరమన్న రాజకీయ పంథాకు ఇది సరైన సమయం గాని, ప్రస్తుతం దేశంలో అలాంటి పరిస్థితులు లేవని, దీనిని వారు కూడా అంగీకరించాలని కోరారు. అసలు ఎర్రజెండాలన్నీ కలిసి ఒకే జెండా ఏర్పడితే ఆనాటి రాజ్యం మనదేనని, మనమంతా కోరుకుంటున్న సమసమాజం ఏర్పడుతుందని సాంబశివరావు అన్నారు.

ప్రజాస్వామిక దేశంలో మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని వామపక్షాల ఏకతాటిపైకి రావడం చారిత్రాత్మక ఘట్టమని సిపిఐ ఎంఎల్ నేత సిటిజన్ సత్యం అన్నారు. మావోయిస్టుల రాజకీయ వ్యూహంతో అన్ని పార్టీలకు విభిన్నాభిప్రాయాలు ఉండొచ్చును, కానీ రాజ్యాంగంపై ప్రమాణం చేసిన హోంమంత్రి మావోయిస్టులను ఏరివేస్తామని, సమయాన్ని, సంవత్సరాన్ని నిర్ణయించి ఆపరేషన్ కగార్ కొనసాగించడం గర్హనీయమన్నారు. దేశంలో అనేక సందర్భాల్లో శాంతి చర్చలు జరిగాయి, ఇతర దేశాలతో వేర్పాటు ఉద్యమం సమయంలోనూ చర్చలు జరిగాయి, కానీ దేశంలో మావోయిస్టులనే కాకుండా ప్రజాస్వామికవాదులను, నక్సలైట్ల పేరుతో ఆదివాసీలను పూర్తిగా నిర్మూలించేందుకు నిరంకుశ బిజెపి ప్రభుత్వం పెద్దఎత్తున దమన కాండను కొనసాగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
డైరెక్టర్ వారి కార్యాలయం, అర్బన్ బయోడైవర్సిటీ వింగ్, GHMC
నోటిఫికేషన్
లెటర్ నెం.02/UBD/GHMC/2025 తేది: 30-04-2025
పని పేరు: GHMC లోని అర్బన్ బయోడైవర్సిటీ విభాగానికి సంబంధించిన పనుల కోసం (1) సంవత్సరం పాటు [illegible] తేది: 02-05-2025 [illegible] 19-05-2025 [illegible] GHMC, [illegible] 8712031117.
DIPR.RO.No.1215-PP/CL/Advt/1/2025-26, Dt: 02-05-2025
సం/- డైరెక్టర్, అర్బన్ బయోడైవర్సిటీ వింగ్, GHMC

AU SMALL FINANCE BANK

**Registered Office:** 19-A Dhuleshwar Garden, Jaipur, Rajasthan, India, 302001.
**www.aubank.in**

**LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS**

The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from AU Small Finance Bank Limited ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on **08 MAY 2025** between **11:00 AM – 3:00 PM** (Time) at below mentioned branches according to the mode specified therein. In the case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation.

**E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink - https://gold.samil.in)**

**ACHAMPET** - 24660001550774 24660001618078 24660001633809 24660001663912 24660001664880 24660002586079 24660002683046 | **ARMOOR** - 24660001500540 24660001652903 24660001681457 24660001689943 24660001708249 24660001732173 24660001748163 24660001761397 24660001768714 24660001771538 24660001808431 24660001835889 24660002288560 | **BANSWADA** - 24660001519784 24660001662424 24660001734409 24660001749021 24660001760039 24660001981253 24660002136427 | **BHUPALPALLY** - 24660001448087 24660001476824 24660001512147 24660001512247 24660001534715 24660001540194 24660001580747 24660001582414 24660001592244 24660001598174 24660001611751 24660001618168 24660001652583 24660001658552 24660001660107 24660001661395 24660001672964 24660001693254 24660001693404 24660001705544 24660001752114 24660001765350 24660001804128 24660001806684 24660001812293 24660001912364 24660002246680 | **BODHAN** - 24660001574329 24660001639978 24660001643380 24660001683924 24660001689853 24660001694013 24660001696919 24660001771458 24660001785462 24660001797139 24660001897441 24660002186052 | **CHITYALA** - 24660001648971 24660001697087 24660001707721 24660002017892 24660002064912 24660002644871 | **CHOUTUPPAL** - 24660001431449 24660001466783 24660001483070 24660001524734 24660001600462 24660001717522 24660001720765 24660001751346 24660001761487 24660001762345 24660001793726 24660001798577 24660001803540 | **GADWAL** - 24660001796911 24660002365955 | **GAJWEL** - 24660001527439 24660001541992 24660001584580 24660001589611 24660001593223 24660001647333 24660001658502 24660001728091 24660001741455 24660001764832 24660001780921 24660001790772 24660001800655 24660001849783 24660002034089 | **GHANPUR** - 24660001508375 24660001581405 24660001608947 24660001619776 24660001638800 24660001649839 24660001650026 24660001655627 24660001664650 24660001666576 24660001675079 24660001678724 24660001685130 24660001715975 24660001716984 24660001783745 24660001797579 24660001807493 24660001812853 24660001823532 24660001831066 24660001840149 24660001843284 24660001852676 24660001853234 24660001854443 24660001991784 24660002111544 24660002229463 | **HANAMKONDA - WARANGAL** - 24660001442078 24660001450413 24660001519684 24660001540904 24660001557372 24660001565606 24660001567733 24660001572883 24660001584990 24660001621902 24660001646274 24660001646844 24660001658152 24660001676737 24660001676817 24660001684802 24660001686678 24660001711813 24660001716444 24660001722002 24660001722032 24660001732303 24660001733451 24660001734129 24660001735027 24660001748923 24660001769283 24660001772816 24660001796141 24660001813361 24660001815107 24660001841447 24660001853664 24660001883477 24660002037744 24660002084924 24660002267400 24660002645239 24660002655900 24660002656318 24660002711975 24660002718493 24660002730049 24660002735780 24660002742576 | **HUSNABAD** - 24660001448657 24660001530953 24660001538358 24660001548209 24660001588363 24660001616612 24660001626033 24660001628039 24660001661065 24660001680159 24660001707631 24660001713069 24660001716004 24660001731604 24660001757895 24660001765040 24660001792098 24660001794304 24660001835769 | **HUZURABAD** - 24660001460854 24660001466813 24660001475425 24660001494839 24660001508885 24660001548739 24660001586886 24660001593013 24660001610943 24660001629467 24660001633859 24660001635825 24660001635985 24660001636064 24660001636504 24660001638480 24660001642022 24660001642962 24660001651924 24660001655727 24660001657494 24660001660887 24660001663932 24660001671326 24660001676947 24660001680589 24660001688294 24660001688454 24660001702620 24660001707221 24660001708559 24660001728301 24660001737654 24660001747894 24660001751556 24660001757435 24660001765720 24660001780111 24660001781909 24660001783665 24660001784554 24660001793056 24660001793366 24660001797859 24660001806284 24660001809989 24660001834461 24660001844762 24660001846648 24660001846728 24660001988790 24660002149543 24660002203922 24660002204110 24660002246690 24660002293170 24660002359767 24660002374608 24660002540656 24660002556166 24660002559231 24660002575450 24660002671829 24660002691361 24660002734042 24660002793429 | **HYDERABAD- KUKATPALLY** - 24660001562332 24660001707441 24660001708879 24660002104588 | **JAGTIAL** - 24660001607679 24660001617760 24660001651094 24660001697247 24660001699914 24660001768944 24660001788526 24660001789344 24660001796941 24660001824730 24660002004806 24660002456164 24660002498234 24660002577646 24660002715968 25660000011145 | **JANGAON** - 24660001440472 24660001480195 24660001599352 24660001599702 24660001654569 24660001658862 24660001674311 24660001675049 24660001694313 24660001696909 24660001727473 24660001811804 24660001842185 24660001844282 24660001848824 24660002293790 24660002549470 24660002567395 24660002640318 24660002665801 | **JOGIPET** - 24660001470324 24660001486864 24660001639258 24660001666366 24660001691888 24660001727003 24660001734489 24660001752254 24660001753643 24660001779094 24660001804828 24660002166000 24660002360254 | **KAMAREDDY** - 24660001435162 24660001467291 24660001506879 24660001509364 24660001512117 24660001522058 24660001577094 24660001589621 24660001593273 24660001593883 24660001597405 24660001623188 24660001634687 24660001642522 24660001643450 24660001655217 24660001676097 24660001683644 24660001718270 24660001729379 24660001734659 24660001807763 24660001827534 24660001827654 24660002326470 24660002398943 | **KARIMNAGAR** - 24660001437478 24660001559628 24660001594961 24660001628899 24660001680009 24660001687726 24660001740167 24660001747694 24660001764532 24660001795613 | **KHAMMAM** - 24660001479458 24660001623918 24660001669311 24660001761827 24660001773364 24660001840959 24660002607942 24660002651757 | **KODAD** - 24660001477922 24660001491214 24660001548339 24660001631573 24660001704946 24660001726504 24660001737934 24660001790372 24660001796831 24660001808141 24660001882459 24660002348308 | **KODANGAL** - 24660001699014 24660001826946 | **KONDAMALLEPALLI** - 24660001506209 24660001639408 24660001746636 24660001775881 24660001785112 24660001790282 | **KORUTLA** - 24660001440952 24660001459596 24660001482292 24660001482742 24660001484438 24660001542520 24660001569239 24660001616512 24660001617640 24660001712931 24660001723710 24660001728861 24660001738682 24660001742134 24660001768764 24660001804568 24660001813771 24660001821335 24660001829831 24660001833343 24660001876471 24660001878857 24660001928844 24660002259375 24660002394040 24660002394080 | **KOTHAGUDEM** - 24660001492963 24660001511689 24660001547321 24660001580107 24660001595389 24660001650676 24660001652843 24660001667204 24660001765240 24660001768844 24660001787158 24660001792128 24660001812233 24660001826756 24660001830258 24660001955943 24660001966092 24660002491467 24660002709560 | **MADHIRA** - 24660001837985 | **MAHABUBABAD** - 24660001433345 24660001456592 24660001464086 24660001474447 24660001477012 24660001497294 24660001516180 24660001543808 24660001568371 24660001569879 24660001570166 24660001578942 24660001579280 24660001583672 24660001585088 24660001589181 24660001608307 24660001619916 24660001635505 24660001640275 24660001647123 24660001656015 24660001657914 24660001664110 24660001668713 24660001669001 24660001673433 24660001676087 24660001684882 24660001685340 24660001705844 24660001706273 24660001712961 24660001713879 24660001715195 24660001715815 24660001716514 24660001717502 24660001740787 24660001745248 24660001764782 24660001769563 24660001772096 24660001774123 24660001776649 24660001777837 24660001781029 24660001789434 24660001799905 24660001803950 24660001814409 24660001815987 24660001829501 24660001836067 24660001849023 24660001866760 24660001979397 24660002001702 24660002026394 24660002181541 24660002279607 24660002628912 24660002731577 | **MANTHANI** - 24660001447219 24660001469157 24660001484568 24660001516350 24660001538898 24660001557532 24660001558060 24660001574989 24660001588723 24660001645516 24660001701892 24660001703868 24660001705854 24660001708899 24660001759802 24660001769683 24660001779674 24660001779944 24660001783695 24660001790692 24660001791050 24660001791940 24660001887850 24660002108111 24660002482864 24660002694815 24660002735530 | **MEDAK** - 24660001509394 24660001620514 24660001643070 24660001643730 24660001663272 24660001754451 24660001823832 24660002060139 | **MEHBOOBNAGAR** - 24660001461342 24660001507017 24660001590848 24660001611081 24660001652133 24660001720845 24660001729419 24660001780001 24660001799595 24660002261551 24660002292932 24660002662536 | **MIRIYALGUDA** - 24660000161844 24660001477382 24660001487333 24660001499250 24660001507567 24660001520772 24660001558200 24660001619596 24660001673223 24660001731754 24660001825758 24660001838914 24660002265074 24660002344535 24660002566347 24660002729962 24660002735570 24660002743934 | **MOTHKUR** - 24660001638000 24660001646984 24660002015335 24660002143874 24660002565309 | **NAGARKURNOOL** - 24660001481654 24660001515742 24660001518196 24660001570056 24660001617440 24660001662034 24660001710224 24660001713029 24660001738502 24660001745828 24660001753563 24660001753873 24660001772316 24660001786270 24660001791270 24660001799295 24660001799545 24660001813821 24660001816525 24660001821635 | **NALGONDA** - 24660001465694 24660001545874 24660001562062 24660001565896 24660001767826 24660001808441 | **NARAYANAPET** - 24660001503744 24660001561604 24660001616152 24660001627221 24660001638770 24660001643270 24660001661755 24660001662204 24660001663612 24660001672514 24660001672944 24660001688424 24660001694063 24660001698265 24660001710784 24660001721944 24660001728321 24660001739060 24660001745698 24660001784564 24660001791490 24660001808811 24660001812813 24660001816065 24660001853404 24660002265504 24660002541114 24660002579593 24660002592427 24660002659403 | **NARAYANKHED** - 24660001452779 24660001472201 24660001500490 24660001502516 24660001518066 24660001537010 24660001547331 24660001557522 24660001557772 24660001608057 24660001625094 24660001667654 24660001667914 24660001682985 24660001699114 24660001707781 24660001709927 24660001730286 24660001734749 24660001758774 24660001761897 24660001774293 24660001776639 24660001779264 24660001780681 24660001785882 24660001797719 24660001822774 24660001824130 24660001825658 24660001831486 24660001841627 24660001940481 24660001949324 24660002288380 24660002545417 24660002725009 | **NARSAMPET** - 24660001513405 24660001540724 24660001564508 24660001573891 24660001585728 24660001587144 24660001596337 24660001621222 24660001646524 24660001661925 24660001683564 24660001713119 24660001728401 24660001787708 24660001794244 24660001795763 24660001823222 24660001849073 24660002167568 | **NIZAMABAD** - 24660001511659 24660001512557 24660001531961 24660001660947 24660001685190 24660001689483 24660001695461 24660001710624 24660001754641 24660001767906 24660001978909 | **PARKAL** - 24660001426619 24660001436190 24660001437238 24660001455034 24660001474237 24660001483270 24660001506549 24660001521170 24660001526601 24660001535334 24660001535564 24660001547511 24660001556044 24660001556554 24660001561994 24660001571184 24660001575857 24660001577854 24660001586836 24660001588123 24660001589471 24660001600752 24660001624846 24660001640415 24660001643120 24660001650426 24660001660287 24660001664370 24660001668933 24660001674461 24660001681687 24660001686868 24660001688024 24660001698355 24660001698715 24660001708979 24660001722152 24660001722442 24660001722922 24660001722932 24660001734279 24660001743732 24660001746896 24660001748533 24660001756037 24660001757125 24660001758064 24660001761037 24660001768644 24660001776329 24660001779474 24660001788766 24660001794114 24660001797729 24660001798877 24660001805426 24660001815947 24660001817384 24660001819610 24660001821895 24660001822394 24660001837085 24660001848624 24660001878247 24660001986714 24660002156759 24660002184065 24660002284637 24660002323475 24660002540416 24660002540796 24660002589314 24660002679854 24660002679954 24660002681360 25660000006255 | **PEDDAPALLE** - 24660001438326 24660001442748 24660001474767 24660001507647 24660001517948 24660001519734 24660001530673 24660001533127 24660001568231 24660001569469 24660001570666 24660001581005 24660001629477 24660001678864 24660001742914 24660001768074 24660001776159 24660001797149 24660001801894 24660001802822 24660001915989 | **RAMAYAMPET** - 24660001593303 24660001789764 24660001805576 | **SANGAREDDY** - 24660001475605 24660001519694 24660001519964 24660001521200 24660001564998 24660001583442 24660001676077 24660001676187 24660001676257 24660001676657 24660001682405 24660001682505 24660001710364 24660001712261 24660001721094 24660001733281 24660001755369 24660001806944 24660001961721 24660002033791 24660002133093 24660002312706 24660002367952 | **SATHUPALLI** - 24660001428275 24660001451761 24660001585438 | **SHADNAGAR** - 24660001625564 24660001724118 24660001758554 24660002002510 24660002679404 | **SIDDIPET** - 24660001447829 24660001535164 24660001548789 24660001560185 24660001571044 24660001571114 24660001641964 24660001659420 24660001663492 24660001666196 24660001671416 24660001673803 24660001687386 24660001692306 24660001696619 24660001701482 24660001746046 24660001786630 24660001802112 24660001811334 24660001854093 24660002104778 24660002127334 | **SURYAPET** - 24660001433535 24660001465464 24660001539816 24660001541612 24660001548279 24660001561104 24660001678084 24660002597088 24660002734242 | **THALLADA** - 24660001538158 24660001628559 24660001676897 24660001717432 24660001719658 24660001773144 | **THORRUR** - 24660001426909 24660001540124 24660001570296 24660001573821 24660001580727 24660001617390 24660001632001 24660001674111 24660001683634 24660001693684 24660001695401 24660001698695 24660001709677 24660001711763 24660001716824 24660001728651 24660001735557 24660001743092 24660001767256 24660001795523 24660001845480 | **VANASTHALIPURAM** - 24660001622920 24660001633389 24660001672634 24660001849323 24660002567495 24660002575770 | **VEMULAWADA** - 24660001504413 24660001529155 24660001534655 24660001552921 24660001562942 24660001595429 24660001605853 24660001606891 24660001698055 24660001700564 24660001701632 24660001721394 24660001727303 24660001737324 24660001747814 24660001752604 24660001760829 24660001777727 24660001780451 24660001781419 24660001781609 24660001784344 24660001790862 24660001802472 24660001807433 24660001808001 24660001808751 24660001810816 24660001826146 24660001831566 24660001836957 24660001847526 24660001884075 24660001918064 24660001978309 24660002017822 24660002032693 24660002125408 24660002179145 24660002259125 24660002312276 24660002333236 24660002461204 24660002648014 24660002707184 24660002708892 24660002718253 24660002720008 | **VIKARABAD** - 24660001705254 24660001785002 | **WANAPARTHY** - 24660001593833 24660001626703 24660001682685 24660001721934 24660001743102 24660001743612 24660001845310 24660002100735 24660002496568 24660002620086 24660002666809 | **WARANGAL - HANAMKONDA** - 24660001590908 24660001746306 24660001756817 24660001786760 24660001787928 24660001809479 | **YADADRI-BHONGIR** - 24660001492203 24660001533057 24660002600544 24660002625747 | **ZAHEERABAD** - 24660001629987 24660001699274 24660001854133 |

**Note:** The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.

Sd/-
**Manager**
**AU Small Finance Bank Limited**

# అమరావతి 'మరో హైదరాబాద్' అవుతుందా ?

అమరావతి మళ్ళీ చర్చల్లోకి వచ్చింది. 2014 లో చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చినప్పుడు అంచనాలు పెంచిన రాజధాని అమరావతి ,తర్వాతి జగన్ పాలనలో నిర్లక్ష్యానికి గురైంది. ఇప్పుడు మళ్ళీ చంద్రబాబు అధికారంలోకి రావడం,మోది సహకారం ఉండటంబీ మోది అమరావతి రాక వంటి అంశాలు ఇప్పుడు అమరావతి గొప్ప రాజధానిగా రూపొందే అవకాశాలను పెంచుతున్నాయి. చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేసిన హైదరాబాద్ స్థాయి రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దే శక్తి చంద్రబాబుకే ఉందని ప్రజలు నమ్ముతున్నారు.

అమరావతిని హైదరాబాద్ స్థాయిలో అభివృద్ధి చేయాలంటే స్పష్టమైన దిశ, శక్తివంతమైన నాయకత్వం, కేంద్ర-రాష్ట్ర సమన్వయం, మరియు సమగ్ర మౌలిక వసతుల ప్రణాళికలు అవసరం. అమరావతి భౌగోళికంగా రాష్ట్రానికి మధ్యలో ఉండటంతో అన్ని ప్రాంతాలకు సమానంగా చేరువ కావడం, వ్యవసాయానికి అనుకూలమైన నేలలు ఉండటం వంటి అంశాలు అమరావతిని ప్రత్యేకత కలిగిన నగరంగా నిలబెట్టాయి.

చంద్రబాబు నాయుడు హయాంలో అమరావతి డ్రీమ్ సిటీగా రూపుదిద్దుకునే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఆయన విజయవాడ, గుంటూరు మధ్య అమరావతి భూమిని ఎంపిక చేసి, ప్రపంచ స్థాయిలో మాస్టర్ ప్లాన్ తయారుచేశారు. సింగపూర్ సహకారంతో రూపొందించిన డిజైన్ ప్రకారం గ్రీన్ బిల్డింగ్స్, రివర్‌ఫ్రంట్ డెవలప్మెంట్, ఐకానిక్ స్ట్రక్చర్స్, తక్కువ కాలుష్య వ్యతిరేక నగరంగా అభివృద్ధి చేయాలనుకున్నారు. పేదలకు ఇళ్ళు, రైతులకు రిటర్న్ బెనిఫిట్స్, డిజిటల్ గవర్నెన్స్ వంటి అంశాలు ఉన్నతంగా ప్రణాళికలు రూదిద్దుకున్నాయి. ప్రధాని మోదీ 2015లో అమరావతిలో శంకుస్థాపన చేసిన సందర్భం అమరావతి ప్రాజెక్టుకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చింది. ఈ పర్యటన తర్వాత అమరావతిని భారతదేశానికి ఒక ప్రతీకాత్మక రాజధానిగా తీర్చిదిద్దాలనే లక్ష్యం మొదలైంది.

హైదరాబాదు అభివృద్ధికి ప్రధానంగా చరిత్ర, రాజకీయం, ప్రణాళికాబద్ధత, మౌలిక వసతుల ప్రగతి వంటి అంశాలు ప్రధానంగా దోహదం చేశాయి. 1990లలో చంద్రబాబు నాయుడు హైటెక్ సిటీ ప్రాజెక్ట్ను ప్రారంభించడం ద్వారా ఐటీ రంగానికి బలమైన పునాదులు వేశారు. అటు తరువాత ప్రైవేట్ పెట్టుబడుల ప్రవాహం, మల్టీనేషనల్ కంపెనీల వలస, మరియు మెట్రో రైలు వంటి ఆధునిక రవాణా వసతులు ఈ నగరాన్ని ఆర్థిక కేంద్రముగా మలిచాయి. అంతర్జాతీయ విమానాశ్రయం, ఐఐఐటీ, ఐఐఎస్బీ, నిమ్స్ వంటి కేంద్ర సంస్థలు హైదరాబాదు నాణ్యతను మరింతగా పెంచాయి.

అమరావతి నగరంగా ఏర్పడినప్పటి నుంచి అభివృద్ధి శాస్త్రీయంగా సాగలేదు. మొదట మంచి ప్రణాళికతో ప్రారంభించినప్పటికీ, పాలకుల మార్పుతో దిశ భ్రమించింది. నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ప్రజలలో విశ్వాస లోపం ఏర్పడింది. పెట్టుబడిదారులు వెనక్కి తగ్గారు. మౌలిక వసతులు పూర్తిగా లేకపోవడం, నగర నిర్మాణం మొదటిస్థాయిలో ఉండిపోవడం వల్ల దీని వృద్ధికి తీవ్రమైన ఆటంకాలు ఏర్పడ్డాయి.

హైదరాబాద్ ఐటీ రంగంలో దేశానికి అగ్రగామిగా నిలుస్తోంది. అమరావతిలో ఇప్పటికీ ఐటీ కంపెనీలు లేవు. పరిశ్రమల అభివృద్ధి విషయానికొస్తే హైదరాబాద్లో టోఫా, ఫార్మా సిటీ, హార్డ్వేర్ పార్క్ ఉన్నాయి. అమరావతిలో పరిశ్రమల కోసం అవసరమైన భూమి ఉంది కానీ పెట్టుబడుల కొరత స్పష్టంగా ఉంది. రవాణా వ్యవస్థలో కూడా తేడా ఉంది %-% హైదరాబాద్కు మెట్రో, ఓ ఆర్ ఆర్ , ఎక్స్ప్రెస్వే ఉన్నాయి. అమరావతిలో ఇప్పటికీ ఈ మౌలిక వసతుల కొరత ఉంది. ఆరోగ్య, విద్య రంగాల్లో హైదరాబాద్లో ఎయిమ్స్, అపోలో, ఆస్కార్,ట్రిపుల్ ఐ టి , ఇక్రిసాట్ వంటి సంస్థలు ఉన్నాయి. అమరావతిలో ఈ స్థాయి సంస్థల ఏర్పాటుకు ఇంకా చాలా దూరం ఉంది.

అమరావతిని సౌత్ ఇండియా సిలికాన్ వాలీగా అభివృద్ధి చేయాలి. ఐటీ పార్కులు, డేటా సెంటర్లు, క్లౌడ్ కంప్యూటింగ్ ల్యాబ్స్, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ట్రాఫిక్, స్మార్ట్ వాటర్ మేనేజ్మెంట్ వంటి యూర్బన్ టెక్నాలజీలను అభివృద్ధి చేయాలి. బహుళ దేశాల సంస్థల ఆర్ అండ్ డి సెంటర్లను ఆకర్షించాలి.

అమరావతికి తిరిగి వృద్ధి పునాదులు వేసేందుకు ముందుగా గత ప్రభుత్వ మాస్టర్ ప్లాన్ను పునఃసమీక్షించి, ప్రస్తుతం ఆచరణీయ మార్గాలను రూపొందించాలి. విశ్వసనీయ పాలనతో ప్రజలకు నమ్మకం కల్పించాలి. దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించాలి. గన్నవరం ఎయిర్పోర్ట్ను అంతర్జాతీయ స్థాయికి అభివృద్ధి చేయాలి. రాపిడ్ ట్రాన్సిట్ సిస్టం ద్వారా విజయవాడ, గుంటూరు వంటి నగరాలను అమరావతితో ముడిపెట్టాలి. అమరావతిని స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడంలో ప్రైవేట్-పబ్లిక్ పార్ట్నర్షిప్ కీలకంగా ఉంటుంది.

అమరావతిని అభివృద్ధి చేయాలంటే ప్రైవేట్, ప్రభుత్వ భాగస్వామ్యంతో భారీ పెట్టుబడులు అవసరం. విదేశీ నిధుల్ని ఆకర్షించేందుకు అంతర్జాతీయ పారిశ్రామిక సమావేశాలు, ఇన్వెస్టర్ సమ్మిట్లు నిర్వహించాలి. ప్రత్యేక ఆర్థిక మండలులు (సెజ్ లు ) ఏర్పాటుచేసి, ప్రత్యేక రాయితీలతో కంపెనీలను ఆకర్షించాలి. స్టార్టప్లకు ప్రోత్సాహకంగా హబ్లు, ఫండింగ్ యాక్సెస్ కల్పించాలి. ప్రజా-ప్రైవేటు భాగస్వామ్యంలో డేటా సెంటర్లు, ఐటీ పార్కులు, విద్యా స్థాపనలు ఏర్పాటుచేయాలి.

అమరావతిలో అభివృద్ధిని ప్రజల సహకారంతో ముందుకు తీసుకెళ్లాలి. స్థానిక రైతులకు పరిహారంతో పాటు కార్మిక అవకాశాలు కల్పించాలి. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి. గ్రీన్ బిల్డింగ్స్, వర్షం నీటి సేకరణ, సోలార్ ఎనర్జీ ప్రాజెక్టులు అమలుపరచాలి. భవిష్యత్ తరాల కోసం గ్రీన్ సిటీగా నిర్మించాలి. ప్రాంతీయ అసమానతలు తగ్గించే విధంగా సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలి.

ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలో ఉన్నందున, అమరావతికి మరింత మద్దతు లభించే అవకాశముంది. కేంద్ర బడ్జెట్లో ప్రత్యేక నిధులను కేటాయించాలి. స్మార్ట్ సిటీ మిషన్, అమృత్, ఉడాన్ వంటి పథకాల కింద అభివృద్ధి ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయాలి. కేంద్ర ప్రభుత్వ శాఖలు, నేషనల్ ఇన్స్టిట్యూషన్లు అమరావతిలో ఏర్పాటు చేయడం ద్వారా దీన్ని జాతీయ ప్రాధాన్యత ప్రాజెక్టుగా మార్చాలి.

తదుపరి దశలో అమరావతిని దేశంలోని టాప్ 5 అభివృద్ధి నగరాల్లోకి చేర్చేలా ప్రణాళిక అవసరం. నిర్దిష్ట లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం సమన్వయంతో పని చేయాలి. పారిశ్రామిక వృద్ధి, ఉపాధి అవకాశాలు, విద్యా ప్రమాణాలు వంటి అంశాలలో అభివృద్ధి కొలమానాలను ఏర్పాటు చేయాలి. స్థానికులకు ఉపాధి కల్పన, మహిళా సబలీకరణ, యువతకు అవకాశాల సృష్టి వంటి అంశాలపై దృష్టి సారించాలి. అటు పర్యావరణ పరిరక్షణ, ఇటు ఆర్థిక వృద్ధిని సమన్వయం చేస్తూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల దిశగా అమరావతిని ముందుకు తీసుకెళ్లాలి.

రాయలసీమలో ఉన్న విమానాశ్రయాల (కడప, కర్నూల్, పుట్టపర్తి) ఆధునీకరణ చేయడం అత్యవసరం. ఈ ప్రాంతాల నుంచి గన్నవరం ఎయిర్పోర్ట్ (విజయవాడ)కి నేరుగా డొమెస్టిక్ విమాన రూట్లు కలపాలి. ఉడాన్ పథకం ద్వారా తక్కువ ధరల విమాన సర్వీసులను ప్రవేశపెట్టాలి. చిన్న విమానాలను ప్రైవేట్ సంస్థలు నడిపేలా ప్రోత్సహించాలి. రాత్రి ల్యాండింగ్, టర్మినల్ భవనాల నిర్మాణం వంటి మౌలిక వసతుల పెంపుతో పాటు, పర్యాటక ప్రోత్సాహం కూడా లభిస్తుంది.

రాయలసీమ నుండి అమరావతికి కనెక్ట్ అయ్యే హైవేలు వేగంగా అభివృద్ధి చేయాలి. ప్రధానంగా నాలుగు మార్గాలు పునర్ నిర్మించాలి: కర్నూల్-నంద్యాల-గుంటూరు మార్గం, కడప-ఒంగోలు మార్గం, తాడిపత్రి-నరసరావుపేట మార్గం, చిత్తూరు-నెల్లూరు-విజయవాడ మార్గం. ఈ రూట్లపై 4/6 లేన్ హైవేలు నిర్మించాలి. ఆర్ టి సి , ప్రైవేట్ బస్సులు, ఎలక్ట్రిక్ బస్సులకు అనుకూలంగా ఏర్పాట్లు ఉండాలి. హైవేల్లో టోల్ మినహాయింపులు, వసతి కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

అమరావతి అభివృద్ధి వల్ల లక్షల మందికి ఉద్యోగాలు, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు, యువతకు నైపుణ్య శిక్షణ లభిస్తుంది. రాయలసీమ ప్రజలకు అమరావతితో అనుసంధానం ద్వారా ప్రాంతీయ అసమానతలు తగ్గుతాయి. పర్యావరణ పరిరక్షణతోపాటు గ్రీన్ సిటీగా నగరం మారుతుంది. తెలుగు సంస్కృతి మరియు సాంకేతికత పరంగా గర్వంగా ఉండే నగరంగా అమరావతి ఎదుగుతుంది. వెంకయ్య నాయుడు సూచించినట్టు చంద్రబాబు దీర్ఘకాలిక ప్రణాళికలు కాకుండా సాధ్యమయ్యే స్వల్పకాల ప్రణాళికలతో ముందుకు సాగితే అమరావతి మరో హైదరాబాద్ కావడం తథ్యం!

# కులగణన సవాళ్ళను ప్రభుత్వం అధిగమించగలదా ?



- గ్రామీణ భారతంలో అధిక శాతం ఉన్నది బిసి వర్గాలే
- ఒకే కులానికి పలు రాష్ట్రాలలో వేర్వేరు గుర్తింపులు విచిత్రం
- వీరికి అదనపు రిజర్వేషన్ ఏర్పరచాల్సిన అవసరం ఉంది
- సమతుల్యతను కాపాడే విధంగా రొటేషన్ విధానాన్ని పునఃసమీక్షించాలి.
- సమాజంలో విభజన పెరుగుతుందనే అభిప్రాయంతో వ్యతిరేకిస్తున్న కొందరు

**తేజస్వి**
**హైదరాబాద్**

కేంద్ర ప్రభుత్వం కుల గణనకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పుడు ప్రభుత్వం ఆ కుల గణన చేయడం ఎంత కీలకమో, ఆ ప్రక్రియలో తలెత్తే సవాళ్ళను అధిగమించడం కూడా అంతే ముఖ్యం. ఈ సమస్యల దిశలో ముందే ప్రభుత్వం సంసిద్ధతతో ఉంటేనే ఈ కులగణన నిర్ణయం గొప్ప మార్పును దేశంలో తీసుకువస్తుంది.

భారతదేశంలో కుల గణన) నిర్వహించడం అనేది ఒక చారిత్రాత్మక, రాజకీయ, సామాజికంగా కీలక నిర్ణయం. 1931 తర్వాత దేశంలో పూర్తిస్థాయిలో కుల గణన జరగలేదు. అయితే, ఇటీవల కేంద్ర ప్రభుత్వం కుల గణనను ఆమోదించడం ఒక కీలక ఘట్టంగా మారింది.

కుల గణన చేయడమంటే కేవలం గణాంకాల సేకరణ మాత్రమే కాదుబీ అది రాజకీయం, సామాజిక స్థితిగతుల మౌలిక మార్పులకు దారితీసే ప్రక్రియ. కేంద్ర ప్రభుత్వానికి ఈ విషయంలో అనేక కష్టతరతలు ఎదురవుతాయి. కొన్ని వర్గాలు కుల గణన వల్ల సమాజంలో విభజన పెరుగుతుందనే అభిప్రాయంతో వ్యతిరేకిస్తున్నాయి. ఇది దేశభక్తి, సమైక్యతకు విఘాతం కలిగిస్తుందన్న వాదన ఉంది. ఒకే కులం వివిధ రాష్ట్రాల్లో వేరువేరు గుర్తింపుతో ఉండటం గణనలో సంక్లిష్టతను పెంచుతుంది. ఉదాహరణకు, "యాదవ్" అనే కులానికి ఉత్తర భారతంలో, దక్షిణ భారతంలో వేర్వేరు విభాగాలుగా గుర్తింపు ఉంటుంది. రాజకీయ పార్టీలు తమకు అనుకూలంగా గణాంకాల ప్రకటన కోరే అవకాశం ఉంది. ఇది కేంద్ర ప్రభుత్వంపై అధిక ఒత్తిడికి దారి తీస్తుంది. కులాల ఆధారంగా సమాచారం సేకరించడం రాజ్యాంగ పరంగా సవాళ్లకు గురవుతుంది. దీనికి సంబంధించి పార్లమెంట్ చర్చలు, సుప్రీంకోర్టు నిబంధనలు అవసరం.

కొన్ని వర్గాల సంఖ్య ఎక్కువగా వచ్చి, వారు రిజర్వేషన్లు ఎక్కువగా కోరితే, ప్రస్తుతం అమలులో ఉన్న 50% రిజర్వేషన్ గరిష్ట పరిమితి చట్టబద్ధతను ప్రశ్నించవచ్చు. రాజకీయంగా ప్రభావవంతమైన సామాజిక వర్గాలు తమ సంఖ్య ఆధారంగా అధిక ప్రాతినిధ్యం కోరుతాయి. దీనివల్ల ఇతర వర్గాల నిరసనలు వెల్లువెత్తే అవకాశం ఉంటుంది. బిసిలు మరియు ఇతర వెనుకబడిన వర్గాల సంఖ్య అధికమైతే, ప్రభుత్వ ఉద్యోగాల్లో వారి కోసం అదనపు రిజర్వేషన్ ఏర్పరచాల్సిన అవసరం ఉంటుంది. జనాభా ఆధారంగా గ్రామ, మండల, మున్సిపాలిటీలలో ప్రాతినిధ్యం మారాలి. దీనికి కొత్తగా నియమావళులు రూపొందించాల్సిన అవసరం ఉంది. కులాల వివరాలు బయటపడటం వల్ల సామాజిక వర్గాల మధ్య అసహనం ఏర్పడే ప్రమాదం ఉంది.

ఇక దేశంలో అధిక శాతం ఉంది బిసిలు. వీరి కోణం నుండి చూస్తే, బిసిల సంఖ్య మొత్తం జనాభాలో ఎంత శాతం ఉందో గణన ద్వారా తెలితే, ఉద్యోగాల్లో రిజర్వేషన్ తగినంతగా పెంచవచ్చు. బిసిలోని వర్గాలను - అత్యంత వెనుకబడినవారు , మధ్యస్థితి బిసిలు, తదితరంగా వర్గీకరించి, ప్రతి వర్గానికి తగిన రిజర్వేషన్ నిధులు కేటాయించాలి. బిసిల కోసం ప్రత్యేక ప్రభుత్వ నియామక డ్రైవ్లు చేపట్టాలి. రిజర్వేషన్ అమలులో లోపాలను చూసేందుకు ప్రత్యేక కమిషన్లు ఉండాలి.

దేశంలో బిసిల శాతం దేశ జనాభాలో అధికంగా ఉన్నా, ప్రభుత్వ ఉద్యోగాల్లో వారి ప్రాతినిధ్యం తక్కువగా ఉంది. అందుకే, కుల గణన ద్వారా %దీజ% జనాభా ఖచ్చితంగా ఎంత ఉన్నదో తెలుసుకోవడం ద్వారా ఉద్యోగాల్లో వారికి తగిన రిజర్వేషన్ కేటాయించవచ్చు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో బిసిల రిజర్వేషన్ కేవలం 27% మాత్రమే. కానీ గణనలో బిసిల జనాభా 50% కంటే ఎక్కువగా తేలితే, ఈ రిజర్వేషన్ తక్కువగా మారుతుంది. దీని ఆధారంగా రిజర్వేషన్ శాతం పెంచాల్సిన అవసరం ఉంటుంది. బిసిలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఉద్యోగ నియామకాల్లో సరైన నిబంధనలు లేకపోవడం. కుల గణన ఆధారంగా ఈ నియామకాల్లో పారదర్శకత తీసుకురావచ్చు.

ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల్లో బిసిలు ఎక్కువగా దరఖాస్తు చేసుకునేలా ప్రత్యేక నియామక డ్రైవ్లు నిర్వహించాలి. రిజర్వేషన్ అమలులో లోపాలపై పర్యవేక్షణ చేయడానికి ప్రత్యేక కమిషన్లు ఏర్పాటుచేయాలి. స్థానిక పాలనా వ్యవస్థలో బిసి వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలంటే, వారి జనాభా శాతం ఆధారంగా సీట్లు కేటాయించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం అమలులో ఉన్న రొటేషన్ విధానంలో అసమానతలు ఉన్నాయి.

గ్రామీణ భారతంలో అధిక శాతం బిసి వర్గాలే నివసిస్తున్నారు. వారికి తగినంత స్థానిక పాలనా ప్రాతినిధ్యం కల్పించాలంటే, జనాభా ఆధారంగా వార్డుల కేటాయింపు జరగాలి. మహిళలకు సాధారణంగా 33% రిజర్వేషన్ ఉన్నా, బిసి మహిళలకు తగిన ప్రాతినిధ్యం లేదు. దీనికి ప్రత్యేక కోటా ఏర్పాటు చేయాలి. పట్టణ ప్రాంతాల్లో కూడా బిసి వర్గాలకు ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరం ఉంది. జనాభా గణన ఆధారంగా వార్డుల కేటాయింపు జరగాలి. ఒకే వర్గానికి పదే పదే స్థానాలు రిజర్వ్ కాకుండా, సమతుల్యతను కాపాడే విధంగా రొటేషన్ విధానాన్ని పునఃసమీక్షించాలి. కుల గణన ఆధారంగా వచ్చిన సమాచారం ప్రకారం ప్రభుత్వానికి తీసుకోవాల్సిన చర్యలు స్పష్టంగా ఉండాలి. సేకరించిన సమాచారం పూర్తిగా భద్రంగా ఉండాలి. దీనికి డేటా ప్రొటెక్షన్ చట్టాన్ని తీసుకురావాలి. కుల గణన విశ్లేషణకు, తదుపరి చర్యల రూపకల్పనకు నిపుణుల కమిటీలు ఏర్పాటుచేయాలి. 50% రిజర్వేషన్ గరిష్ట పరిమితి నేపథ్యంలో, దీనిని పెంచేందుకు చట్టపరంగా మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. కుల గణన అవసరం, ప్రయోజనాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి. రాష్ట్రాల నుంచి వచ్చిన కుల గణన సమాచారాన్ని సమన్వయం చేసి, జాతీయ స్థాయిలో ఒకే ఫార్మాట్లో డేటాబేస్ తయారుచేయాలి.

కుల గణన డేటా సేకరణ, విశ్లేషణకు టెక్నాలజీ వినియోగం కీలకంగా ఉపయోగించుకోవాలి. వ్యక్తిగత గుర్తింపు కోసం ఆధార్ వినియోగించడం ద్వారా ఖచ్చితమైన గణాంకాలు లభిస్తాయి. కుల గణన డేటాను విశ్లేషించి, సరైన విధానాలు రూపొందించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించవచ్చు. ప్రాంతాల వారీగా కులాల పంపిణీ, సేవల అవసరాలు తెలుసుకోవడానికి జి ఐ ఎస్ టెక్నాలజీ ఉపయోగించవచ్చు. ప్రజల అభిప్రాయాలను సేకరించి, విధానాల రూపకల్పనలో వాటిని పరిగణించాలి.

# మరో సామాజిక విప్లవం-జనగణనలో కులగణన

- కొన్నేళ్లుగా సాగుతున్న కులగణనకై ఉద్యమం
- రాహుల్ భారత్ జోడో యాత్రలో కులగణనకు డిమాండ్
- రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో దక్కని ప్రాతినిధ్యం
- కామారెడ్డి డిక్లరేషన్ తో పెరిగినబీసీ సంఘాల ఒత్తిడి
- తొలి కుల గణన ఘనత తెలంగాణ రాష్ట్రానిదే



**జుర్రు నారాయణ యాదవ్**
**9494019270**

చరిత్ర అన్నివేళలా ఒకేలా ఉండదు, కాలమాన పరిస్థితులకు తగ్గట్లు మారుతూ ఉంటుంది. కారల్ మార్క్స్ చెప్పినట్లు చరిత్ర అంటే వర్గ పోరాటమే. 19వ శతాబ్దంలో సాంఘిక సంస్కరణ ఉద్యమం,20 శతాబ్దంలో జాతీయ స్వాతంత్ర్య పోరాటం,ప్రాంతీయ అస్తిత్వ ఉద్యమాలు,ప్రస్తుతం 21వ శతాబ్దంలో రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో సరియైన ప్రాతినిధ్యం లేకపోవడాన్ని ప్రశ్నిస్తూ జనగణనలో కులగణనకై ఉద్యమం. ఇలా ఆయా కాలాల్లో ఆయా ఉద్యమాలు సమాజంపై ప్రభావాన్ని చూపుతూ చరిత్రగా నిలిచిపోయాయి.

**చాలా కాలంగా కులగణన డిమాండ్:**

జనగణనలో కులగణన చేయాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. 1931 జనాభా లెక్కల నేపథ్యంలో జనగణనలో కుల గణన చేయాలనే ప్రతిపాదన 1951 జనాభా లెక్కల సందర్భంగా ముందుకొచ్చినప్పటికీ కేవలం ఎస్సీ,ఎస్టీల జనాభాను మాత్రమే లెక్కించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. మొదటి బీసీ కమిషన్ కాక కాళేశ్వర్ కమిషన్ సందర్భంగా, రెండవ బీసీ కమిషన్ మండల కమిషన్ సందర్భంగా జనగణలో కులగణన చర్చకు వచ్చింది. అయినా కేంద్రం ప్రభుత్వం ఒప్పుకోలేదు.

ఇందిరా సహాని కేసులో సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో జనగణలో కుల గణన డిమాండ్ మరోసారి ముందుకొచ్చింది. జనగణనలో కులగణన కై డిమాండ్ ఎన్నిసార్లు ముందుకొచ్చిన కేంద్రం మాత్రం జనగణనలో కులగణన వల్ల దేశ ఐక్యత దెబ్బతింటుదని తోసిపుచ్చుతూ వచ్చింది. భాషా సంయుక్త రాష్ట్రాల విషయంలో కూడా ఈ రకమైన అభిప్రాయంతో అప్పటి నెహ్రూ ప్రభుత్వం ఉన్నప్పటికీ తప్పని పరిస్థితుల్లో భాష సంయుక్త రాష్ట్రాలు ఏర్పాటు అయ్యాయి. 70 సంవత్సరాల భాష సంయుక్త రాష్ట్రాల చరిత్రలులో దేశాన్ని విచ్ఛిన్నం చేయగల అనైక్యత ఎక్కడ సంభవించలేదని చెప్పవచ్చు. అంటే ఒక విషయంపై మనలో చాలా కాలంగా గూడు కట్టుకున్న ఆలోచనలు వాస్తవం కాదని తేలిపోయింది.

**ఈ ఘనత కాంగ్రెస్,ప్రాంతీయ పార్టీలు,తెలంగాణ రాష్ట్రానిదే:**

జనగణనలో కులగణన చేయాలనే డిమాండ్ వచ్చినప్పుడల్లా తోసిపుచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే. అయినప్పటికీ 2011లో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యూపీఏ ప్రభుత్వము గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సామాజిక,ఆర్థిక,కుల గణన చేయడం జనగణలో కులగణనకు మొదటి మెట్టుగా చెప్పవచ్చు. ఎన్డీఏ ప్రభుత్వం జన గణనలో కుల గణనని వ్యతిరేకించినప్పటికీ ప్రస్తుతం నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ పరిణామం. అయితే ఈ ఘనత మాత్రం దేశవ్యాప్తంగా ఈ వాదాన్ని చర్చకు తెచ్చిన కాంగ్రెస్ పార్టీది,ఆయా రాష్ట్రాల్లో జనగణనలో కులగణనకై డిమాండ్ చేసిన డీఎంకే,ఎస్పీ,ఆర్జెడి లాంటి ప్రాంతీయ పార్టీలది,కులగణన చేయడమే కాదు,విద్య,ఉద్యోగ,స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తూ శాసనసభ చట్టం చేసిన తెలంగాణ రాష్ట్రాన్నిదే.

రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కులగణనకు డిమాండ్ చేయడం,కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా కుల గణనకు వాగ్దానం చేయడం,రాష్ట్రంలో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించడం,బీసీ సంఘాల ఒత్తిడి నేపథ్యంలో కుల గణన జరగడం,విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల పెంపుకై శాసనసభ చట్టం చేస్తూ కేంద్రానికి పంపడం చకచగా జరిగిపోయాయి. 42శాతం రిజర్వేషన్లు అమలు కోసం బీసీ సంఘాలు ఢిల్లీలో "జంతర్ మంతర్"వద్ద డిమాండ్ చేయడంతో కులగణనపై కేంద్రం ఆలోచనలో మార్పు వచ్చిండొచ్చు. కర్ణాటక,తెలంగాణ తోపాటు బీహార్ లాంటి రాష్ట్రాలు కులగణన పూర్తి చేయడం దేశంలో చాలా రాష్ట్రాల్లో కులగణనకై డిమాండ్లు వినిపించడంతో ఒక్కసారిగా కేంద్రం పునరాలోచనలో పడి ఉండవచ్చు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రాజ్యాంగ సభలో చివరి ఉపన్యాసంలో మాట్లాడిన మాటలు కూడా కేంద్ర ప్రభుత్వంపై ప్రభావాన్ని చూపి ఉండవచ్చు.

"ఒక వ్యక్తికి ఒక ఓటు,ఒక ఓటుకు ఒక విలువ ద్వారా 26 జనవరి 1950 నుంచి మనం రాజకీయ సమానత్వంలోకి అడుగు పెట్టబోతున్నాం. కానీ కొన్ని వందల సంవత్సరాలుగా మన దేశంలో ఉన్న ఆచార,సంప్రదాయాలు మన సమాజంలో సామాజిక,ఆర్థికంగా సమానత్వం సాధించుటకు ప్రతిబంధకాలుగా ఉన్నాయి. రానున్న ప్రభుత్వాలు ఆ ప్రతిబంధకాలను తొలగిస్తూ సామాజిక,ఆర్థిక సమానత్వానికై ప్రయత్నించాలి.

సామాజిక,ఆర్థిక సమానత్వం సాధించని నాడు పీడిత ప్రజలు ఈ రాజ్యాంగ సభ కష్టపడి నిర్మించిన రాజకీయ ప్రజాస్వామిక వ్యవస్థను కుప్పకూలుస్తారు అని హెచ్చరించారు". ఈ 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో మెజార్టీ వర్గాలైన బీసీ ప్రజలకు విద్య, ఉద్యోగ, రాజకీయ సామాజిక,ఆర్థిక రంగాల్లో సమానత్వం చేకూరలేదనే చెప్పవచ్చు. ఒక వ్యక్తి ఒక ఓటు, ఒక ఓటుకు ఒక విలువ ద్వారా రాజకీయ సమానత్వం ఉన్నట్లు కనబడిన,ఆర్థిక అసమానతలు,ఓటు హక్కును నిజాయితీగా ఉపయోగించుకోలేని పరిస్థితుల వల్ల అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం గల రాజకీయ సమానత్వం ఇప్పటికీ సాధ్యం కాలేదు. దీనికి తోడు రాత్రికి రాత్రి ఈడబ్ల్యూ రిజర్వేషన్ తీసుకొచ్చిన కేంద్రంపై దేశవ్యాప్తంగా బీసీలందరూ అసంతృప్తితో ఉన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ తగ్గడం, రానున్న బీహార్,పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో జనగణలో కులగణననే ప్రధాన ప్రచారంశంగా ఉండడంతో కేంద్రం ఆలోచన మారి ఉండవచ్చు. సామాజిక,రాజకీయ,ఆర్థిక సమానత్వం సాధించాలంటే దేశవ్యాప్తంగా డిమాండ్ గా వస్తున్నజనగణనలో కులగణన ఒక్కడే పరిష్కార మార్గంగా కేంద్రం భావించి ఉండవచ్చు.

**ఇల్లు అలుకగానే పండగా కాదు:**

జనగణలో కుల గణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతించాల్సిందే. అయితే ఇల్లు అలుకగానే పండుగా కాదన్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వెంబడి సంబరపడిపోకూడదు. రానున్న జనగణనలో కులగణనకై కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న మార్గదర్శకాలను బీసీ సమాజం నిశితంగా గమనించాలి. జనగణనలో కులగణన చేస్తే సరిపోదు. కులగణన రిపోర్టు కనుగుణంగా మండల కమిషన్ సూచించిన 40 సిఫారసులను అమలు చేయాలి.

సామాజిక,రాజకీయ,ఆర్థిక,విద్య ఉద్యోగ రంగాల్లో సమానత్వం సాధించే దిశగా తగిన చర్యలు తీసుకోవాలి. అప్పుడే జనగణనలో కులగణన చేపట్టినదానికి సార్థకత చేకూరుతుంది. రాజ్యాంగ సభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఆశించిన రాజకీయ,సామాజిక,ఆర్థిక సమానత్వం సాధించబడుతుంది.

# ఏపి సమగ్ర రాజధాని అత్యవసరం



ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవానికి, పాలనా సామర్థ్యానికి, భవిష్యత్ అభివృద్ధికి ఒక సమగ్ర రాజధాని అవసరమైంది. ఈ నేపథ్యంలో 2015లో అమరావతిని రాజధానిగా ప్రకటించడం జరిగింది. ఈ ప్రక్రియలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల ఆశలు అమరావతిపై స్థిరపడ్డాయి. కృష్ణా నదీ తీరంలో, అభివృద్ధికి అనువైన ప్రదేశంగా భావించబడిన అమరావతి, భౌగోళికంగా మధ్యలో ఉండటం, తక్కువగా అభివృద్ధి చెందిన ప్రాంతం కావడం దీన్ని మరింత ప్రత్యేకంగా చేశాయి. అమరావతిని నిర్మించేందుకు 33,000 ఎకరాల భూమిని రైతులు స్వచ్ఛందంగా సమర్పించారు. ఇది దేశంలోనే విశేషమైన ప్రజా భాగస్వామ్య ఉదాహరణగా నిలిచింది. రైతులు తమ భూములను ఇవ్వడమే కాక, భవిష్యత్తులో అక్కడ అభివృద్ధి జరగాలని ఆశతో ఎంతో నమ్మకంతో వ్యవహరించారు. వారి త్యాగం భారత ప్రజాస్వామ్యంలో ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది. అయితే 2019లో రాష్ట్ర ప్రభుత్వం మూడు రాజధానుల ప్రకటించడంతో, అమరావతికి తీవ్ర అన్యాయం జరిగింది. ఇది రైతుల నమ్మకాన్ని, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసింది. అప్పటి నుండి వేలాది మంది రైతులు నిరవధికంగా ఆందోళనలో పాల్గొంటూ, రాజధాని హక్కు కోసం పోరాటం కొనసాగించారు. ఇది భారతదేశంలో ఒక అరుదైన ప్రజా ఉద్యమంగా చరిత్రలో నిలిచింది. ఈ నేపథ్యంలో 2022లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అమరావతినే శాశ్వత రాజధానిగా ప్రకటిస్తూ కీలక తీర్పును వెలువరించింది. ప్రభుత్వ విధానాలు ప్రజల నమ్మకానికి విరుద్ధంగా ఉండకూడదన్న సందేశాన్ని కోర్టు స్పష్టంగా తెలిపింది. అయినప్పటికీ, అమలులో అసంపూర్ణత కొనసాగుతుండగా ఇప్పుడు కేంద్రం అడుగులు వేయడం రాష్ట్ర ప్రజలకు కొత్త నమ్మకాన్ని కలిగిస్తోంది.

2025 మే 2న, గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ గారు అమరావతిలో పునరుద్ధరణ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఇది కేవలం పాలనా కార్యక్రమం మాత్రమే కాదు, రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధికి బలమైన సంకేతం. కేంద్ర ప్రభుత్వం ఈ దశలో అమరావతిని శాశ్వత రాజధానిగా గుర్తించి, చట్టబద్ధతను కల్పించి రైతుల ఆశల్ని నిలబెట్టాల్సిన బాధ్యతను భుజాన వేసుకోవాలి. రైతులకు సరైన నష్టపరిహారం, పునరావాసం, మరియు జీవితాంత భరోసా కావాలి. భూములు ఇచ్చిన రైతులు అభివృద్ధిలో భాగస్వామ్యంగా మారేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఉపాధి అవకాశాలు, రైతు సంక్షేమ పథకాలు అమలయ్యే విధంగా విధానాలు రూపొందించాలి. ఇది కేవలం ఓ భరోసా మాట కాదు, ఒక బాధ్యతగా మారాలి.

ఇక అభివృద్ధి ప్రణాళికను చూస్తే, అమరావతిని ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో తీర్చిదిద్దే దిశగా నడవాలి. విశ్వవిద్యాలయాలు, సాంకేతిక విద్యాసంస్థలు, పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ఐటి హబ్గా అభివృద్ధి చేసి, యువతకు లక్షలాది ఉద్యోగాలు కల్పించాలి. అదే విధంగా ఆటోమేషన్, బయోటెక్నాలజీ వంటి ఆధునిక రంగాల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం ఇవ్వాలి.

అంతర్జాతీయ ప్రమాణాల క్రీడా ప్రాంగణాలు, స్టేడియాలు ఏర్పాటు చేయడం ద్వారా క్రీడా అభివృద్ధికి మార్గం వేయవచ్చు. యువతలో స్ఫూర్తిని పెంపొందించడంతోపాటు, క్రీడా పర్యాటనకు దోహదం చేయవచ్చు. అలాగే, ఆధునిక వైద్యశాలలు, ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్యసేవలు అందించవచ్చు. ఈ మౌలిక వసతులు అమరావతిని ఒక సమగ్ర జీవన కేంద్రంగా తీర్చిదిద్దతాయి. ఇవన్నీ కలిపి చూస్తే, అమరావతి అభివృద్ధి కేవలం రాజధాని నిర్మాణం మాత్రమే కాదు ం అది ఒక రాష్ట్రం ఆత్మగౌరవానికి, ప్రజల భవిష్యత్తుకి నిలకడగా మారే మార్గం. ఇది రైతుల త్యాగానికి గౌరవంగా నిలవాలి. కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత, నిధులు, ప్రాజెక్టులు సమర్థంగా అందించాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలతో కలిసి ముందుకు నడవాలి. అప్పుడు మాత్రమే అమరావతి ఒక అభివృద్ధి చిహ్నంగా నిలుస్తుంది.

**తరిగోపుల నారాయణస్వామి**
**9490738499**


పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## లాభాల్లో సెన్సెక్స్.. ఫ్లాట్ గా ముగిసిన నిఫ్టీ

### సెన్సెక్స్ 259 పాయింట్లు లాభపడగా.. నిఫ్టీ 12 పాయింట్ల లాభం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నేడు ఒడుదొడుకులు ఎదుర్కొన్నాయి. ఆరంభంలో భారీ లాభాల్లో దూసుకెళ్లిన సూచీలు.. ఇంట్రాడేలో ఆ లాభాలను కోల్పోయాయి. ముఖ్యంగా మెటల్, ఫార్మా షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. సెన్సెక్స్ ఓ మోస్తరు లాభాల్లో ముగియగా.. నిఫ్టీ 24,300 ఎగువన ఫ్లాట్గా స్థిరపడింది. సెన్సెక్స్ ఉదయం 80,300.19 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,242.24) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో దాదాపు 900 పాయింట్లకు పైగా లాభపడి 81,177.93 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 259.75 పాయింట్ల లాభంతో 80,501.99 వద్ద ముగిసింది. నిఫ్టీ 12.50 పాయింట్ల లాభంతో 24,346.70 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.50గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, ఎస్బీఐ, ఇండస్ ఇండ్ బ్యాంక్, మారుతీ సుజుకీ షేర్లు లాభపడ్డాయి. నెస్లే ఇండియా, ఎన్టీపీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, పవర్గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 61 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3270 డాలర్ల వద్ద కొనసాగుతోంది.




## వివో వై19 5జీ లాంచ్




వివో, ఇన్నోవేటివ్ గ్లోబల్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ వివో ఈ రోజు వై-సిరీస్ లైనప్కు ఫీచర్ రిచ్ అదనంగా వివో వై19 5జి ని ప్రవేశపెట్టింది. కంటిని ఆకట్టుకునే రెయిన్ బో క్రిస్టల్ టెక్స్చర్, మెటాలిక్ మ్యాట్ ఫినిషింగ్, పొడిగించిన ఓర్పు కోసం రూపొందించిన శక్తివంతమైన 5500 ఎంఏహెచ్ బ్లూవోల్ట్ బ్యాటరీ, క్యాప్చర్ మూమెంట్స్ ను సులభతరం చేసే ఏఐ ఆధారిత కెమెరా సామర్థ్యాలతో ఈ స్మార్ట్ ఫోన్ ప్రత్యేకతను సంతరించుకుంది. రోజువారీ సవాళ్లను నిర్వహించడానికి నిర్మించబడిన ఇది ఐపి 64 ధూళి మరియు నీటి నిరోధకతతో వస్తుంది. వివో వై19 5జీ 4జీబీ ర్యామ్64 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధరను రూ.10,499 (పన్నులతో కలిపి), 4జీబీ ర్యామ్128జీబీ స్టోరేజ్ వేరియంట్ ధరను రూ.11,499 గానూ, 6జీబీ ర్యామ్128 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధరను రూ.12,999 గానూ నిర్ణయించారు. ఫ్లిప్ కార్ట్, వివో ఇండియా ఈ-స్టోర్, అన్ని భాగస్వామ్య రిటైల్ స్టోర్లలో ఈ స్మార్ట్ ఫోన్ అందుబాటులో ఉంది.

## కామిలైన్ట్ అల్టిమేట్ టెస్ట్




ముంబై: బోల్డ్, మన్నికైన, స్టైలిష్ లగేజీకి ప్రసిద్ధి చెందిన కామిలైన్ట్ 2014 లో స్థాపించబడినప్పటి నుండి ట్రావెల్ బ్యాగుల ప్రపంచంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది. శైలి విషయంలో రాజీపడకుండా విశ్వసనీయతను కోరే ఆధునిక కాలంలో ప్రయాణీకులకు అనువైన ఎంపికను అందిస్తుంది. శక్తివంతమైన సౌందర్యంతోకామిలైన్ట ఛ్చితంగా బలాన్ని మిళితం చేస్తుంది. ఏదైనా ప్రయాణాన్ని చేపట్టడానికి రూపొందించబడిన కామిలైన్టగేజీ నిర్మించబడింది మరియు కఠినమైన సాహసయాత్ర నుండి యాక్షన్-ప్యాక్డ్ ప్రయాణం వరకు దేనికైనా సిద్ధంగా ఉంది. ఈ ప్రచారం గురించి శాంసోనైట్ దక్షిణాసియా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి అనుశ్రీ టైన్వాలా మాట్లాడుతూ, "కామిలైన్ట్ స్థితిస్థాపకత మరియు బలాన్ని కలిగి ఉంటుంది మరియు దానిని ఎపిక్ బాలీవుడ్ తరహా సన్నివేశాల ద్వారా ప్రదర్శించడం కంటే మంచి మార్గం ఏముంటుంది? వినోదాత్మకంగా, గుర్తుండిపోయేలా ప్రచారం చేయాలనుకున్నాం. అందుకే ఫిల్మీ విధానాన్ని ఎంచుకున్నాం. టీవీసిలు మా బ్రాండ్ యొక్క ఆఫర్లను ఆహ్లాదకరమైన, జీవితానికి మించిన దృశ్యాలలో హైలైట్ చేస్తాయి. ఇవి ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటాయి. ఆధునిక ప్రయాణీకులకు దేనినైనా నిర్వహించగల లగేజీ ఎలా అవసరమో, ఈ టివిసి సిరీస్ కామిలియంట్ అత్యంత క్లిష్టమైన పరిస్థితులను కూడా తట్టుకునేలా నిర్మించబడిందని చూపిస్తుంది. అది ప్రయాణం లేదా యుద్ధం కూడా కావచ్చు!" అపి అన్నారు.

## బ్రూక్ఫీల్డ్ & యాక్సిస్ ఎనర్జీ ఇంధన లక్ష్యాలు




బ్రూక్ఫీల్డ్ మరియు యాక్సిస్ ఎనర్జీ ఉమ్మడి భాగస్వామ్య వేదిక అయిన ఎవ్రెన్, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రైవేట్ క్లైమేట్ ఇన్వెస్ట్మెంట్ వెహికల్ అయిన ఆల్టెర్రా నుండి %వి%100 మిలియన్ల పెట్టుబడిని పొందింది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం భారతదేశ పునరుత్పాదక ఇంధన మౌలిక సదుపాయాలను ముందుకు తీసుకెళ్లడానికి మరియు 2030 నాటికి 500 గిగా వాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించాలనే దేశం యొక్క ప్రతిష్ఠాత్మక లక్ష్యానికి మద్దతు ఇవ్వడానికి మా నిబద్ధతను నొక్కి చెబుతుంది. "బ్రూక్ఫీల్డ్ అసెట్ మేనేజ్మెంట్తో మా జాయింట్ వెంచర్ అయిన ఎవ్రెన్, ఆల్టెర్రా నుండి %వి%100 మిలియన్ల పెట్టుబడిని అందుకోవడం చూసి మేము సంతోషంగా ఉన్నాము" అని యాక్సిస్ ఎనర్జీ సీఈఓ మురళి సూరపనేని అన్నారు. బ్రూక్ఫీల్డ్తో పాటు, భారతదేశంలో క్లీన్ ఎనర్జీ పరివర్తనను నడిపించడానికి యాక్సిస్ ఎనర్జీ కట్టుబడి ఉంది. ఈ కొత్త పెట్టుబడితో, రాజస్థాన్ మరియు ఆంధ్రప్రదేశ్ అంతటా కీలకమైన సౌర, పవన మరియు బ్యాటరీ నిల్వ ప్రాజెక్టుల అభివృద్ధిని వేగవంతం చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాము, ఇంధన భద్రత, ఆర్థిక వృద్ధి మరియు దేశానికి స్థిరమైన భవిష్యత్తుకు దోహదపడతాము" అని జోడించారు.

## కిండ్లే పేపర్ వైట్ ను విడుదల చేసిన అమెజాన్



తన సరికొత్త కిండ్లే పేపర్ వైట్ ను విడుదల చేస్తున్నట్లు అమెజాన్ ప్రకటించింది. ఇది ఇప్పటివరకు కంపెనీ విడుదల చేసిన వాటిల్లో అత్యంత వేగవంతమైనకిండ్లే కాగా, ఇప్పటివరకు 0అత్యుత్తమ పనితీరు కనబరిచిన, సన్నని కిండ్లే పేపర్వైట్. ఇది ఏ పేపర్వైట్లోనూ లేనంతగా 7 అంగుళాల పెద్ద డిస్ప్లేను, తేలికైన డిజైన్, ఒకే ఛార్జ్తో 12 వారాల వరకు బ్యాటరీ లైఫ్ను కలిగి ఉంటుంది.

వినియోగదారులు www.amazon.in/all-new-kindle-paperwhiteలో ₹16,999 ధరకు బ్లాక్ కలర్లో సరికొత్త కిండ్లే పేపర్వైట్ను కొనుగోలు చేసుకోవచ్చు.

కిండ్లే పేపర్వైట్ పలు సంవత్సరాలుగా పాఠకులకు ప్రధానమైన ఎంపికగా ఉంది. మా వినియోగదారులకు విలువైన అప్గ్రేడ్ చేసిన ఫీచర్లతో సరికొత్త కిండ్లే పేపర్వైట్ను అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉంది. ఇది 25% వేగవంతమైన పేజీ టర్న్లతో వేగవంతమైన పనితీరును, వినియోగదారులు చదువుతున్నప్పుడు ఎప్పుడూ జాప్యం లేకుండా చేస్తుంది. దీని అతిపెద్ద డిస్ప్లే అదనపు పఠన సౌకర్యాన్ని అందిస్తుంది. దీని తేలికైన డిజైన్ ప్రయాణంలో తీసుకెళ్లడానికి, చదవడానికి సౌకర్యంగా ఉంటుంది" అని అమెజాన్ డివైసెస్ ఇండియా డైరెక్టర్ మరియు కంట్రీ మేనేజర్ దిలీప్ ఆర్.ఎస్. అన్నారు. "ఈ తాజా కిండిల్తో అమెజాన్లో అందుబాటులో ఉన్న భారతీయ, అంతర్జాతీయ టైటిళ్ల విస్తారమైన ఎంపిక నుంచి కథనాలను అన్లాక్ చేసేందుకు మా వినియోగదారుల నుంచి మేము వేచి చూస్తున్నాము" అని తెలిపారు.

## దక్షిణాదికి విస్తరించిన ఆల్ట్ డాట్ ఎఫ్ కోవర్కింగ్

హైదరాబాద్ : ఢిల్లీ ఎన్ సిఆర్ లో తమ కార్యకలాపాలను నిర్వహిస్తోన్న, భారతదేశంలోని చిన్న మరియు సూక్ష్మ వ్యాపారాల కోసం అత్యంత వైవిధ్యమైన వర్క్స్పేస్ ప్రొవైడర్లలో ఒకటిగా గుర్తింపు పొందిన %ఖశ్రీ.ట% కోవర్కింగ్, తమ విస్తరణ ప్రణాళికలో భాగంగా హైదరాబాద్లోని నానక్రామ్గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్లో తమ మొదటి కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించింది. 2025 చివరి నాటికి హైదరాబాద్లోని హైటెక్ సిటీలో మరో కేంద్రం ప్రారంభించటంతో సహా మరో మూడు కేంద్రాలను ప్రారంభించాలనే ప్రణాళికలను సైతం ఆల్ట్ డాట్ ఎఫ్ కోవర్కింగ్ రూపొందించింది.

"సౌకర్యవంతమైన పని ప్రాంగణాల పరంగా అత్యున్నత మార్కెట్ లలో హైదరాబాద్ ఒకటి. జాతీయ స్థాయిలో మా కార్యకలాపాలను విస్తరించాలనే లక్ష్యం కు ఒక అడుగు దగ్గరగా హైదరాబాద్లో మా కార్యకలాపాల ప్రారంభించటం తీసుకువస్తుంది" అని %ఖశ్రీ.ట% కోవర్కింగ్ సహ వ్యవస్థాపకుడు యోగేష్ అరోరా అన్నారు. "ఈ కేంద్రం కేవలం వర్క్స్పేస్ కాదు. విస్తరణ గురించి తీవ్రంగా ఆలోచించే వ్యవస్థాపకులకు ఒక పునాది" అని అన్నారు.




## టెమెరారియో నుంచి 920 సి వి ఎలెక్ట్రిఫైయింగ్

ఆటోమొబిలి లాంబోర్గిని ఇండియా లో దాని లాంచ్ తో ఒక కొత్త మైలురాయి ని సృష్టించింది. విప్లవాత్మకమైన ట్విన్ టర్బో వి 8 హైబ్రిడ్ పవర్ ట్రైన్ తో ఉండడం వల్ల టెమెరారియో 920 సి వి ని డెలివర్ చేస్తుంది మరియు అది 10,000 ఆర్పిఎం కలిగిన మొదటి ఉత్పత్తి సూపర్ స్పోర్ట్స్ కార్. దాని పని తీరు చాలా బాగుంటుంది మరియు అది గంటకి 343 కిలోమీటర్ల తో అత్యధిక వేగాన్ని అందిస్తుంది మరియు అది కేవలం 2.7 సెకండ్స్ లో గంటకి 100 కిలోమీటర్ల వేగాన్ని అందిస్తుంది. అది లాంబర్గిన్నీ యొక్క అత్యధిక పనితీరు ఉన్న ఎలెక్ట్రిఫైడ్ వెహికల్( హెచ్ పి ఈ వి) రేంజ్ లో రెండవ మోడల్ గా ఇండియన్ మార్కెట్ లోకి అడుగుపెట్టింది. రెండు ప్లగ్ ఇన్ హైబ్రిడ్ వర్షన్స్ లో ఈ లాంచ్ లను అనుసరిస్తూ వి 12 హెచ్ పి ఈ వి, రెవుఎల్టో మరియు మొదటి ప్లగ్ ఇన్ హైబ్రిడ్




సూపర్ ఎస్ యు వి, ఊరుస్ ఎస్ ఈ సంత్ అగట బోలోగ్నెస్ హైబ్రిడ్ బదిలీ లో డెరెజియోనీ కోర్ టారి ఆలోచన తో పూర్తి చేసారు.

"ఆసియా పసిఫిక్ ప్రాంతం లో ఇండియా లాంబర్గిన్నీ యొక్క ముఖ్య మార్కెట్ గా నిలిచింది మరియు మేము వినియోగదారుల చొరవ మరియు మద్దతు కి కృతజ్ఞులు గా ఉంటాము. అది మమ్మల్ని 2024 సంవత్సరం లో అత్యధిక రికార్డ్ అమ్మకాలను అందించింది. టెమెరారియో ఎక్కడా చూడని టెక్నాలజీ తో పాటు కొత్త ట్విన్ టర్బో వి 8 ఇంజన్ ని, సాంటా అగటా బోలోగ్నీస్ యొక్క నిర్మాణాన్ని మరియు డిజైన్ ని అందిస్తుంది. అద్భుతమైన 10,000 ఆర్పిఎం ని చేరుకోవడం ద్వారా అది మూడు ఎలెక్ట్రిక్ మోటార్స్ ని కలిగి ఉంటుంది. అది పనితీరు ని తిరిగి రాస్తుంది మరియు అది మెరుగైన డ్రైవింగ్ డైనమిక్స్ ని మరియు అత్యధిక సౌకర్యాన్ని అందిస్తుంది. అది మన భారత వినియోగదారులని ప్రభావితం చేస్తుంది మరియు మార్కెట్ లో విజయాన్ని కొనసాగిస్తుంది అనే ఆత్మ స్థైర్యం తో మేము ఉన్నాము."అని ఆసియా పసిఫిక్ యొక్క ఆటోమొబిలి లాంబర్గిన్నీ యొక్క స్థానిక డైరెక్టర్ ఫ్రాన్సెస్కో స్కార్డయోని అన్నారు.

## విద్యుత్ వాహనాలతో భారత దేశం ముందుకు

భారత్లో విద్యుత్ వాహనాల (ఈవీ) వాడకం వేగంగా పెరుగుతోంది. సాంప్రదాయ వాహనాలతో పోలిస్తే స్పష్టమైన ఖర్చుప్రయోజనాలు కారణంగా ఇది కొనసాగుతోంది. మెదటిసారిగా విద్యుత్తు వాహనాలు కొనుగోలు చేసినప్పుడు ఖర్చు కొద్దిగా ఎక్కువగా అనిపించినప్పటికీ... దీర్ఘకాలిక లాభాలను దృష్టిలో ఉంచుకుంటే, విద్యుత్వాహనాలు వల్ల ప్రయాణ ఖర్చులు తక్కువగా ఉంటున్నాయి. దీనివల్ల ఇప్పుడు ఎక్కువగా ఈ వాహనాలు కొనుగోలు చేయడానికి సుముఖత వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గంలో టాటా. ఈవీ ప్రముఖ పాత్ర పోషిస్తూ, విద్యుత్వాహనాలు మరియు సంప్రాదాయ వాహనాల మధ్య ధర సమతుల్యతనుతీసుకురావడంలో ముందంజలో ఉంది. తక్కువ ఖర్చుతో కూడిన వాహన నిర్వహణ, విద్యుత్ వాహనాలు భవిష్యత్తు ప్రయాణ మాధ్యమాలుగా మారి, కార్ల యాజమాన్య



ఆర్థిక అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నారు.

వాహన్ డేటా ప్రకారం, విద్యుత్ ప్రయాణికుల వాహన విభాగంగణనీయమైన వృద్ధిని నమోదు చేసింది. 2024 క్యాలెండర్ సంవత్సరంలో89,000 యూనిట్లకుపైగా రిటైల్ విక్రయాలు జరిగాయి. ఇది గత సంవత్సరంకంటే 22% వృద్ధిని సూచిస్తోంది. విద్యుత్ వాహన మార్కెట్ మొత్తం 19 లక్షలయూనిట్ల విక్రయాలను నమోదు చేసి, 27% వృద్ధిని సాధించింది. ఆర్థికప్రయోజనాలతో పాటు, తయారీదారులు మరియు ప్రభుత్వ పథకాల మద్దతుపెరగడం వల్ల కూడా వినియోగదారుల ఆసక్తి గణనీయంగా పెరిగింది.హో

**విద్యుత్ వాహనాల ఆర్థిక ఆధిక్యం**

విద్యుత్ వాహన యాజమాన్యానికి సంబంధించిన ఖర్చులను సమగ్రమైనదృష్టితో పరిశీలిస్తే, అనేక మార్గాలలో గణనీయమైన పొదుపులు కనిపిస్తాయి. బ్యాటరీ ధరలు క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో, నెక్సాన్.ఈవీ వంటి మోడళ్ళమొత్తం కొనుగోలు ఖర్చు మరింత పోటీగా మారుతోంది. పెట్రోల్, డీజిల్, హైబ్రిడ్, మరియు సిఎన్జి వాహనాలతో పోల్చితే నెక్సాన్.ఈవీ చాలాఅనుకూలంగా ఉంది. తద్వారా విద్యుత్ వాహనాలు మరింత విస్తృతవినియోగదారులకు అందుబాటులోకి వస్తున్నాయి.

## సామ్సంగ్ 'సాల్వ్ ఫర్ టుమారో 2025' పోటీ

గురుగ్రామ్ : భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్సంగ్ తన సామ్సంగ్ 'సాల్వ్ ఫర్ టుమారో' కార్యక్రమం నాల్గవ ఎడిషన్ను ఆవిష్కరించింది. ఇది సాంకే తికతను ఉపయోగించుకోవడం ద్వారా సమాజంలోని కొన్ని ముఖ్యమైన సవాళ్లను పరిష్కరించడానికి విద్యార్థులను వినూత్న పరిష్కారాలను రూపొందించడానికి ప్రేరేపించడానికి రూపొందించబడిన దేశవ్యాప్త పోటీ. సామ్సంగ్ 'సాల్వ్ ఫర్ టుమారో 2025' మొదటి నాలుగు విజేత జట్లకు వారి ప్రాజెక్టుల ఇంక్యుబేషన్కు మద్దతు ఇవ్వడానికి రూ.1 కోటి అందిస్తుంది. అలాగే సామ్సంగ్ ఉన్నతాధికారులు, ఐఐటీ ఢిల్లీ అధ్యాపకుల నుండి ఆచరణాత్మక నమూనా తయారీలో మద్దతు, ఇన్వెస్టర్ల సంబం ధాలు, నిపుణుల మార్గదర్శకత్వం లభిస్తాయి. ఈ విధమైన గుర్తింపు అనేది పోటీలో రాణించడమే కాకుండా సమస్యలను అధిగమించే పరిష్కారాలను పెంపొందించడం ప్రాముఖ్యతను చాటిచెబుతుంది. అంతిమంగా భారతదేశం అంతటా కమ్యూనిటీలను రూపొం దించడంలో కీలక పాత్ర పోషించే ఉన్నత స్థాయి, సుస్థిర వెంచర్లుగా అభివృద్ధి చెందుతుంది. ఆరు నెలల పాటు కొనసాగే ఈ కార్యక్రమం, 14-22 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులను వ్యక్తులు లేదా సమూహాలుగా వారి సాంకేతిక ఆలోచనలను సమర్పించాల్సిందిగా ఆహ్వానిస్తోంది.




ఈ సంవత్సరం, పాల్గొనేవారు నాలుగు కీలక ఇతివృత్తాలలో పరిష్కారాలను రూపొందించాల్సి ఉంటుంది. సురక్షితమైన, తెలివైన, సమగ్ర భారత్ కోసం ఏఐబీ భారతదేశంలో ఆరోగ్యం, పరిశుభ్రత, శ్రేయస్సు యొక్క భవిష్యత్తుబీ విద్య, మెరుగైన భవిష్యత్తు కోసం క్రీడలు, సాంకేతికత ద్వారా సామాజిక మార్పుబీ సాంకేతికత ద్వారా పర్యావరణ సుస్థిరత్వం.

ఈ సందర్భంగా సామ్సంగ్ సౌత్వెస్ట్ ఆసియా ప్రెసిడెంట్, సీఈఓ జెబి పార్క్ మాట్లాడుతూ, "సోల్వ్ ఫర్ టు మారోతో, భారతదేశంలోని ప్రతి మూలలోని యువ ఆవిష్కర్తలు పెద్ద కలలు కనేలా, వాస్తవ ప్రపంచ సవా ళ్లను ఎదుర్కోవడానికి, సాంకేతికత ద్వారా తెలివైన, మరింత సమ్మిళిత భవిష్యత్తును రూపొందించడానికి మేం స్ఫూర్తినిస్తున్నాం. ఈ సంవత్సరం, సాల్వ్ ఫర్ టుమారో మరింత పెద్దదిగా, మరింత సమ్మిళితంగా ఉండబోతోంది. మేం మరిన్ని నగరాలను చేరుకుంటున్నాం, మరిన్ని పాఠశాలలు, కళాశాలల నుండి విద్యా ర్థులను ఇందులో భాగస్వాములుగా చేస్తున్నాం. డిజైన్ ఆలోచన సూత్రాలను వర్తింపజేస్తూ వారు ఆవిష్క రణలు చేయడానికి మార్గాలను సృష్టిస్తున్నాం. సాల్వ్ ఫర్ టుమారో భారత ప్రభుత్వం మార్గదర్శక చడిజిటల్ ఇండియా చొరవ పట్ల మా అచంచలమైన నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది. ఇది మన యువత భవి ష్యత్తు రూపకర్తలుగా మారడానికి శక్తినిస్తుంది" అని అన్నారు.

"ఐఐటీ ఢిల్లీ యువతలో ఆవిష్కరణ, వ్యవస్థాపకత, వాస్తవ ప్రపంచ సమస్య పరిష్కారాన్ని పెంపొందించడం పట్ల ఉత్సాహంగా ఉంది. సామ్సంగ్ సాల్వ్ ఫర్ టుమారోతో మేం కలసి పని చేయడం యువత తమ ఆలోచనలను సమాజాన్ని ప్రభావితం చేసే ఉత్పత్తులుగా మార్చడంలో సహాయపడటానికి మార్గదర్శకత్వం, పరిశోధన మౌలిక సదుపాయాలు, సాంకేతిక మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది. సామాజికంగా స్పృహతో కూడిన ఆవిష్కరణలను ప్రారంభించి, వికసిత్ భారత్కు దోహదపడే ఈ కార్యక్రమంలో భాగం కావడం మాకు సంతోషంగా ఉంది" అని ఐఐటీ ఢిల్లీ డైరెక్టర్ ప్రొఫెసర్ రంగన్ బెనర్జీ అన్నారు.

## కె ఫిన్ టెక్నాలజీస్ కొత్త తరం కెవైసి సొల్యూషన్

ముంబై : ప్రపంచ పెట్టుబడిదారులు మరియు జారీదారుల పరిష్కారాల యొక్క ప్రముఖ ప్రొవైడర్ అయినకె ఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ ("కె ఫిన్ టెక్నాలజీస్") దాని పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ అయిన కె ఫిన్సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా పనిచేసే ప్రత్యేక కెవైసి రిజిస్ట్రేషన్ ఏజెన్సీ అయిన కె ఫిన్ క్రా ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ కొత్త సంస్థ భారతదేశం యొక్క వేగంగా విస్తరిస్తున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో పెరుగుతున్న కస్టమర్ ఆన్బోర్డింగ్ సంక్లిష్టతను పరిష్కరించడానికి రూపొందించబడిన న్యూ-జెన్ కెవైసి రిజిస్ట్రేషన్ ఏజెన్సీ (క్రా )గా పనిచేస్తుంది. డిజిటల్ లావాదేవీలు పెరుగుతూనే ఉన్న ఈ యుగంలో, పెట్టుబడిదారులు మరియు ఆర్థిక సంస్థలు అభివృద్ధి చెందుతున్న నియంత్రణ చట్రాలు మరియు విచ్ఛిన్నమైన గుర్తింపు ధృవీకరణ వ్యవస్థల నుండి పెరుగుతున్న సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. %ఖఫీ×చీ ఖ=ూ% భద్రతను పెంచే, ధృవీకరణను వేగవంతం చేసే మరియు తుది వినియోగదారులకు మొత్తం అనుభవాన్ని మెరుగుపరిచే ఏకీకృత, బ్లాక్చెయిన్-ఆధారిత ప్లాట్ఫామ్ను అందించడం ద్వారా ఈ సవాళ్లను పరిష్కరిస్తుంది.

కె ఫిన్ టెక్ సిఈఓమరియు కె ఫిన్సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ శ్రీకాంత్ నాదెళ్ల మాట్లాడుతూ, "కె ఫిన్ టెక్ లో, సాంకేతిక పరివర్తన ద్వారా మూలధన మార్కెట్ల భవిష్యత్తును రూపొందించడంలో మేము గర్విస్తున్నాము. మ్యూచువల్ ఫండ్స్, ఏఐఎఫ్ లు, పిఎంఎస్ మరియు ఈక్విటీ మరియు బాండ్ మార్కెట్లలో అనేక పరిశ్రమ-మొదటి పరిష్కారాలకు మార్గదర్శకత్వం వహించిన మేము, బ ఒక కీలకమైన అవకాశాన్ని గుర్తించాము. కె ఫిన్ క్రా సమ్మతిని వ్యూహాత్మక ఎనేబుల్గా మార్చడంలో మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. గత సంవత్సరం మొదటి గెంటెక్ అవార్డు గెలుచుకోవడం వలన మేము సాంకేతికంగా అభివృద్ధి చెందిన %ఛ్జ% పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి ప్రేరణ పొందాము, అంతేకాకుండా పెట్టుబడిదారులు, మధ్యవర్తులు మరియు ఆస్తి నిర్వాహకులకు వ్యాపారం చేసే సౌలభ్యాన్ని పెంచడంపై దృష్టి సారించాము. మా కెవైసి ఆఫర్లు భద్రత, అమలు వేగం, కార్యా చరణ సరళత మరియు ఇంజనీరింగ్ ప్రమాణాల పరంగా విప్లవాత్మకమైనవి, ఇవి పరిశ్రమ అంతటా ఖర్చు ఆప్టిమైజేషన్ను సాధ్యం చేస్తాయి. ఈ మైలురాయి పట్ల మేము సంతోషిస్తున్నాము మరియు ఆర్థిక పర్యావరణ వ్యవస్థలోని అన్ని వాటాదారులకు అర్థవంతమైన విలువను అందించడానికి కట్టుబడి ఉన్నాము." అని అన్నారు.

## సెన్హైజర్ ప్రీమియం ఆడియో గేర్పై డిస్కౌంట్ సేల్




ఆడియో ఆవిష్కరణలో ప్రపంచ అగ్రగామి అయిన సెన్హైజర్, అమెజాన్ సమ్మర్ సేల్ 2025 సందర్భంగా సాటిలేని డీల్లతో ఆకట్టుకుంటుంది. మే 1 నుండి, కస్టమర్లు హెడ్ఫోన్లు, మైక్రోఫోన్లు మరియు మరిన్నింటితో సహా సెన్హైజర్ యొక్క టాప్-రేటెడ్ ఉత్పత్తులపై 58% వరకు భారీ పొదుపులను పొందవచ్చు. దీనితో పాటుగా 24 నెలల వరకు నో కాస్ట్ ఈఎంఐని పొందవచ్చు. ఎంపిక చేసిన బ్యాంక్ కార్డ్ ఆఫర్లతో అదనపు పొదుపులను ఆస్వాదించవచ్చు. ప్రొఫైల్ స్ట్రీమింగ్ సెట్ (బూమ్ ఆర్మ్తో) యుఎస్బి మైక్రోఫోన్, ఈ -945 మైక్రోఫోన్, హెచ్ డి -25 ప్లస్ హెడ్ఫోన్లు, మొమెంటమ్ 4 (కాపర్) హెడ్ఫోన్లు, యాక్సెంటం ప్లస్ హెడ్ఫోన్లు మరియు మొమెంటమ్ ట్రూ వైర్లెస్ 4 వంటి ఉత్పత్తులను అద్భుతమైన ధరలకు సొంతం చేసుకోవచ్చు

## భారతీయ భాషలలో డ్యుయోలింగో



ప్రపంచంలోని ప్రముఖ మొబైల్ లెర్నింగ్ ప్లాట్ఫామ్ అయిన డ్యుయోలింగో, భారతీయులను ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లడానికి స్థానికంగా ముందుకు సాగుతోంది. ఇప్పటివరకు జరిగిన తన అతిపెద్ద కంటెంట్ విస్తరణలో భాగంగా, డ్యుయోలింగో భారతీయ అభ్యాసకుల కోసం 28 కొత్త కోర్సులను ప్రారంభించింది. దీని ద్వారా స్పానిష్, ఫ్రెంచ్, కొరియన్, జపనీస్, జర్మన్ వంటి ప్రపంచ భాషలను నేరుగా హిందీ, బెంగాలీ, తమిళం, తెలుగు భాషలలో నేర్చుకునే అవకాశం మొదటిసారిగా లభించింది. భారతదేశం అంతటా లక్షలాది మందికి యాక్సెస్ను అందించేలా రూపొందించబడిన ఈ విస్తరణ, అడ్డంకులను ఛేదించి, ప్రపంచ సంస్కృతిని అన్వేషించడానికి, కెరీర్ నైపుణ్యాలను పెంచుకోడానికి లేదా సరదాగా నేర్చుకోడానికి ఆసక్తి ఉన్నవారికి విద్య, అవకాశాలకు కొత్త ద్వారాలను తెరుస్తోంది. డ్యుయోలింగో సిగ్నేచర్ గేమిఫైడ్ మోడల్పై నిర్మించిన ప్రతి కొత్త కోర్సుతో, ఈ ప్రయోగం భారతదేశంలోని యువత, డిజిటల్-ఫస్ట్ జనాభాకు కొత్త భాషలను నేర్చుకోవడం ఆనందంగా, సంబంధితంగా, సమ్మిళితంగా ఉండేలా చూసుకోవడానికి ఉల్లాసభరితమైన క్యారెక్టర్స్ మరియు ఆఫ్లైన్ యాక్సెస్తో బైట్ సైజ్డ్ పాఠాలను మిళితం చేస్తోంది.

"మా ఇండిక్ లాంగ్వేజ్ కోర్సులు ప్రారంభించినప్పటి నుండి, మెట్రోయేతర నగరాల నుండి వారి మాతృభాషలను - ముఖ్యంగా హిందీ, తమిళం, తెలుగు, బెంగాలీ - ఉపయోగించి ఇంగ్లీష్ నేర్చుకోవడం క్రమంగా పెరుగుతోంది" అని డ్యుయోలింగో ఇండియా రీజనల్ మార్కెటింగ్ డైరెక్టర్ కరణ్దీప్ సింగ్ కపానీ అన్నారు. "మాతృభాషలో నేర్చుకోవడం ప్రారంభమైనప్పుడు భాషా అభ్యాసం ఉత్తమంగా పనిచేస్తుందని ఈ ధోరణి మనకు చూపిస్తుంది. ఈ విస్తరణతో ఈ దృక్పథాన్ని పెంపొందించుకుంటూ, ప్రపంచ భాషల పట్ల భారతదేశం యొక్క పెరుగుతున్న అభిరుచిని తీర్చడమే కాకుండా, సరళంగా, సౌకర్యవంతంగా, వారికి ఇప్పటికే తెలిసిన భారతీయ భాషలలో భారత్ నుండి లక్షలాది మంది నమ్మకంగా ప్రపంచ వేదికపైకి అడుగుపెట్టి ప్రపంచాన్ని అన్వేషించే అవకాశాన్ని కూడా అందిస్తున్నాం" అని అన్నారు.

## అమెజాన్ లో జీరో రెఫరల్ ఫీజులు



హైదరాబాద్ : దేశవ్యాప్తంగా అమెజాన్ లో అమ్మకాలు చేస్తున్న లక్షలాది మంది చిన్న వ్యాపారాలకు మద్దతుగా అమెజాన్ ఇండియా ఇటీవల రిఫరల్ ఫీజులలో అత్యధిక తగ్గింపును ప్రకటించింది. ఏప్రిల్ 7, 2025 నుండి, కంపెనీ రూ. 300 కంటే తక్కువ ధర కలిగి ఉన్న 1.2 కోట్లకు పైగా ఉత్పత్తులపై జీరో రెఫరల్ ఫీజులను పరిచయం చేసింది. అమ్మిన ప్రతి ఉత్పత్తికి, రిఫెరల్ ఫీజు వర్తిస్తుంది, ఇది ఉత్పత్తి వర్గాన్ని బట్టి మారుతుంది మరియు ఉత్పత్తి యొక్క మొత్తం అమ్మకపు ధరలో నిర్దిష్ట శాతంగా ఇది లెక్కించబడుతుంది. ఇప్పుడు సున్నా రిఫెరల్ ఫీజులు 135 కంటే ఎక్కువ ఉత్పత్తి విభాగాలకు వర్తిస్తాయి. ఈజీ షిప్ మరియు సెల్లర్ ఫ్లెక్స్ వంటి ఎక్స్టర్నల్ ఫుల్ఫిల్మెంట్ ఛానెల్లను ఉపయోగించే విక్రేతల కోసం సరళీకృత ఫ్లాట్ రేట్ను కూడా అమెజాన్ తీసుకువచ్చింది, జాతీయ షిప్పింగ్ రేట్లు ఇప్పుడు రూ. 65 నుండి ప్రారంభమవుతాయి. గతంలో ఇది రూ. 77 గా ఉండేది.

అదనంగా, కంపెనీ 1 కిలో కంటే తక్కువ బరువున్న తేలికైన వస్తువులకు బరువు నిర్వహణ రుసుములను రూ. 17 వరకు తగ్గించింది, దీని వలన విక్రేతలు అమెజాన్ కి చెల్లించే మొత్తం రుసుములు గణనీయంగా తగ్గాయి. ఒకేసారి ఒకటి కంటే ఎక్కువ ఉత్పత్తి యూనిట్లను షిప్పింగ్ చేసే విక్రేతలు రెండవ యూనిట్ అమ్మకపు రుసుములలో 90% వరకు ఆదాను చూడవచ్చు. ఈ మార్పులు విక్రేతలు విస్తృత శ్రేణి అవకాశాలను అందించటం తో పాటుగా మరింత సరసమైన ధరలకు తమ ఉత్పత్తులను అందించడానికి మరియు వారి వ్యాపారాన్ని పెంచుకోవడానికి వీలు కల్పిస్తాయి.

మొత్తంమీద అమెజాన్ లో తెలంగాణ నుండి అమ్మకాలు చేస్తున్న మొత్తం 50,000 మంది విక్రేతలలో, హైదరాబాద్ మరియు పొరుగు నగరాల్లోని హోమ్ %డ% కిచెన్,, ఫర్నిచర్, స్పోర్ట్స్, హోమ్ ఇంప్రూవ్మెంట్ తదితర విభాగాలలో రూ. 300 కంటే తక్కువ ధరకు ఉత్పత్తులను అమ్ముతున్న వేలాది మంది విక్రేతలు ఇప్పటికే ప్రయోజనాలను పొందుతున్నారు.

అమెజాన్ ఇండియా డైరెక్టర్ సేల్స్ గౌరవ్ భట్నాగర్ మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విక్రేతల నుండి మా ఫీజు తగ్గింపు కార్యక్రమంకు అద్భుతమైన స్పందన రావడం పట్ల మేము సంతోషిస్తున్నాము. కోట్లాది ఉత్పత్తులపై రిఫెరల్ ఫీజులను తొలగించడం మరియు బరువు నిర్వహణ రుసుమును తగ్గించడం ద్వారా, అమెజాన్ లో విక్రేతలు వృద్ధి చెందడాన్ని మేము మరింత లాభదాయకంగా మారుస్తున్నాము. ఈ కార్యక్రమం విక్రేతలు విస్తృత శ్రేణి ఎంపిక అవకాశాలు మరియు మరింత సరసమైన ధరలను, ముఖ్యంగా రోజువారీ తక్కువ-విలువ వస్తువులపై అందించడానికి అనుమతిస్తుంది" అని అన్నారు.

# 'రాజధాని అమరావతి పనులు రీస్టార్ట్

**ప్రధాని మోదీ చేతుల మీదుగా 2.0 ఆవిష్కృతం'**

**మొత్తం 18 ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు'**

అమరావతిః 'రాష్ట్ర చరిత్రలో మరో మహోన్నత ఘట్టం ఆవిష్కృతమైంది. ఆంధ్రుల ఆశలకు, ఆకాంక్షలకు కేంద్రమైన రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ పునః ప్రారంభ సభలో హైకోర్టు, అసెంబ్లీ భవనం, సచివాలయ, హెచ్ఓడి టవర్ల నిర్మాణానికి, మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. రూ.49,040 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేసి పైలాన్ ఆవిష్కరించారు. మొత్తం 57,962 కోట్లు విలువ గల 94 అభివృద్ధి పనులకు ప్రధాని శంకుస్థాపనలు చేసి జాతికి అంకితం ఇచ్చారు. అమరావతిలో రూ.49,040 కోట్లతో 74 ప్రాజెక్టు పనులకు అదనంగా రూ.5028 కోట్లతో చేపట్టే తొమ్మిది ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రూ.3680 కోట్లతో నిర్మాణం పూర్తైన 8 జాతీయ రహదారుల ప్రారంభించారు. మరో రూ.254 కోట్లతో నిర్మించిన మూడు రైల్వే ప్రాజెక్టులు జాతికి అంకితమిచ్చారు. రాజధానిలో కొత్తగా అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు భవనాలు, న్యాయమూర్తుల నివాస సముదాయ భవనాల నిర్మాణం చేపట్టనున్నారు. విశాఖలో పీఎం ఏక్తా మాల్ ను ప్రధాని ప్రారంభోత్సవం చేశారు.

**'ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టుల వివరాలు :'**

రూ.1459 కోట్లతో నాగాయలంకలో క్షిపణి ప్రయోగ కేంద్రం

రూ.100 కోట్లతో విశాఖలో డీపీఐఐటీ చేపట్టే యూనిటీమాల్కు

రూ.293 కోట్లతో గుంతకల్– వెస్ట్–మల్లప్ప గేట్ ఆర్యూబీ నిర్మాణం

3,716 కోట్లతో ఆరు జాతీయ రహదారుల ప్రాజెక్టులు



# 'ఇక చాలా మందికి నిద్ర పట్టదు'

- విమానాశ్రయంలో ప్రధానిని ఆహ్వానించిన శశిథరూర్
- తనతో శశిథరూర్ ని చూపిన కాంగ్రెస్ కాగ్రెస్ పరిస్థితి ఏంటోనని మోడీ.. వ్యాఖ్యలు
- ₹8,800 కోట్ల వ్యయంతో ఓడరేవు అభివృద్ధి చేశామన్న గర్వం నాకుంది
- విదేశీ ఓడరేవులలో నిర్వహించబడుతున్నాయని, దీనివల్ల దేశానికి గణనీయమైన ఆదాయ నష్టం
- ఓ వైపు ప్రకృతి అందాలు , మరోవైపు ఉద్యోగావకాశాల కల్పన జరుగుతుంది
- ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన కేంద్రంగా భారత నౌకా కేంద్రాలు
- విజింజం ఓడరేవు ప్రారంభించి జాతికి అంకితం చేసిన ప్రధాని మోడీ



తిరువనంతపురం : ప్రధానమంత్రి నరేంద్రమోడీ కేరళలో శుక్రవారం ఇండియా బ్లాక్ని ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు.వేదికపై ఇద్దరు ప్రతిపక్ష నాయకులు ఉండగానే, ఇండీ కూటమిపై విమర్శలు ఎక్కుపెట్టారు. తిరువనంతపురంలో విజింజం అంతర్జాతీయ ఓడరేవు ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ ప్రాజెక్టుని అదానీ గ్రూప్ చేపట్టింది. తరుచుగా, ఇండీ కూటమి నేతలు అదానీని టార్గెట్ చేస్తూ విమర్శిస్తుంటారు. అయితే, అలాంటి ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి కేరళ సీఎం పినరయి విజయన్తో పాటు కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కూడా హాజరయ్యారు.

కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తన పక్కన నిలబడడంతో కొంత మందికి నిద్ర పట్టదని హస్తం పార్టీపై ప్రధాని మోడీ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కేరళలో విజింజం అంతర్జాతీయ ఓడరేవును మోడీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరువనంతపురం కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ హాజరయ్యారు. బహిరంగ సభలో మోడీ మాట్లాడుతూ.. శశిథరూర్ సభా వేదికపైన కూర్చున్నారు. ఈ కార్యక్రమం చూసిన కొంత మందికి నిద్రకు భంగం కలిగిస్తుందని కాంగ్రెస్ను ఉద్దేశించి మోడీ ఎద్దేవా చేశారు.

గురువారం రాత్రి కేరళ చేరుకున్న ప్రధాని మోడీని శశిథరూర్ స్వయంగా వెళ్లి స్వాగతించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. 'ఢిల్లీ ఎయిర్పోర్టులో విమానాల ఆలస్యం ఉన్నప్పటికీ.. సమయానికి తిరువనంతపురం చేరుకోగలిగా. నా నియోజకవర్గానికి వచ్చిన మోడీని సాదరంగా స్వాగతించా" అని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

గత కొద్ది రోజులుగా శశిథరూర్ సొంత పార్టీపైనే విమర్శలు గుప్పిస్తున్నారు. అంతేకాకుండా బీజేపీ పెద్దలతో కలిసి తిరుగుతున్నారు. తన అవసరం లేకపోతే చెప్పాలని కాంగ్రెస్ హైకమాండ్ను శశిథరూర్ ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో ఆయన కాషాయ గూటికి చేరుతున్నట్లు ఊహాగానాలు వినిపించాయి. తాజాగా మోడీతో కలిసి ఉండడంతో శశిథరూర్ వార్త హల్చల్ చేస్తోంది.

తిరువనంతపురం సమీపంలో రూ.8,900 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన విజింజం ఇంటర్నేషనల్ డీప్వాటర్ మల్టీపర్పస్ సీపోర్టును మోడీ ప్రారంభించి జాతికి అంకితం చేశారు. భగవాన్ ఆదిశంకరాచార్య జయంతి శుభ సందర్భంగా సభికులను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధానమంత్రి, మూడు సంవత్సరాల క్రితం సెప్టెంబర్లో ఆదిశంకరాచార్యుల గౌరవనీయ జన్మస్థలాన్ని సందర్శించే భాగ్యం తనకు లభించిందని తన పార్లమెంటరీ నియోజకవర్గమైన కాశీలోని విశ్వనాథ్ ధామ్ కాంప్లెక్స్లో ఆది శంకరాచార్యులవారి భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సంస్థాపన ఆది శంకరాచార్యుల అపారమైన ఆధ్యాత్మిక జ్ఞానం మరియు బోధనలకు నివాళిగా నిలుస్తుందని ఆయన నొక్కి చెప్పారు. ఉత్తరాఖండ్లోని పవిత్రమైన కేదార్నాథ్ ధామ్లో ఆదిశంకరాచార్యుల దివ్య విగ్రహాన్ని ఆవిష్కరించే గౌరవం కూడా తనకు లభించిందని ఆయన నొక్కి చెప్పారు. కేదార్నాథ్ ఆలయ ద్వారాలు భక్తుల కోసం తెరవబడిన ఈ రోజు మరో ప్రత్యేక సందర్భమని ప్రధానమంత్రి పేర్కొన్నారు. కేరళకు చెందిన ఆదిశంకరాచార్య దేశంలోని వివిధ మూలల్లో మఠాలను స్థాపించి, జాతి చైతన్యాన్ని మేల్కొల్పారని ప్రధానమంత్రి మోదీ నొక్కిచెప్పారు. తన ప్రయత్నాలు ఐక్యమైన మరియు ఆధ్యాత్మికంగా జ్ఞానోదయం కలిగిన భారతదేశానికి పునాది వేశాయని ఆయన నొక్కి చెప్పారు.

ఒకవైపున నిలిచి, అపార అవకాశాలతో కూడిన విశాలమైన సముద్రాన్ని, మరోవైపున ప్రకృతి యొక్క ఉత్కంఠభరితమైన సౌందర్యాన్ని, వైభవాన్ని పెంచుతున్నారని ప్రముఖంగా ప్రస్తావించారు. వీటన్నింటి మధ్య, విజింజం డీప్–వాటర్ సీ పోర్ట్ ఇప్పుడు నవయుగ అభివృద్ధికి చిహ్నంగా ఉద్భవించిందని ఆయన నొక్కి చెప్పారు. ఈ అద్భుతమైన విజయంపై ఆయన కేరళ ప్రజలకు మరియు యావత్ దేశానికి తన అభినందనలు తెలిపారు.

విజింజం డీప్–వాటర్ సీ పోర్ట్ను ₹8,800 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేశామని నొక్కి చెబుతూ, ఈ ట్రాన్స్షిప్మెంట్ హబ్ సామర్థ్యం రాబోయే సంవత్సరాల్లో మూడు రెట్లు పెరుగుతుందని, దీనివల్ల ప్రపంచంలోని అతిపెద్ద కార్గో షిప్లలో కొన్ని సజావుగా రాకపోకలు సాగుతాయని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. భారతదేశంలో 75% ట్రాన్స్షిప్మెంట్ కార్యకలాపాలు గతంలో విదేశీ ఓడరేవులలో నిర్వహించబడుతున్నాయని, దీనివల్ల దేశానికి గణనీయమైన ఆదాయ నష్టం జరిగిందని ఆయన ఎత్తి చూపారు. ఈ పరిస్థితి ఇప్పుడు మారబోతోందని నొక్కి చెబుతూ, భారతదేశ డబ్బు ఇప్పుడు భారతదేశానికి సేవ చేస్తుందని మరియు ఒకప్పుడు దేశం వెలుపల ప్రవహించిన నిధులు ఇప్పుడు కేరళ మరియు విజింజం ప్రజలకు కొత్త ఆర్థిక అవకాశాలను సృష్టిస్తాయని ఆయన నొక్కి చెప్పారు.

ఒకానొక సమయంలో భారతదేశం ప్రపంచ జిడిపిలో ప్రధాన వాటాను కలిగి ఉందని నొక్కి చెప్పారు. ఆ యుగంలో భారతదేశాన్ని ఇతర దేశాల నుండి భిన్నంగా నిలిపింది దాని సముద్ర సామర్థ్యం మరియు దాని ఓడరేవు నగరాల ఆర్థిక కార్యకలాపాలు అని ఆయన హైలైట్ చేశారు. ఈ సముద్ర బలం మరియు ఆర్థిక వృద్ధిలో కేరళ గణనీయమైన పాత్ర పోషించిందని ఆయన పేర్కొంటూ, సముద్ర వాణిజ్యంలో కేరళ చారిత్రక పాత్రను ఆయన హైలైట్ చేశారు, అరేబియా సముద్రం ద్వారా భారతదేశం బహుళ దేశాలతో వాణిజ్య సంబంధాలను కొనసాగించిందని ఆయన నొక్కి చెప్పారు. కేరళ నుండి ఓడలు వివిధ దేశాలకు వస్తువులను రవాణా చేసేవని, ఇది ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన కేంద్రంగా మారిందని ఆయన పేర్కొన్నారు. "నేడు, భారత ప్రభుత్వం ఈ ఆర్థిక శక్తి మార్గాన్ని మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉంది" మరియు " దేశ తీరప్రాంత రాష్ట్రాలు మరియు ఓడరేవు నగరాలు అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క వృద్ధికి కీలక కేంద్రాలుగా మారతాయి" అని చెప్పారు.

ఈ కార్యక్రమానికి తిరువనంతపురం ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హాజరయ్యారు. ముఖ్యమంత్రి పినరయి విజయన్, తదితర నేతలంతా పాల్గొన్నారు.






# పాక్‌పై ఆర్థిక దాడులకు భారత్..! ప్లాన్

**పహల్గామ్ దాడికి ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయం**

**ఈ సారి ఆర్థికంగా దాయాదిని దెబ్బకొట్టే అవకాశం..**



న్యూఢిల్లీ : పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది భారతీయులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదుల, దాని వెనక ఉన్న పాకిస్తాన్పై భారత్ తీవ్ర ఆగ్రహంతో ఉంది. ఉగ్రవాదులు, వారి వెనక ఉన్నవారు, మద్దతుదారులను భారత్ విడిచిపెట్టదని భారత ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. దీంతో, పాకిస్తాన్పై తీవ్ర చర్యలు ఉంటాయని అంతా భావిస్తున్నారు. ఇప్పటికే, భారత్ దౌత్యపరమైన చర్యల్ని మొదలుపెట్టింది. "సింధు జలాల ఒప్పందం" రద్దు చేయడంతో పాటు, పాకిస్థానీలకు వీసాలను రద్దు చేయడం, భారత గగనతలాన్ని పాక్ ఎయిర్లైనర్లకు మూసేసింది. ఇదిలా ఉంటే, ఇప్పుడు ఆర్థికపరమైన దాడికి భారత్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. రెండు ఆర్థిక దాడులను ప్లాన్ చేస్తోంది. పాకిస్తాన్ని తిరిగి ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ఫోర్స్ గ్రే లిస్టోకి తీసుకురావడానికి భారతదేశం చురుకుగా ప్రయత్నించే అవకాశం ఉందని వర్గాలు తెలిపాయి. రెండోది, ఉగ్రవాద సంబంధిత కార్యకలాపాలకు నిధుల దుర్వినియోగం చేస్తుందని ఆరోపిస్తూ, అంతర్జాతీయ ద్రవ్యనిధి( ఐఎంఎఫ్) పాకిస్తాన్కి ఇస్తామని ఒప్పుకున్న 7 బిలియన్ డాలర్లను ఇవ్వద్దని ఒత్తిడి చేసే అవకాశం ఉంది. మూడేళ్ల ఆర్థిక ప్యాకేజీకి సంబంధించి 202 జూలైలో ఒప్పందం ఖరారైంది.

జూన్ 2018లో పాకిస్తాన్ని గ్లోబల్ మనీలాండరింగ్, టెర్రర్ ఫైనాన్సింగ్ వాచ్డాగ్ 'గ్రే లిస్ట్'లో ఉంచింది. ఉగ్రవాద నిధుల్ని అరకట్టడానికి కట్టుబడి ఉన్నట్లు ప్రకటించిన తర్వాత పాకిస్తాన్ని అక్టోబర్ 2022లో జాబితా నుంచి తొలగించింది. బయటకు చూపించడానికి పాకిస్తాన్ తీవ్రవాద గ్రూపులతో సంబంధం ఉన్న వ్యక్తులకు జైలు శిక్ష, జరిమానా,ఆస్తుల్ని స్వాధీనం చేసుకుంది. ఒక వేళ ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ఫోర్స్ గ్రే లిస్ట్ హోదాను పునరుద్ధరిస్తే పాకిస్తాన్ ఆర్థికంగా మరింత దివాళా తీస్తుంది. దేశంలోకి విదేశీ పెట్టుబడులు, మూలధన ప్రవాహం తగ్గుతుంది.తదుపరి ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ఫోర్స్ ప్లీనరీ సమావేశాలకు ముందే భారత్ ప్రపంచ దేశాల మద్దతు కూడగట్టాలని అనుకుంటోంది. భారత్ రాబోయే వారల్లో కీలకమైన ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ఫోర్స్ సభ్య దేశాలతో చర్చలు జరపనుంది. 40 సభ్య దేశాలతో కూడిన ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ఫోర్స్ యొక్క నిర్ణయాధికార సంస్థ ఈ ప్లీనరీ. ఈ ప్లీనరీ సాధారణంగా సంవత్సరానికి మూడుసార్లు, ఫిబ్రవరి, జూన్ మరియు అక్టోబర్లలో సమావేశమవుతుంది. ఇటీవల, పహల్గామ్ దాడిలో 26 మందిని ముష్కరులు పొట్టనపెట్టుకున్నారు. ఈ దాడి వెనక పాకిస్తాన్ ఐఎస్ఐ, పాక్ ఆర్మీ ఉందని తేలింది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడ్డారు.

# పాక్ ప్రధాని యూట్యూబ్ ఛానల్ నిలిపివేత!



న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడితో భారత్–పాక్ సంబంధాల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఆ ఘటన తర్వాత భారత ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ యూట్యూబ్ ఛానల్ స్ట్రీమింగ్ను మనదేశంలో నిలిపివేసింది. జాతీయ భద్రతకు సంబంధించి భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ కంటెంట్ ప్రస్తుతం ఈ దేశంలో అందుబాటులో లేదని ఆ ఛానల్ క్లిక్ చేసిన వారికి ఒక సందేశం దర్శనమిస్తోంది.

ఈ ఉద్రిక్తతలు భగ్గుమంటోన్న వేళ.. పాకిస్థాన్ కేంద్రంగా నిర్వహిస్తున్న పలు యూట్యూబ్ ఛానళ్ల ప్రసారాలు, సామాజిక మాధ్యమ ఖాతాలను భారత్లో నిలిపివేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. పాక్ న్యూస్, ఎంటర్టైన్మెంట్ మీడియాకు చెందిన పలు ఛానళ్లపై వేటు పడింది. పాక్ మాజీ ఆటగాళ్లు షోయబ్ అక్తర్, బాసిత్ అలీ, షాహిద్ అఫ్రిది ఛానళు కూడా అందులో ఉన్నాయి. ఆ దేశ రక్షణ మంత్రి ఎక్స్ ఖాతాను బ్లాక్ చేసింది.

పాకిస్థాన్ క్రికెటర్స్ బాబర్ అజామ్, మహ్మద్ రిజ్వాన్, షహీన్ అఫ్రిదీ ఇన్స్టా ఖాతాలను తాజాగా సస్పెండ్ అయ్యాయి. పాకిస్థాన్ జావెలియన్ త్రోయర్, ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత అర్షద్ నదీమ్ ఇన్స్టాగ్రామ్ ఖాతాను ఇప్పటికే బ్లాక్ చేసిన సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రవాద దాడి తర్వాత చట్టపరమైన చర్యల్లో భాగంగా భారత్లో అతని ఖాతాను నిలిపివేశారు. "భారత్లో నదీమ్ ఖాతా అందుబాటులో లేదు. ఖాతాలోని సమాచారాన్ని నియంత్రించాలన్న చట్టపరమైన అభ్యర్థనను పాటిస్తున్నాం" అని భారత్లో నదీమ్ ఇన్స్టా ఖాతా తెరిచిన వాళ్లకు ఈ సందేశం కనిపిస్తోంది.

# అర్జెంటీనాలో 7.4 తీవ్రతతో భూకంపం

**సునామీ హెచ్చరికలు**




చిలీః అర్జెంటీనా, చిలీ తీర ప్రాంతంలో భారీ భూకంపం సంభవించింది. భూకంప తీవ్రత రిక్టరు స్కేలుపై 7.4గా నమోదైనట్లు అమెరికా జియోలాజికల్ సర్వే వెల్లడించింది. ఉషుయాకి దక్షిణంగా 219 కి.మీ దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు తెలిపింది. తీవ్ర భూకంపం అనంతరం రెండుసార్లు ప్రకంపనలు కూడా వచ్చినట్లు సమాచారం. ప్రస్తుతానికి ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదని తెలిసింది.

**సునామీ హెచ్చరికలు..**ఉతీవ్ర భూకంపం నేపథ్యంలో కొన్ని నిమిషాల్లో అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. చిలీలోని మాగెల్లాన్ తీరప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని అక్కడి జాతీయ విపత్తు నిర్వహణ విభాగం హెచ్చరించింది. అంటార్కిటిక్ భూభాగంలోని బీచ్లన్నీ ఖాళీ చేయాలని సూచించింది. తాజా పరిణామంపై చిలీ అధ్యక్షుడు గాబ్రియెల్ బొరిక్ స్పందించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అన్ని వనరులు అందుబాటులో ఉన్నాయన్నారు. తీర ప్రాంతాన్ని ఖాళీ చేయడంతోపాటు అధికారులు సిద్ధంగా ఉండటమే తమ తక్షణ కర్తవ్యమని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు

# గంగా ఎక్స్ ప్రె స్ వేపై యుద్ధ విమానాలు ల్యాండింగ్

న్యూఢిల్లీ : భారతదేశంలో మరో రోడ్ 'రన్ వే'ని ప్రారంభించారు. భారత వైమానిక దళం ఉత్తర్ ప్రదేశ్ షాజహాన్పూర్ జిల్లాలోని గంగా ఎక్స్ప్రెస్వే పై నిర్మించిన 3.5 కి.మీ పొడవైన ఎయిర్ స్ట్రిప్ని శుక్రవారం ప్రారంభించింది ఇది దేశ రక్షణను మరింత పెంచుతుంది. అధునాతన లైటింగ్, నావిగేషన్ వ్యవస్థలు ఏర్పాటు చేశారు. ఈ ఎయిర్ స్ట్రిప్పై యుద్ధ విమానాలు పగలు, రాత్రి ల్యాండింగ్ చేయవచ్చు. భారత్లో ఇలాంటి సదుపాయం ఉన్న ఎయిర్స్ట్రిప్లో ఇదే మొదటిది.

మీరట్–ప్రయాగ్ రాజ్లను కలిపే 594 కి.మీ పొడవైన గంగా హైవేపై జలాలాబాద్లో ఈ ఎయిర్ స్ట్రిప్ ఉంది. ఈ ఎయిర్ స్ట్రిప్ పనులు దాదాపుగా 85 శాతం పూర్తయ్యాయి. ఇప్పటికే, యూపీలోని ఆగ్రా–లక్నో, పూర్వాంచల్, బుందేల ండ్ ఎక్స్ప్రెస్వేలపై ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఫైటర్ జెట్స్ దిగేందుకు అనువుగా రన్వేలు రూపొందించారు. గంగా ఎక్స్ప్రెస్వే రన్ వే నాలుగోది.

షాజహాన్పూర్ ఎయిర్స్ట్రిప్లో ఐఏఎఫ్ రెండు దశల్లో ఫైటర్ జెట్ విన్యాసాలు నిర్వహిస్తుంది. ఈ విన్యాసాలలో రాఫెల్, సుఖోయ్–30 ఎంకెఎల్ మిరాజ్–2000, ఎంఐజి –29, జాగ్వార్, సి–130 జే సూపర్ హెర్క్యులస్, ఏఎన్–32 రవాణా విమానం మరియు ఎంఐ–17 %ఎ%5 హెలికాప్టర్లు వంటి విమానాలు ఉంటాయి. యుద్ధం లేదా ఇతర జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ఈ రన్వే సామర్థ్యాన్ని అంచనా వేయడానికి ఐఏఎఫ్ విన్యాసాలు నిర్వహిస్తోంది. విజిబులిటీ



తక్కువగా ఉన్న రాత్రి సమయాల్లో సురక్షిత ల్యాండింగ్, టేకాఫ్ నిర్ధారించేందుకు ప్రెసిషన్ అప్రోచ్ లైటింగ్, రీన్ఫోర్స్ పేవ్మెంట్ స్ట్రెంగ్త్, కేట్ 2 ఇన్స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్ సాంకేతికతను కలిగి ఉంది.

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తిన నేపథ్యంలో గంగా ఎక్స్ప్రెస్ రన్వే ప్రారంభించడం గమనార్హం. ఈ కార్యక్రమం కోసం యూపీ సర్కార్ విస్తృతఏర్పాటు చేసింది. దాదాపుగా 250 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసింది. గురువారం నుంచే ఈ మార్గాన్ని ఎయిర్ఫోర్స్ తన నియంత్రణలోకి తీసుకుంది.




# నగరంగా కాదు ఓ శక్తిగా అమరావతి

- ప్రజల కలు సాకారమయ్యే దిశగా తీర్చి దిద్దుతా
- వికసిత్ భారత్ కు ఏపి గ్రోత్ ఇంజిన్ గా నిలవనుంది
- -ఏపికి నిధుల కేటాయింపులోనూ పెద్దపీట వేస్తున్నాం
- -అగ్రశ్రేణి నగరంగా అమరావతినిలవటం ఖాయం
- పెద్ద ప్రాజెక్టులు పూర్తి చేయడం చంద్రబాబుకే సాధ్యం
- అమరావతి పునః నిర్మాణ సభలో ప్రధాని మోడీ వరాల జల్లు



దేశ ప్రగతిలో ఆంధ్రప్రదేశ్ ఒక చోదకశక్తిగా నిలవనుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వం వికసిత్ భారత్ నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమిస్తోందని, వికసిత్ భారత్ నిర్మాణంలో ఏపి ఒక గ్రోత్ ఇంజిన్ గా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపిలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి, సంక్షేమ పథకాల జోరు పెరిగిందని, అందుకు అవసరమైన మేరకు కేంద్రం నుండి నిధులు ఇస్తున్నామని మోదీ చెప్పారు. ఏపి రాజధాని అమరావతిని అగ్రశ్రేణి నగరంగా తీర్చిదిద్దేందుకు కేంద్రం పూర్తి సహాయ, సహకారాలు అందిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. అమరావతి పునర్నిర్మాణ పనులకు ప్రధాని మోదీ శుక్రవారం నాడు శంకుస్థాపన చేశారు. రాజధాని సహా రాష్ట్రంలో రూ.58 వేల కోట్ల ప్రాజెక్టులకు మోదీ శ్రీకారం చుట్టారు. మొత్తం 18 ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. రూ.49 వేల కోట్ల విలువైన రాజధాని పనులకు మోదీ శ్రీకారం చుట్టారు. వేదిక పైనుంచే అమరావతి పునఃనిర్మాణ పనులకు మోదీ శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "దుర్గాభవానీ కొలువైన పుణ్యభూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నా. ఒక స్వప్నం సాకరం కాబోతుంది. దాదాపు రూ.60 వేల కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశాను. ఇవి కాంక్రీట్ నిర్మాణాలు కాదు.. ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్కు బలమైన పునాదులు" అని చెప్పారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్కు అభినందనలు తెలిపారు. "ఇంద్రలోకం రాజధాని.. అమరావతి. ఇప్పుడు ఏపీ రాజధాని పేరు కూడా అమరావతే. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. ఏపీని ఆధునిక ప్రదేశ్, అధునాతన ప్రదేశ్గా మార్చే శక్తి .. అమరావతి. ఏపీ యువత కలలు సాకారమయ్యే రాజధానిగా అమరావతి ఎదుగుతుందని చెప్పారు. ఐటీ, ఏఐ సహా అన్ని రంగాలకూ అమరావతి గమ్యస్థానంగా మారుతుంది. హరితశక్తి, స్వచ్ఛ పరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి అభివృద్ధి చెందుతుంది. అమరావతిలో మౌలిక వసతుల కల్పనకు కేంద్రం పూర్తి సహకారం అందిస్తుంది" అని మోదీ భరోసా ఇచ్చారు. "టెక్నాలజీ నాతో మొదలైనట్లు చంద్రబాబు ప్రశంసించారు. నేను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాద్లో ఐటీని ఎలా అభివృద్ధి చేశారో తెలుసుకున్నా. అధికారులను పంపించి హైదరాబాద్ ఐటీ అభివృద్ధిని అధ్యయనం చేయించా. పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్నా.. త్వరగా పూర్తి చేయాలన్నా చంద్రబాబుకే సాధ్యం. పెద్ద పనులు పూర్తి చేయడంలో చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు" అని మోదీ ప్రశంసించారు.

"2015లో ప్రజా రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశా. గత పదేళ్లలో అమరావతికి కేంద్రం మద్దతుగా నిలిచింది. అమరావతి అభివృద్ధికి కేంద్రం అన్ని రకాలుగా సహకరించింది. ఇప్పుడూ అమరావతి అభివృద్ధికి కేంద్ర సహకారం కొనసాగుతుంది. అమరావతిలో అన్ని రకాల నిర్మాణాలకు కేంద్రం తోడ్పాటు అందిస్తాం" అని ప్రధాని ప్రకటించారు. "ఎన్టీఆర్.. వికసిత ఏపీ కోసం కలలుగన్నారు. మనందరం కలిసి ఎన్టీఆర్ కలల్ని నిజం చేయాలి. వికసిత్ భారత్కు ఏపీ గ్రోత్ ఇంజిన్గా ఎదగాలి. పవన్ కల్యాణ్ .. ఇది మనం చేయాలి.. మనమే చేయాలి" అని పిలుపునిచ్చారు. "ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచింది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం రూ.వేల కోట్లు సాయం చేస్తోంది. ఏపీలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుంది. రైల్వే ప్రాజెక్టులతో రాష్ట్రాల మధ్య అనుసంధానం పెరుగుతుంది. ఈ అనుసంధానం.. తీర్థయాత్రలకు, పర్యాటకాభివృద్ధికి సాయం చేస్తుంది" అన్నారు. "ఒకప్పుడు ఏపీ, తెలంగాణకు రైల్వే బడ్జెట్ రూ.900 కోట్లలోపే ఉండేది. ఇప్పుడు ఒక్క ఏపీకే రూ.9 వేల కోట్ల రైల్వే నిధులు ఇచ్చాం. ఏపీకి గతం కంటే పది రెట్లు అధికంగా నిధులు కేటాయించాం. గత పదేళ్లలో ఏపీలో 750 రైల్వే బ్రిడ్జిలు, అండర్పాస్లు నిర్మించాం. ఏపీకి వందేభారత్, అమృత్ భారత్ రైళ్లు కేటాయించాం. ఏపీలో 70కి పైగా రైల్వేస్టేషన్లను అమృత్ భారత్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్నాం. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. సిమెంట్, స్టీల్, రవాణా రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాజెక్టుల వల్ల ఏపీలో వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి" అని ప్రధాని మోదీ వివరించారు. "రక్షణరంగాన్ని ఎంతో బలోపేతం చేస్తున్నాం. నాగాయలంకలో టెస్టింగ్ రేంజ్.. దుర్గామాతలాగా భారత రక్షణరంగానికి శక్తినిస్తుంది. శ్రీహరికోట నుంచి ప్రయోగించే ప్రతి రాకెట్ కోట్ల మంది భారతీయులకు గర్వకారణం" అన్నారు.జూన్ 21న ఏపీ ప్రజలతో కలిసి యోగా డేలో పాల్గొంటానని తెలిపారు. "ప్రపంచ వ్యాప్తంగా యోగాకు ప్రత్యేక గుర్తింపు ఉంది – వచ్చే 50 రోజులూ ఏపీలో యోగాకు అనుకూల వాతావరణం కల్పించాలి. ప్రపంచ రికార్డు సృష్టించేలా ఏపీలో యోగా కార్యక్రమాలు నిర్వహించాలి. జూన్ 21న ప్రపంచమంతా భారత్ వైపు, యోగా వైపు చూసేలా చేద్దాం" అని ప్రధాని పిలుపునిచ్చారు. "మూడేళ్లలో అమరావతి పూర్తి చేయాలని చంద్రబాబు సంకల్పించారు. అమరావతి అభివృద్ధితో ఆంధ్రప్రదేశ్ దశ, దిశ మారుతుంది. ఏపీలో కలలు కనే వారితో పాటు వాటిని నిజం చేసే వాళ్లు ఎక్కువ మందే ఉన్నారు. ఏపీ అభివృద్ధిలో దూసుకుపోతోంది. ఇదే వేగం కొనసాగాలి" అని ప్రధాని మోదీ ఆకాంక్షించారు.

చంద్రబాబును చూసే **నేర్చుకున్నా**..తాను గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు.. అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హైదరాబాద్లో ఐటీని ఎలా డెవలప్ చేస్తున్నారో తాను తెలుసుకున్నానని చెప్పారు. అందుకోసం ప్రత్యేకంగా అధికారులను కూడా నియమించి చంద్రబాబు పనితీరును పరిశీలించానని అన్నారు. లార్జ్ స్కేల్లో భారీ ప్రాజెక్టులు చేపట్టాలన్నా, వాటిని వేగంగా పూర్తి చేయాలన్నా.. చంద్రబాబును మించిన వాళ్లు దేశంలోనే లేరని ప్రశంసించారు ప్రధాని మోదీ.

**కలిసి పని చేద్దాం..**ఏపీ సరైన మార్గంలో, సరైన వేగంతో ముందుకు సాగుతోందన్నారు మోదీ. సీఎం చంద్రబాబు ఆకాంక్షించినట్టు.. మూడేళ్లలో అమరావతి పనులు పూర్తి చేస్తే.. ఏపీ జీడీపీ ఊహించలేని స్థాయికి పెరుగుతుందని.. అది రాష్ట్ర చరిత్రను మార్చేస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో కలిసి పని చేస్తానని హామీ ఇచ్చారు ప్రధాని.

**ఎన్టీఆర్ కలలు.. మనమే నిజం చేయాలి..**ఆంధ్రప్రదేశ్ పురోగతి కోసం ఎన్టీఆర్ ఎన్నో కలలు కన్నారని.. వికసిత్ అమరావతితో ఆ కలలను కూటమి ప్రభుత్వమైన మనమే నిజం చేయాలంటూ చంద్రబాబు, పవన్ కల్యాణ్లకు పిలుపు ఇచ్చారు పీఎం మోదీ. 60 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు తాను శంకుస్థాపన చేశానని.. అవి ఆంధ్రప్రదేశ్ ఆశలకు బలమైన పునాది వేస్తాయని తెలిపారు. నవ్య అమరావతి, నవ్య ఆంధ్రతో తన కల నిజం కాబోతోందన్నారు ప్రధాని మోదీ. 2015లో అమరావతికి తానే శంకుస్థాపన చేశానని.. అప్పటి నుంచీ కేంద్రం తరఫున అన్ని రకాల తోడ్పాటు అందిస్తున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.





# రూ.49 వేల కోట్ల విలువైన ప్రాజెక్ట్‌లకు మోడీ శ్రీకారం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమ్రావ్తి వునః నిర్మాణంలో భాగంగా మోడీ వ్లు అభివృఎద్ధి కార్ర్యక్మాల్కు శంకుస్థాప్న చేశారు. అమరావతిలో చేపట్టే రూ. 49,040 కోట్ల పనులకు మోదీ లాంచ్నంగా శ్రీకారం చుట్టారు. శాశ్వత హైకోర్టు, సచివాలయం, అసెంబ్లీ భవనాలతో పాటు న్యాయమూర్తుల నివాస సముదాయాలు, ఎమ్మెల్యేలు, మంత్రుల గృఎహ సముదాయాలు, ఆలిండియా సర్వీసెస్ అధికారుల బహుళ అంతస్తుల భవన సముదాయాల నిర్మాణాలకు ప్రధాని శంకుస్థాపన చేశారు. కాగా ఇదే వేదిక నుంచి ఎపి లో చేవ్పున్న వ్లు ప్రాజెక్ట్ ల్ను వ్ర్చ్వ్ ద్వారా ప్రారంభోత్స్వాలు చేవారు మోదీ.. . భారత రక్షణ రంగ పరిశోధనా సంస్థ (డీఆర్‌డీవో), డీపీఐఐటీ, ఎన్‌హెచ్ఏఐ, రైల్వే శాఖలకు సంబంధించిన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. వీటి నిర్మాణానికి రూ.57,962 కోట్లు ఖర్చు చేయనున్నారు. నాగాయలంకలోని గుల్లలమోద దగ్గర ఛ1,500 కోట్లతో మిస్సైల్ టెస్ట్ రేంజ్ సెంటర్ నిర్మాణానికి వర్చువల్‌గా ప్రధాని భూమి వూజ చేశారు. విశాఖలో కేంద్ర ప్రభుత్వం నిర్మించే యూనిటీ మాల్‌కు కూడా శంకుస్థాపన చేశారు మోడీ. అలాగే, రూ. 293 కోట్ల వ్యయంతో గుంతకల్లు వెస్ట్ నుంచి మల్లప్పగేటు వరకు చేపట్టిన రైల్వే ప్రాజెక్టుకు, రూ3,176 కోట్లతో నేషనల్ హైవే ప్రాజెక్టులకు ఆయన శ్రీకారం చుట్టారు. రూ. 3,680 కోట్ల విలువైన పలు నేషనల్ హైవే పనులను ప్రారంభించారు. రూ. 254 కోట్లతో పూర్తిచేసిన ఖాజీపేట-విజయవాడ 3వ లైన్‌ను, గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్ ప్రాజెక్టులో బుగ్గనపల్లి, పాణ్యం రైల్వేలైన్లకు కూడా మోదీ జాతికి అంకితం చేశారు.

# రాష్ట్ర ప్రజల కలల రాజధాని అమరావతి

**● అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవ సభ ● మోడీ సహకారంతో అమరావతిని ప్రపంచం గర్వించేలా నిర్మిస్తామని ధీమా ● ఇది మా రాజధాని అని గర్వంగా చెప్పుకునేలా తీర్చిదిద్దుతాం ● సీఎం చంద్రబాబు నాయుడు**

అమరావతి, మే2 : ప్రతి ఒక్కరూ నా రాజధాని అని గర్వించేలా అమరావతిని నిర్మిస్తామని ముఖ్యమంత్రి చంద్రబబాబు ప్రకటించారు. రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా రాజధాని తీర్చిదిద్దుతామని చెప్పారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల సమగ్ర అభివృఎద్ధి మా సిద్ధాంతమని, అందుకే అన్ని ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపన జరుగుతుందని వివరించారు. రాజధాని పనుల వున: ప్రారంభమే కాదు... రాజధాని ప్రారంభోత్సవం కూడా మోదీ చేతుల మీదుగానే చేస్తామని చెప్పారు. మోదీ నాయకత్వంలో బలమైన భారత్ ఆవిష్కృ ఎతమైందని, ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదుగుతోందని కొనియాడారు. అమరావతి పనుల వున:ప్రారంభానికి ఇక్కడికి వచ్చిన మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీకి రాష్ట్ర ప్రజల తరువున స్వాగతం తెలువుతున్నానని మొదట తన ప్రసంగంలో పేర్కోన్నారు. 2014లో రాజధాని లేని పరిస్థితుల్లో పాలన ప్రారంభించామని, అమరలింగేశ్వర స్వామి ఆలయం కొలువైన వుణ్యభూమిగా, శాతవాహనుల రాజధానిగా, భౌద్దుల ఆధ్యాత్మిక కేంద్రం గా, కృఎష్ణమ్మ తీరాన విలసిల్లిన అమరావతిని రాజధానిగా ఎంపిక చేశామని తెలిపారు. అమరావతి కేవలం ఒక నగరం కాదు... 5 కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల సెంటిమెంట్ గా వివరించారు. ప్రజల ఆత్మగౌరవానికి, ఆత్మవిశ్వానికి, ఆశలకు, ఆకాంక్షలకు ప్రతి రూపమని చెప్పారు. ప్రపంచంలో ఎన్నడూ లేని విధంగా 29 వేల మంది అన్నదాతలు, 34 వేల ఎకరాలు రాజధానికిచ్చారని చెప్పారు. వీరి సహకారంతో అద్భుత రాజధాని నిర్మాణం తలపెడితే....తరువాత వచ్చిన ప్రభుత్వం విధ్వంసం చేసిందని విమర్శించారు. నాటి ప్రభుత్వ దమనకాండ పై రైతులు, రైతు కూలీలు, మహిళలు తిరుగులేని పోరాటం చేశారని, ఈ సమయంలో జరిగిన న్యాయ పోరాటంలో న్యాయస్థానాలు అమరావతిని బతికించాయని తెలిపారు. 2024 ఎన్నికల్లో ఏకపక్షంగా ఇచ్చిన ప్రజాతీర్పుతో అమరావతి మళ్లీ ఊపిరిపోసుకుందని, 10 నెలల్లో సవాళ్లను అధిగమించి, కేంద్ర సహకారంతో, మోదీజీ ఆశీస్సులతో అమరావతి నిర్మాణాలను పట్టాలెక్కించామని చెప్పారు. శుక్రవారం ప్రధాని మోదీ చేతుల మీదుగా అమరావతి పనులను రీ స్టార్ట్ చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి పౌరుడు సగర్వంగా నా రాజధాని అమరావతి అని చెప్పుకునేలా నిర్మిస్తామని చెప్పారు. 2015లో ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన రాజధానిని విధ్వంసం చేశారు...మళ్లీ నేడు మీ చేతుల మీదుగా పనులు ప్రారంభించాం...రేవు మీరే మళ్లీ ప్రారంభోత్సవం చేయాలని కోరుతున్నామని ప్రకటించారు. ఒకే రోజు రూ.49,000 కోట్ల విలువైన 74 పనులకు శంకుస్థాపన చేసుకున్నాం, వీటికి అదనంగా రూ.5,028 కోట్లతో చేపట్టే 9 కేంద్ర ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారని చెప్పారు. అలాగే, రూ.3,680 కోట్లతో నిర్మాణం పూర్తి చేసుకున్న 8 జాతీయ రహదారులను ప్రధాని ప్రారంభించారని చెప్పారు. మరో రూ.254 కోట్లతో నిర్మించిన 3 రైల్వే ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారని తెలిపారు. అమరావతి, కేంద్ర ప్రాజెక్టులు కలిపి మొత్తం రూ.57,962 కోట్ల విలువైన 94 ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారని చెప్పారు.

**ఉగ్రవాదాన్ని అణిచివేయడానికి ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు మేం మద్దతుగా ఉంటాం.**



సీఎం తన ప్రసంగంలోనే ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన ప్రజల గురించి, ప్రధాని గురించి వివరించారు. గతంలో ఎప్పుడు మోదీ గారిని కలిసినా చాలా ఆహ్లాదకరంగా భేటీ జరిగేదని, కానీ మొన్నటి మా ఢిల్లీ భేటీ చాలా గంభీరంగా సాగిందని తెలిపారు. దీనికి కారణం పహల్గాం దాడి ఘటన. తొలిసారి ఆయనలో అంత బాధ చూశానని చెప్పారు. ఉగ్రవాదుల దాడిలో నా దేశ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు అనే ఆవేదన మోదీలో చూశానని చెప్పారు.

## అమరావతికి మంచి రోజులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రుల చిరకాల స్వప్నం ప్రజారాజధని అమరావతికి మంచి రోజులు వచ్చేసాయని రాష్ట్ర గృఎహ నిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్ధసారధి పేర్కొన్నారు. దుర్మార్గవు ఎత్తుగడలతో ఉనికే కోల్పోయే పరిస్థితి నుండి అద్భుత రాజధాని సాకారం అవుతుండడం ఆనందదాయకమని, ప్రధాని చేతుల మీదుగా అనేక శంకుస్థాపనలు జరిగాయని, వారి వారి రాకతో కోట్లాది మంది ప్రజల హృఎదయాలు ఉప్పొంగాయని తెలిపారు. అమరావతిలో రూ.49,040 కోట్ల పనులకు శ్రీకారం చుట్టిన ప్రధానమంత్రి ధన్యవాదాలు తెలిపారు. జీఏడీ టవర్, హెచ్‌ఓడీ టవర్లు, అసెంబ్లీ భవనం, హైకోర్టు ప్రధాన రోడ్లు, ట్రంక్ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, నీటి సరఫరా,విద్యుత్ సరఫరా పనులు ప్రారంభం కానున్నాయని తెలిపరా.. వేల కోట్ల విలువైన వివిధ కేంద్ర ప్రాజెక్టులను, నాగాయలంకలో ఏర్పాటు చేయనున్న మిసైల్ టెస్ట్ రేంజ్ , విశాఖలో పీఎం ఏక్తామాల్ తదితర పనులను ప్రారంభించిడం ఆంధ్ర రాష్ట్ర ప్రగతి పట్టాలు ఎక్కుతుందనడానికి నిదర్శనం. వారందించిన స్ఫూర్తితో ఆంధ్ర ప్రదేశ్ ను స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా మార్చడానికి కూటమి ప్రభుత్వం విశేష కృఎషి చేస్తుందని తెలిపరా.

## సైబరాబాద్‌ను ఎలా సృష్టించారో అమరావతినీ అలానే చేస్తారు



కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ దేశమే తన కుటుంబంగా చేసుకుంటూ దేశాన్ని పాలిస్తున్న నరేంద్రమోదీకి రాష్ట్ర ప్రజల తరవున నమస్కారాలు తెలియ చేస్తున్నానని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో కీలక పరిస్థితులు నెలకొన్న తరుణంలో ఎంతో బిజీ షెడ్యూల్ మధ్య కూడా ప్రధాని అమరావతికి రావడం చాలా సంతోషకరమని పవన్ అన్నారు. ప్రధాని మోదీకి ఆ కనకదుర్గమ్మ మంచి ఆరోగ్యం, మరిన్ని విజయాలు ప్రసాదించాలని పవన్ దేవతామూర్తిని ప్రార్థించారు. అమరావతి రైతులు, రాష్ట్ర ప్రజలు ధర్మ యుద్ధంలో విజయం సాధించారని పవన్ చెప్పారు. అమరావతి పనులు వు:న ప్రారంభమవుతున్న శుభసందర్భంలో రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు పవన్ ధన్యవాదాలు తెలియచేశారు. గత ఐదేళ్లలో పడిన గాయాలు మనందరికీ గుర్తున్నాయి. ఎన్నో అవమానాలు, గాయాలు అమరావతి రైతులు అనుభవించారని పవన్ అన్నారు. గత ఐదేళ్లు అమరావతి రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. లాఠీ దెబ్బలు కూడా తిన్నారు. అమరావతి రైతులు మరిచిపోలేని పోరాటం చేశారు. అమరావతే ఏపీ రాజధానిగా ఉంటుందని ఆనాడు మాట ఇచ్చాం. ఇచ్చిన మాటకు కట్టుబడి మళ్లీ ప్రధాని నరేంద్ర మోదీతో రాజధాని అమరావతి పనులు వునఃప్రారంభం చేసుకుంటున్నాం. గత ప్రభుత్వం అమరావతి భవిష్యత్‌ను తుడిచిపెట్టేసింది. అయితే, ధర్మయుద్ధంలో అమరావతి రైతులు విజయం సాధించారు అని పవన్ అన్నారు. అమరావతి రైతుల త్యాగాలు మరిచిపోలేనివని చెప్పిన పవన్.. ఉద్యమంలో అమరావతి మహిళా రైతుల పాత్ర కీలకమన్నారు. అమరావతి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉందని చెప్పిన పవన్... రాజధాని రైతుల త్యాగాన్ని గత ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. అమరావతి ప్రపంచస్థాయి రాజధానిగా ఆవిర్భవిస్తుందని పవన్ ఆకాంక్షించారు. రాజధాని రైతులు భూములు మాత్రమే ఇవ్వలేదు.. రాష్ట్రానికి ఒక భవిష్యత్ ఇచ్చారని పవన్ కళ్యాణ్ కొనియాడారు. రాళ్లు, రప్పల్లో మహానగరాన్ని చూసిన వ్యక్తి చంద్రబాబు అని పవన్ చెప్పారు. సైబరాబాద్‌ను చంద్రబాబు ఎలా సృఎష్టించారో.. అమరావతిని కూడా అలాగే అభివృఎద్ధి చేస్తారని పవన్ ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ఉగ్రదాడి అనంతరం క్లిష్ట పరిస్థితుల్లో కూడా.. ప్రధాని మోదీ మన కోసం అమరావతికి వచ్చారని పవన్ గుర్తు చేశారు. ఏపీపై మోదీ నిబద్ధతకు ఇదే నిదర్శనమని పవన్ స్పష్టం చేశారు.

# వచ్చే ఏడాది అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ప్రారంభం




**● ఐబీఎం, టీసీఎస్, ఎల్‌టీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం ● క్యూబిట్ హెరాన్ ప్రాసెసర్ కలిగిన క్వాంటం సిస్టం 2 ఏర్పాటు ● ఇది భారత్‌లోనే అత్యంత శక్తివంతమైన క్వాంటమ్ కంప్యూటర్ ● దేశంలో క్వాంటమ్ విప్లవానికి నాయకత్వం వహిస్తాం : సీఎం చంద్రబాబు నాయుడు**

అమరావతి, మే2 : క్వాంటం కంప్యూటింగ్‌లో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ముందువరుసలో నిలపాలని పట్టుదలగా ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు... 2026, జనవరి 1న అమరావతి కేంద్రంగా క్వాంటం కంవ్యూటింగ్ కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించారు. శుక్రవారం ఉండవల్లి నివాసంలో ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐబీఎం, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (), లార్సన్ టూబ్రో () సంస్థలతో ఎంవోయూ కుదుర్చుకుంది. దీంతో అమరావతిలో భారతదేశవు మొట్టమొదటి, అత్యాధునిక క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్క్ నిర్మాణం కానుంది. దేశంలోనే తొలిసారి ఐబీఎం అతిపెద్ద క్వాంటమ్ కంప్యూటర్ 156 క్యూబిట్ హెరాన్ ప్రాసెసర్ కలిగిన క్వాంటం సిస్టం 2ని అమరావతిలో నెలకొల్పనుంది. ఎంవోయూ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. 1990లలో దేశంలో ఐటీ విప్లవానికి ఆంధ్రప్రదేశ్ కీలకంగా నిలిచిందని, ఇప్పుడు దేశంలో క్వాంటమ్ విప్లవానికి కూడా నాయకత్వం వహిస్తుందని అన్నారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీతో జరిగిన ఒప్పందం ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌కే కాదు, భారతదేశానికి కూడా చారిత్రాత్మకం అని ముఖ్యమంత్రి అన్నారు. క్వాంటమ్ కంవ్యూటింగ్ భవిష్యత్ పాలనకు, ఆవిష్కరణలకు వునాది అవుతుందని చెప్పారు. సాంకేతికరంగంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, క్వాంటమ్ కంవ్యూటింగ్ వంటి కొత్త అవకాశాలు వస్తున్నాయని, అయితే వాటిని అందివుచ్చుకోవడం ముఖ్యమని సీఎం చంద్రబాబు అన్నారు. భవిష్యత్ అవసరాలన్నీ క్వాంటం కంవ్యూటింగ్‌పైనే ఆధారపడి ఉంటాయని అందుకే అమరావతిని క్వాంటం వ్యాలీ చేయాలనుకున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. సిలికాన్ వ్యాలీ తరహాలో క్వాంటం వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దాలని ఐబీఎం, టీసీఎస్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి సూచించారు. హైటెక్ సిటీని 15 నెలల్లో నిర్మించిన అనుభవాన్ని గుర్తుచేస్తూ, క్వాంటమ్ వ్యాలీ తక్కువ సమయంలోనే నిర్మించవచ్చన్నారు. ఇప్పటికే ఎల్‌టీకి స్థలాన్ని కేటాయించామని, మౌలిక వసతులను అత్యంత వేగంగా అభివృఎద్ధి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందుకోసం రెండు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

ఒక కమిటీ నిర్మాణం వురోగతిని పరిశీలిస్తే, మరొక కమిటీ వ్యవస్థ అభివృఎద్ధిపై దృఎష్టి సారిస్తాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి త్వరలోనే ఈ ప్రాజెక్టును సవివరంగా తెలియజేస్తామన్నారు.

భారతదేశంలో ఐబీఎం క్వాంటం సిస్టం 2 స్థాపన, దేశ క్వాంటం ప్రయాణానికి కీలక మలువు కానుందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం – టీసీఎస్‌తో కలిసి పని చేయడం వల్ల క్వాంటం అల్గోరిథం అభివృఎద్ధి వేగవంతం అవుతుందని ఐబీఎం క్వాంటం వైస్ ప్రెసిడెంట్ జే గాంబెట్టా అన్నారు. క్వాంటం, క్లాసికల్ సిస్టమ్‌లను కలిపిన హైబ్రిడ్ కంవ్యూటింగ్ ద్వారా జీవశాస్త్రం, మెటీరియల్స్, క్రిప్టోగ్రఫీ వంటి రంగాల్లో విప్లవాత్మక ఫలితాలు సాధించవచ్చని ఇది ఒక కీలక ఘట్టమని టీసీఎస్ సీటీవో డాక్టర్ హారిక్ విన్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో టీసీఎస్ తొలిసారి రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్‌కు బీజం వేసిందని టీసీఎస్ ప్రతినిధులు వి. రాజన్న, సి.వి. శ్రీధర్ గుర్తు చేశారు. క్వాంటం వ్యాలీ ద్వారా పరిశోధన, అభివృఎద్ధి మరింత ముందుకు సాగుతుందని చెప్పారు.

నెట్‌వర్క్ ద్వారా 17 రాష్ట్రాల్లో 43 కేంద్రాలకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరుతుందని వివరించారు. క్వాంటం కంవ్యూటింగ్ అనేది రెండో క్వాంటం విప్లవమని, ఈవీ బ్యాటరీల నుంచి ఆర్థిక వ్యవస్థ వరకు దీని ఉపయోగాలు విస్తృఎతంగా ఉంటాయని ఐబీఎం వైస్ ప్రెసిడెంట్ స్కాట్ క్రౌడర్ అన్నారు. తాజా ఒప్పందంతో అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు తొలి అడుగు పడినట్టయ్యింది. క్వాంటం కంవ్యూటింగ్ పరిశోధనలకు ఆంధ్రప్రదేశ్‌ను జాతీయ కేంద్రంగా మార్చడం ద్వారా పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించాలనేది రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నం.

# చంద్రబాబుపై కక్షతో అమరావతిని చంపాలని చూశారు

**● ఆపడానికి, పీకడానికి అమరావతి ఎవరి ఇంట్లో పెరటి మొక్కకాదు ● ఇక మనకు తిరుగులేదు...అమరావతి అన్ స్టాపబుల్! ● ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రతికోరికను మోడీజీ తీరుస్తున్నారు ● కులగణనతో వెనుకబడిన వర్గాల దశాబ్దాల కల సాకారం ● నమో కొట్టే దెబ్బకు పాకిస్థాన్ దిమ్మతిరగడం ఖాయం ● అమరావతి రీస్టార్ట్ సభలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్**



అమరావతి: రాష్ట్రంలో 2019–24 నడుమ విధ్వంస పాలన నడిచింది, చంద్రబాబు గారిపై వ్యక్తిగత కక్షతో అమరావతిని చంపాలని చూశారు, ఒక్క ఇటుక పెట్టకుండా మూడు రాజధానులు అంటూ ఐదేళ్లు కాలం గడిపేసారని రాష్ట్ర విద్య, ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. అమరావతి పనుల వునః ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లోకేష్ మాట్లాడుతూ... 8 ఏళ్ల పిల్లాడి దగ్గర నుండి 80 ఏళ్ళ వృఎద్ధుల వరకూ జై అమరావతి అంటూ జెండా పట్టారు. జై అమరావతి అన్నందుకు అనాడు రైతులకు సంకెళ్లు వేసారు, అమరావతి ఉద్యమంలో పాల్గొన్నందుకు మహిళా రైతుల్ని పోలీసుల బూటు కాలితో తన్నించారు. 1631 రోజుల పాటు అమరావతి ఉద్యమం కొనసాగింది. 270 మంది రైతులు చనిపోయారు. 3 వేల మంది పై అక్రమ కేసులు పెట్టారు. ఎన్ని కుట్రలు చేసినా జై అమరావతి నినాదాన్ని మాత్రం ఆపలేకపోయారు. ఆపడానికి, పీకడానికి అమరావతి ఎవరి ఇంట్లో పెంచుకున్న పెరటి మొక్క కాదు... జనం గుండెల్లో దాచుకున్న ప్రజా రాజధాని. అమరావతికి శంకుస్థాపన చేసింది మన ప్రధాని నమో. ఆయన శంకుస్థాపన చేసిన దానిని ఆపే దమ్ము ఎవడికీ లేదు. 1631 రోజులు పోరాడి అమరావతిని సాధించుకున్న రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.

**వరల్డ్ మ్యాప్ లో పాకిస్థాన్ మిస్సింగ్ ఖాయం!**

పాకిస్థాన్ గీత దాటింది అమాయకుల్ని చంపి చాలా పెద్ద తప్పు చేసింది. ఒక్క పాకిస్థాన్ కాదు, వంద పాకిస్థాన్లు వచ్చినా భారతదేశం నేల పై మొలిచిన గడ్డి కూడా పీకలేరు. వంద పాకిస్తాన్లకు సమాధానం చెప్పే ఒక మిసైల్ మన దగ్గర ఉంది. ఆ మిసైల్ పేరు నరేంద్ర మోదీ. సింహం ముందు ఆటలు ఆడకూడదు. మన సింహం నమో కొట్టే దెబ్బకు వరల్డ్ మ్యాప్ లో పాకిస్థాన్ మిస్సింగ్ అని రావడం ఖాయం. పాకిస్థాన్ ఆర్మీ లో పనిచేసే వారు సెలవు పెట్టి పారిపోతున్నారు, కొంత మంది రాజీనామా చేస్తున్నారు...దటీజ్ నరేంద్ర మోదీ. నమో కొట్టే దెబ్బకి పాకిస్థాన్ దిమ్మతిరగడం ఖాయం. పాకిస్థాన్‌కు ధీటుగా సమాధానం ఇవ్వడానికి దేశం మొత్తం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అండగా నిలుస్తుంది. పహాల్గామ్ ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారికి నివాళులు అర్పిస్తున్నాను. ఉగ్రదాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు దేశం అండగా ఉంటుంది.

**కులగణన సంచలనాత్మక నిర్ణయం**

కేంద్రం కుల గణన చేయాలని తీసుకున్ నిర్ణయం ఒక సంచలనం. ఇతరులు దశాబ్దాలుగా సంకోచించిన ఒక కీలక అంశంపై మోదీ జీ ధైర్యంగా నిర్ణయం తీసుకుని చరిత్రను తిరిగి రాశారు. అణగారిన వర్గాలకు సాధికారత కల్పించాలనే నిబద్ధతకు లోబడి మోదీ జీ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. వెనుకబడిన వర్గాల సామాజిక న్యాయం కోసం దశాబ్దాలుగా చేస్తున్న పోరాటాలకు ఈ నిర్ణయం పరిష్కారం చూవుతుంది.

**జెట్ స్పీడ్ తో అభివృఎద్ధి వికేంద్రీకరణ**

ప్రధాని నరేంద్ర మోదీ గారి చేతుల మీదుగా అమరావతి పనులు తిరిగి ప్రారంభం అవుతున్నాయి. ఇక మనకు తిరుగులేదు, అమరావతి అన్నాపబుల్. అభివృఎద్ధి వికేంద్రీకరణ జెట్ స్పీడ్ తో జరగబోతుంది. అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్, భోగావురం ఎయిర్పోర్ట్, ప్రకాశం జిల్లా లో సిబిజి ప్లాంట్స్ ...ఆంధ్రప్రదేశ్ అభివృఎద్ధి కి అన్ని రకాలుగా ప్రధాని నరేంద్ర మోదీ సహకారం అందిస్తున్నారు. మనం గతాన్ని ఒకసారి గుర్తుచేసుకోవాలి. 2014లో కట్టుబట్టలతో మనల్ని బయటకు గెంటేసారు. ఎక్కడి నుండి పరిపాలన ప్రారంభించాలో తెలియని పరిస్థితి. చంద్రబాబు గారికి సంక్షోభాలు కొత్త కాదు. ఒక పక్క సంక్షేమం – మరో పక్క అభివృ ఎద్ధి చేసి చూపించారు. అందరూ ఆమోదం తెలిపిన తరువాతే అమరావతిని రాజధానిగా ప్రకటించారు. రైతుల త్యాగంతో అమరావతి ఏర్పడింది. ఒకే రాజధాని – అభివృఎద్ధి వికేంద్రీకరణ ఎజెండాతో పనిచేసాం. రాయలసీమను ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ హబ్ గా తయారు చేసాం, గోదావరి జిల్లాల్లో ఆక్వా ను ప్రోత్సహించాం, ఉత్తరాంధ్రలో ఫార్మా, ఐటీ కంపెనీలను తీసుకొచ్చాం.

**ఇప్పుడు ఎపిలో డబుల్ ఇంజన్ సర్కార్**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీజీకి ఆంధ్రప్రదేశ్ అన్నా, అమరావతి అన్నా ఎంతో ప్రేమ. ఇప్పుడు ఆయన ఢిల్లీ లో ఎంత బిజీగా ఉన్నారో మన అందరికీ తెలుసు. అయినా ఈ కార్యక్రమానికి వచ్చారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఎన్డీయేకి 94 శాతం సీట్లు ఇచ్చారు . మన ప్రధాని నరేంద్ర మోదీజీ ఆంధ్రప్రదేశ్ కోరిన ప్రతి కోరికను తీరుస్తున్నారు. గతంలో విశాఖపట్నం వచ్చి రైల్వే జోన్, ఎన్టీపీసి గ్రీన్, నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్ కు శంకుస్థాపన చేసారు. విశాఖ ఉక్కును కాపాడారు. ఇప్పుడు అమరావతి అభివృఎద్ధికి నిధులు కేటాయించడమే కాకుండా పనులు తిరిగి ప్రారంభిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఇప్పుడు డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంది. రెండూ పవర్ ఫుల్ ఇంజిన్లు. ఒక పక్క పవర్ ఫుల్ ఇంజిన్ నమో, మరో పక్క మన చంద్రబాబు గారు. అభివృఎద్ధి, సంక్షేమం జోడెద్దుల బండి. ఎన్ని ఇబ్బందులు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ అభివృఎద్ధి పరుగులు పెట్టిస్తున్నారు మన చంద్రబాబు, పవనన్న. ఇక మనకు తిరుగు లేదు.

**20లక్షల ఉద్యోగాల కల్పనదిశగా అడుగులు**

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లోనే 8 లక్షల కోట్ల పెట్టుబడులు వాటి ద్వారా 5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఒప్పందాలు కుదుర్చుకున్నాం. 16,347 పోస్టులతో మెగా డిఎస్సి నోటిఫికేషన్ ఇచ్చాం. 1,85,000 కోట్లు పెట్టుబడి, 57 వేల మందికి ఉద్యోగాలు కల్పించే ఎన్టిపిసి గ్రీన్ ఎనర్జీ విశాఖపట్నం రాబోతుంది. 1,36,000 కోట్లు పెట్టుబడి, 55 వేల మందికి ఉద్యోగాలు కల్పించే ఆర్సెల్లార్ మిట్టల్ అనకాపల్లి కి రాబోతుంది. 97,000 కోట్లు పెట్టుబడి, 3 వేల మందికి ఉద్యోగాలు కల్పించే బిపిసిఎల్ రామాయపట్నం కి రాబోతుంది. తిరుపతి జిల్లా కు ఎల్జీ ఎలక్ట్రానిక్స్, కర్నూలు, కడప, అనంతవురం కు రెన్యూవబుల్ ఎనర్జీ, ప్రకాశం కు రిలయన్స్ సిబిజి. ఉత్తరాంధ్ర కు ఫార్మా, ఐటి ఇలా అన్ని జిల్లాలను అభివృఎద్ధి చేయబోతున్నాం. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## ప్రజల కలలు సాకారమయ్యే దిశగా అమరావతి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశ ప్రగతిలో ఆంధ్రప్రదేశ్ ఒక చోదకశక్తిగా నిలవనుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వం వికసిత్ భారత్ నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమిస్తోందని, వికసిత్ భారత్ నిర్మాణంలో ఏపి ఒక గ్రోత్ ఇంజిన్ గా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపిలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృఎద్ధి, సంక్షేమ పథకాల జోరు పెరిగిందని, అందుకు అవసరమైన మేరకు కేంద్రం నుండి నిధులు ఇస్తున్నామని మోదీ చెప్పారు. ఏపి రాజధాని అమరావతిని అగ్రశ్రేణి నగరంగా తీర్చిదిద్దేందుకు కేంద్రం పూర్తి సహాయ, సహకారాలు అందిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. అమరావతి వునర్నిర్మాణ పనులకు ప్రధాని మోదీ శుక్రవారం నాడు శంకుస్థాపన చేశారు. రాజధాని సహా రాష్ట్రంలో రూ.58 వేల కోట్ల ప్రాజెక్టులకు మోదీ శ్రీకారం చుట్టారు. మొత్తం 18 ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. రూ.49 వేల కోట్ల విలువైన రాజధాని పనులకు మోదీ శ్రీకారం చుట్టారు. వేదిక పైనుంచే అమరావతి వునఃనిర్మాణ పనులకు మోదీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. దుర్గాభవానీ కొలువైన వుణ్యభూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది. ఇప్పుడు నేను వుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నా. ఒక స్వప్నం సాకరం కాబోతుంది. దాదావు రూ.60 వేల కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశాను. ఇవి కాంక్రీట్ నిర్మాణాలు కాదు.. ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు బలమైన వునాదులు అని చెప్పారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు అభినందనలు తెలిపారు. ఇంద్రలోకం రాజధాని.. అమరావతి. ఇప్పుడు ఏపీ రాజధాని పేరు కూడా అమరావతే. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. ఏపీని ఆధునిక ప్రదేశ్, అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి .. అమరావతి. ఏపీ యువత కలలు సాకారమయ్యే రాజధానిగా అమరావతి ఎదుగుతుందని చెప్పారు. ఐటీ, ఏఐ సహా అన్ని రంగాలకూ అమరావతి గమ్యస్థానంగా మారుతుంది. హరితశక్తి, స్వచ్ఛ పరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి అభివృఎద్ధి చెందుతుంది. అమరావతిలో మౌలిక వసతుల కల్పనకు కేంద్రం పూర్తి సహకారం అందిస్తుంది అని మోదీ భరోసా ఇచ్చారు. టెక్నాలజీ నాతో మొదలైనట్లు చంద్రబాబు ప్రశంసించారు. నేను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీని ఎలా అభివృఎద్ధి చేశారో తెలుసుకున్నా. అధికారులను పంపించి హైదరాబాద్ ఐటీ అభివృఎద్ధిని అధ్యయనం చేయించా. పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్నా.. త్వరగా పూర్తి చేయాలన్నా చంద్రబాబుకే సాధ్యం. పెద్ద పెద్ద పనులు పూర్తి చేయడంలో చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు అని మోదీ ప్రశంసించారు. 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశా. గత పదేళ్లలో అమరావతికి కేంద్రం మద్దతుగా నిలిచింది. అమరావతి అభివృఎద్ధికి కేంద్రం అన్ని రకాలుగా సహకరించింది. ఇప్పుడూ అమరావతి అభివృఎద్ధికి కేంద్ర సహకారం కొనసాగుతుంది. అమరావతిలో అన్ని రకాల నిర్మాణాలకు కేంద్రం తోడ్పాటు అందిస్తాం అని ప్రధాని ప్రకటించారు. ఎన్టీఆర్.. వికసిత ఏపీ కోసం కలలుగన్నారు. మనందరం కలిసి ఎన్టీఆర్ కలల్ని నిజం చేయాలి. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలి. పవన్ కల్యాణ్ .. ఇది మనం చేయాలి.. మనమే చేయాలి అని పిలువునిచ్చారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృఎద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచింది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం రూ.వేల కోట్లు సాయం చేస్తోంది. ఏపీలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుంది.

# ప్రధానికి స్వాగతం పలికిన ప్రజా ప్రతినిధులు, ఇతర రాజకీయ ప్రముఖులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు వునః ప్రారంభం సందర్భంగా గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రజా ప్రతినిధులు, ఇతర రాజకీయ ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం మధ్యాహ్నం 02:50 గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయమునకు చేరుకున్న భారత ప్రధానికి ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు స్వాగతం పలికారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృఎష్ణంరాజు, హోంమంత్రి వంగలవూడి అనిత, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, బీమా వైద్యసేవలు శాఖ, కృఎష్ణా జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ (చిన్ని), బాపట్ల పార్లమెంట్ సభ్యులు కృఎష్ణ ప్రసాద్ తెన్నేటి, రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ, ఎమ్మెల్సీ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, కొణిదల నాగబాబు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు యలమంచిలి సుజనా చౌదరి, కైకలూరు నియోజకవర్గం శాసనసభ్యులు కామినేని శ్రీనివాసరావు, ఉత్తర విశాఖపట్నం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు, జమ్మలమడుగు నియోజకవర్గ శాసనసభ్యులు సిహెచ్ ఆదినారాయణ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు కంభంపాటి రామ్మోహన్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి అనంత రాము, పోలీసు జైల్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డిజి అంజనీ కుమార్, ఇంటెలిజెన్స్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ అభిషేక్, కృఎష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కృఎష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ప్రధానమంత్రికి ఘన స్వాగతం పలికారు.



# అమరావతికి దిష్టి తీయాల్సిందే

## మరీ ఇన్ని రికార్డ్స్ ఎలా సాధ్యం

## పునః ప్రారంభించిన ప్రధాని మోడీ



**ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం ఏమో కానీ, నిర్మాణం కాకమునుపే బిగ్ రికార్డ్స్ సొంతం చేసుకుంది. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా ఎన్నో రికార్డ్స్ సాధించింది. అంతేకాదు దేశంలో ఏ రాజధానికి లేని గొప్ప ఘనత అమరావతికే దక్కింది. ఎక్కడైనా నిర్మాణం పూర్తి చేసుకుంటే రికార్డ్స్ రావడం కామన్. కానీ అమరావతి విషయంలో మాత్రం తెలుగోడి దెబ్బ అదుర్స్ కదూ అనవచ్చు. ఇంతకు అమరావతి సాధించిన ఆ రికార్డ్స్ ఏమిటో తెలుసుకుందాం.**

ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతి నిర్మాణానికి 2014 లో పునాది పడింది. అప్పుడు రైతులు అందించిన సహకారమే ఫస్ట్ రికార్డ్ బద్దలు కొట్టింది. రాజధాని నిర్మాణం కొరకు రైతులు అందించిన భూములు ఇప్పటికీ చరిత్రలో ఓ ప్రత్యేక స్థానం దక్కించుకున్నాయి. 2014లో రాజధానిని ప్రకటించిన వెంటనే, పలు గ్రామాల రైతులు తమ భూములను ల్యాండ్ పూలింగ్ స్కీమ్ ద్వారా ప్రభుత్వానికి అప్పగించారు. సుమారు 33,000 ఎకరాల భూములు అప్పగించగా, దాదాపు 29,000 మంది రైతులు తమ భూములు అందించి ప్రభుత్వానికి ప్రోత్సాహం అందించారు. 29 గ్రామాల రైతులు ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వామ్యం కాగా తుళ్లూరు, మంగళగిరి, తాడికొండ మండలాలు కీలకంగా వ్యవహరించాయి.

**ప్రస్తుత రికార్డ్స్..**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి మళ్లీ నిర్మాణ దశలోకి ప్రవేశించడంతో ప్రధాన ప్రభుత్వ భవనాల నిర్మాణం వేగంగా సాగుతోంది. ఈ భవనాలు డిజైన్, పరిమాణం, నూతన పరంగా రికార్డుల స్థాయిలో ఉండబోతున్నాయి. ఆ అద్భుతాలు తెలుసుకుంటే, ప్రతిరోజూ అమరావతి రాజధాని వీక్షణకు వెళ్ళివస్తారు.

**అసెంబ్లీ భవనం..**ప్రపంచ ప్రఖ్యాత ఫోస్టర్, పార్ట్నర్స్ సంస్థ రూపొందించిన డిజైన్ ఆధారంగా అసెంబ్లీ భవనంను 11.22 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. ఇది ప్రపంచ స్థాయి పార్లమెంట్ భవనాల సరసన నిలిచేలా రూపుదిద్దుకుంటోంది. ఈ భవనం ఎక్కారంటే చాలు, చుట్టూ 360 డిగ్రీలలో అమరావతి నగరాన్ని చూడవచ్చు. అందుకే ఇదొక అద్భుతమేనని చెప్పవచ్చు.

**హైకోర్టు..**ఫోస్టర్ పార్ట్నర్స్ సంస్థ రూపొందించిన మరో అద్భుత డిజైన్ ఇది. అత్యాధునిక న్యాయవిధానాలకు అనుగుణంగా, టెక్నాలజీ ప్రాతినిధ్యంతో కూడిన న్యాయ భవనంగా ఈ భవనం చరిత్రకెక్కుతోంది. దీని నిర్మాణంలో పారదర్శకత, ప్రజలకు అందుబాటు ముఖ్య ధ్యేయాలు కాగా నిర్మాణం పూర్తయితే చాలు హైకోర్టు భవనాన్ని చూసి అదరహో అనాల్సిందే.

**సచివాలయం..**ఏ రాష్ట్రానికైనా పరిపాలనకు కేంద్రం సచివాలయం. అటువంటి సచివాలయ భవనం ఇక్కడ ఎంతో ఆకర్షణగా నిర్మించనున్నారు. గ్రీన్ బిల్డింగ్ ప్రామాణికాలతో, అధికారుల వర్క్ఫ్లోను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన మాస్టర్ ప్లాన్ ఆధారంగా పనులు జరుగుతున్నాయి. అన్ని రాష్ట్రాల సచివాలయాలను తలదన్నేలా ఏపీ సచివాలయం రూపుదిద్దుకుంటుందని చెప్పవచ్చు.

**ప్రభుత్వ కాంప్లెక్స్ – టవర్స్ రూపంలో..**అమరావతి రాజధాని ప్రాజెక్టులో భాగంగా ఐదు ప్రధాన టవర్లు ఉండబోతున్నాయి. దీనికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 49,040 కోట్లను కేటాయించగా, ప్రపంచ బ్యాంకు, ఏడిబి వంటి సంస్థల మద్దతుతో వీటి నిర్మాణం జరగనుంది. ఈ టవర్స్ రాజధానికి కొత్త హంగు తెస్తాయని చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు.

**డ్రోన్ సమ్మిట్ రికార్డ్..**2024 అక్టోబరులో అమరావతిలో జరిగిన డ్రోన్ సమ్మిట్లో 5,500 పైగా డ్రోన్ల ప్రదర్శన ద్వారా ఐదు గిన్నిస్ వరల్డ్ రికార్డులు నమోదయ్యాయి. ఇది అమరావతికి ప్రపంచ దృష్టిని ఆకర్షించే ఘట్టంగా నిలిచింది. దీనితో అమరావతికి గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కింది. ప్రస్తుతం ఐదు ప్రధాన భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయి. ప్రభుత్వ అంచనాల ప్రకారం, 2027 కల్లా తొలి దశ పూర్తవుతుంది. అందుబాటులోకి వచ్చిన నిధులు, పునఃప్రారంభమైన శంకుస్థాపనతో అమరావతికి కొత్త రూపు వస్తుందని చెప్పవచ్చు. అంతేకాదు అమరావతి రైల్వే స్టేషన్, ఎయిర్ పోర్ట్ లు కూడా యావత్ ప్రపంచం అమరావతి వైపు చూసేలా నిర్మాణం సాగనుంది. మొత్తం మీద దేశంలోని ఏ రాష్ట్ర రాజధానికి లేని ఘనత అమరావతికి దక్కిందని చెప్పవచ్చు. ప్రధాని మోడీ చేతుల మీదుగా పునః నిర్మాణం పనులు శంఖుస్థాపన పూర్తి చేసుకోగానే, ప్రభుత్వం నిర్మాణ పనులను మరింత స్పీడ్ చేయనుంది. మరెందుకు ఆలస్యం.. అమరావతి రాజధాని నిర్మాణం త్వరగా సాగి, ఏపీకి కొత్త కళ తీసుకురావాలని ఆశిద్దాం.





















# గుజరాత్ చేతిలో ఓటమి..

## సన్ రైజర్స్ ప్లే ఆశలు గల్లంతు!



ఐపీఎల్-2025లో సన్రైజర్స్ హైదరాబాద్ కథ దాదాపు ముగిసినట్లే. ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్లో సన్రైజర్స్ తేలిపోయింది. అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్తో జరిగిన మ్యాచ్లో 38 పరుగుల తేడాతో ఎస్ఆర్హెచ్ ఓటమి పాలైంది. 225 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన సన్రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 186 పరుగులు మాత్రమే చేయగల్గింది. లక్ష్య చేధనలో ఓపెనర్లు మంచి అరంభం ఇచ్చినప్పటికి, మిడిలార్డర్ విఫలమం కావడంతో ఆరెంజ్ ఆర్మీ ఓటమి చవిచూడాల్సి వచ్చింది. ఎస్ఆర్హెచ్ బ్యాటర్లలో అభిషేక్ శర్మ(74) టాప్ స్కోరర్గా నిలిచాడు. మిగితా బ్యాటర్లు చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేకపోయారు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ద్ కృష్ణ, సిరాజ్ తలా రెండు వికెట్లు సాధించగా.. ఇషాంత్ శర్మ, కోయిట్జీ తలా వికెట్ సాధించారు.

**గిల్ కెప్టెన్ ఇన్నింగ్స్..**

అంతకుముందు బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 224 పరుగులు చేసింది. గుజరాత్ బ్యాటర్లలో కెప్టెన్ శుబ్మన్ గిల్(76) టాప్ స్కోరర్గా నిలవగా.. జోస్ బట్లర్(64), సుదర్శన్(48) పరుగులతో రాణించారు. సన్రైజర్స్ బౌలర్లలో జయ్దేవ్ ఉనద్కట్ మూడు వికెట్లు పడగొట్టగా.. కమ్మిన్స్, అన్సారీ తలా వికెట్ సాధించారు. కాగా ఇప్పటివరకు పది మ్యాచ్లు ఆడిన సన్రైజర్స్ కేవలం మూడు విజయాలతో పాయింట్ల పట్టికలో రెండోస్దానంలో కొనసాగుతోంది.



# శుబ్మన్ గిల్‌ది ఔటా? నాటౌటా?



ఐపీఎల్-2025లో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుబ్మన్ గిల్ అద్భుతమైన ఫామ్ను కొనసాగిస్తున్నాడు. ఈ క్యాష్ రిచ్ లీగ్లో భాగంగా శుక్రవారం అహ్మదాబాద్ వేదికగా సన్రైజర్స్ హైదరాబాద్తో జరిగిన మ్యాచ్లో గిల్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. తొలి ఓవర్ నుంచే ఎస్ఆర్హెచ్ బౌలర్లను ఊతికారేశాడు. మహ్మద్ షమీ, కమ్మిన్స్ వంటి వరల్డ్ క్లాస్ బౌలర్లను సైతం గిల్ వదలేదు. ఈ క్రమంలో కేవలం 25 బంతుల్లోనే తన హాఫ్ సెంచరీ మార్కు అందుకున్నాడు. ఆ తర్వాత కూడా గిల్ ఎక్కడ తగ్గలేదు. దీంతో అతడు దూకుడు చూసి మూడెంకల స్కోర్ను అందుకుంటాడని అంతా భావించారు.

సరిగ్గా ఇదే సమయంలో గిల్ను దురదృష్టం వెంటాడింది. అనుహ్యంగా గిల్ రనౌట్ రూపంలో పెవిలియన్కు చేరాడు. దీంతో కేవలం 38 బంతుల్లోనే 10 ఫోర్లు, 2 సిక్స్లతో 76 పరుగులు చేసిన గిల్.. తీవ్ర నిరాశతో డగౌట్కు చేరాల్సి వచ్చింది. అయితే గిల్ ఔటైన తీరు వివాదస్పదమైంది.

**ఏమి జరిగిందంటే?**

గుజరాత్ ఇన్నింగ్స్ 13 ఓవర్ వేసిన జీషన్ అన్సారీ బౌలింగ్లో ఆఖరి బంతికి జోష్ బట్లర్.. షార్ట్ ఫైన్ లెగ్ దిశగా ఆడాడు. ఆ బంతికి బట్లర్, గిల్ క్విక్ సింగిల్ తీసేందుకు ప్రయత్నించారు. నాన్స్ట్రైక్ నుంచి గిల్ వికెట్ కీపర్ వైపు వచ్చేటప్పటికి బంతిని హర్షల్ పటేల్ త్రో చేశాడు. అయితే గిల్ క్రీజులోకి వచ్చేటప్పుడు వికెట్ కీపర్ క్లాసెన్ స్టంప్స్ ను పడగొట్టాడు.

అయితే క్లాసెన్ బంతితో కాకుండా తన గ్లౌవ్స్తో స్టంప్స్ను పడగొట్టు అన్పించింది. దీంతో సన్రైజర్స్ హైదరాబాద్ ఆటగాళ్లు అంత ఉత్సాహంగా అప్పీల్ చేయలేదు. ఏదేమైనప్పటికి ఫీల్డ్ అంపైర్లు థర్డ్ అంపైర్కు రిఫర్ చేశారు. రీప్లేలు గిల్ క్రీజుకు షార్ట్గా ఉన్నప్పటికీ, క్లాసెన్ తన గ్లోవ్స్తో బెయిల్స్ను పడగొట్టినట్లు కన్పించింది. కానీ పలు కోణాల్లో రిప్లేలను పరిశీలించిన థర్డ్ అంపైర్ తన నిర్ణయాన్ని ఔట్గా ప్రకటించి అందరికి షాకిచ్చాడు. థర్డ్ అంపైర్ నిర్ణయంపై గిల్ కూడా అసహనం వ్యక్తం చేస్తూ మైదానాన్ని వీడాడు.

# వాళ్లు ఐపీఎల్ అంపైర్స్ కాదు.. ముంబై అంపైర్స్!

## ఐపీఎల్ లో తలనొప్పిగా మారుతున్న అంపైరింగ్ విధానం.. ముంబై ఇండియన్స్ కి అనుకూలంగా ప్రవర్తించడంతో వివాదం.. ముంబైకి సపోర్టుగా పని చేస్తున్నారంటూ నెట్టింట విమర్శలు..





ఐపీఎల్ 2025లో అంపైరింగ్ విధానం తలనొప్పిగా మారుతుంది. ఈ సీజన్లో సమస్య మరింత ఎక్కువైంది. బంతి బ్యాట్ కు తగలకున్నా ఔట్ ఇవ్వడం, డీఆర్ఎస్ విషయంలో అంపైర్లు కొన్ని ఫ్రాంచైజీలకు అనుకూలంగా ప్రవర్తించడం వివాదాలకు దారి తీస్తుంది. ముఖ్యంగా ముంబై ఇండియన్స్ విషయంలో అంపైర్లు విచిత్రంగా ప్రవర్తిస్తున్నారు. ఆ మధ్య హైదరాబాద్ తో జరిగిన మ్యాచ్ లో ఇషాన్ కిషన్ అవుట్ అయిన విధానంపై అంపైర్ పై విమర్శలు వెల్లువెత్తాయి. ఇషాన్ విషయంలో అంపైర్ ముంబై ఇండియన్స్ కి అనుకూలంగా నిర్ణయం ప్రకటించాడంటూ నెటిజన్లు ఓ రేంజ్ లో ఫైర్ అయ్యారు.అయితే, తాజాగా మరోసారి డీఆర్ఎస్ డిసీషన్ వివాదాస్పదమైంది. ముంబై %-% రాజస్థాన్ మ్యాచ్ లో భాగంగా రోహిత్ శర్మను డీఆర్ఎస్ విషయంలో కాపాడారంటూ అంపైర్ పై మండిపడుతున్నారు నెటిజన్స్. ముంబై ఇన్నింగ్స్ రెండో ఓవర్లో అంపైర్ రోహిత్ ను ఎల్బీగా ప్రకటించాడు. కానీ, రోహిత్ చివరి క్షణంలో రివ్యూ కోరాడు. థర్డ్ అంపైర్ బాల్ ట్రాకింగ్ చేయడంతో బంతి లెగ్ స్టంప్ బయట పిచ్ అయినట్లు తేలింది. దీంతో ఆన్-ఫీల్డ్ అంపైర్ తన నిర్ణయాన్ని మార్చుకున్నాడు. ఇక, సమస్య ఎక్కడ వచ్చిందంటే.. డీఆర్ఎస్ నిబంధనల ప్రకారం 15 సెకన్లలోపే రివ్యూ తీసుకోవాలి. అయితే, ఈ మ్యాచ్ లో రోహిత్ రివ్యూ కోరినప్పుడు టైమర్ 0 సెకన్లు చూపించింది. అంటే రివ్యూ టైం కంప్లీట్ అయినా అంపైర్లు రోహిత్ రివ్యూ ఓకే చేశారు.కాగా, ఈ డ్రామా తర్వాత రోహిత్ శర్మ చెలరేగి ఆడాడు. 53 పరుగులతో ఈ ఐపీఎల్ మరో అద్భుతమైన హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. ఈ మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ జట్టు ఏకంగా 100 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో ముంబై టేబుల్ టాప్ లో కొనసాగుతుంది.

## అన్ని ఆలోచించాకే

# రిటైర్మెంట్ ప్రకటించా

## కోహ్లీ హాట్ కామెంట్స్



విరాట్ కోహ్లీ.. పేరుకు ప్రపంచ వ్యాప్తంగా పెద్దగా పరిచయం అవసరం లేదు. ముఖ్యంగా క్రికెట్ ప్రపంచానికి. అంతర్జాతీయ వేదికలపై వేలకొద్ది పరుగులు, ఎప్పుడు మైదానంలో అగ్రెసివ్ గా కనిపించే ఈ స్టార్ బ్యాట్స్మెన్ గత ఏడాది టీమిండియా అంతర్జాతీయ టి20 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత టి20 లకు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి విధితమే. కోహ్లీ ఈ నిర్ణయం తర్వాత టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, అలాగే ఆల్ రౌండర్ రవీంద్ర జెడేజాలు కూడా టి20 ఇంటర్నేషనల్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఈ విషయం సంబంధించి తాజాగా కోహ్లీ వివరణ ఇచ్చాడు.

తన రిటైర్మెంట్ అంత సులువుగా జరిగింది కాదని.. ఎన్నో ఆలోచించి తను ఆ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు.. ముఖ్యంగా భారత జట్టులోకి యువ క్రికెటర్లకు అవకాశం ఇచ్చేందుకే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు కోహ్లీ తెలిపారు. తాను అన్ని ఆలోచించిన తర్వాతనే టీ20 లకు రిటైర్మెంట్ ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలిపారు. తాను రిటైర్మెంట్ తీసుకుంటే జట్టులోకి కుర్ర ఆటగాళ్లు వస్తారని.. వారి భవిష్యత్తు ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

వచ్చే ప్రపంచ కప్ మరో రెండేళ్లలో రానున్నడంతో అందుకు సిద్ధంగా ఉండేందుకు కొత్త ఆటగాళ్లు అవసరం కావడంతో తాను ఆ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తాజాగా జరిగిన ఓ ఛానల్ ఇంటర్వ్యూలో కోహ్లీ తన ఇంటర్నేషనల్ టి20 రిటైర్మెంట్ పై వ్యాఖ్యలు చేశాడు. టి20 లకు వీడ్కోలు చెప్పినా.. ప్రస్తుతం జరుగుతున్న ఐపిఎల్ సీజన్ లో మాత్రం విరాట్ కోహ్లీ అదరగొడుతున్నాడు. 2005 ఐపీఎల్ సీజన్ లో 10 మ్యాచ్ ఆడిన విరాట్ కోహ్లీ 138 పైగా స్ట్రైక్ రేటుతో 443 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ లిస్టులో మూడో స్థానంలో కోహ్లీ కొనసాగుతున్నాడు. ఈ ఐపీఎల్ లో 10 మ్యాచ్లు ఆడిన విరాట్ కోహ్లీ ఆరు హాఫ్ సెంచరీలు సాధించాడు అంటే అతడి ఫామ్ అర్థం చేసుకోవచ్చు

# వీరమల్లు ఎక్కడ?

పవన్ కళ్యాణ్ నటిస్తున్న హరిహర వీరమల్లు మరోసారి లేటవడంతో ఫ్యాన్స్ నిరాశకు గురవుతున్నారు. వీరమల్లు మే 9న రిలీజ్ కానుందని మేకర్స్ చెప్పారు. కానీ ఇప్పటికీ చిత్ర ప్రమోషన్స్ మొదలుపెట్టకపోవడంతో సినిమా వాయిదా కన్ఫర్మ్ అని అందరూ ఫిక్సయ్యారు. మే 9న వీరమల్లు రాకపోవడంతో ఆ డేట్‌లో శ్రీవిష్ణు సింగిల్, సమంత ప్రొడక్షన్ లో రూపొందిన శుభం సినిమాలు ఆ డేట్‌ను వాడుకుంటున్నాయి. అయితే వీరమల్లు సినిమా వాయిదా పడినప్పటికీ మేకర్స్ కొత్త రిలీజ్ డేట్ ను ఇంకా అనౌన్స్ చేయలేదు. ఈ సినిమా పోస్ట్‌పోన్ కు మెయిన్ రీజన్ పవన్ కళ్యాణ్ అనే విషయం తెలిసిందే. రాజకీయాలతో పవన్ బిజీగా ఉండటం వల్ల వీరమల్లుకు సంబంధించిన మరో నాలుగైదు రోజుల షూటింగ్ ఇంకా పెండింగ్ లోనే ఉంది. ఈ కారణంతోనే రిలీజ్ డేట్ ఎప్పుడనేది మేకర్స్ ఫిక్స్ చేయలేకపోతున్నారు. ఇదిలా ఉంటే కొంతమంది ఫ్యాన్స్ జూన్‌లో సినిమా రిలీజవుతుందని భావిస్తున్నప్పటికీ అది కూడా అనుమానమే అంటున్నారు. ఒకవేళ హరిహర వీరమల్లు జూన్ ను సెలెక్ట్ చేసుకుంటే, కుబేర, కన్నప్ప లాంటి సినిమాలున్నాయి. ఏదేమైనా వీరమల్లు జూన్ మొదటి రెండు వారాల్లో వస్తే చాలా వరకు సేఫ్ అవుతుంది. కానీ రిలీజ్ డేట్ విషయంలో మాత్రం టీమ్ నుంచి ఎలాంటి సమాచారం లేదు. అసలే వీరమల్లుపై హైప్ అంతంతమాత్రంగానే ఉంటే రిలీజ్ డేట్ పలుమార్లు మారుతూ వస్తుండటం వల్ల ఉన్న ఆ హైప్ కాస్తా పోతుంది. దానికి తగ్గట్టే మేకర్స్ కూడా సినిమా నుంచి ఎలాంటి పోస్టర్లు, టీజర్లు కూడా రిలీజ్ చేయలేదు. వీరమల్లు గురించి మేకర్స్ నుంచి ఎలాంటి రెస్పాన్స్ రాకపోవడంతో డిస్ట్రిబ్యూటర్లలో కూడా ఆందోళన మొదలైంది. ఎవరెంత ఇబ్బంది పడినా, ఆందోళన పడినా ఈ విషయంలో మేకర్స్ కూడా ఏమీ చేయలేకపోతున్నారు.





# 'కింగ్‌డమ్' నుండి మొదటి గీతం 'హృదయం లోపల'

'కింగ్‌డమ్' నుండి మొదటి గీతం 'హృదయం లోపల' 'కింగ్‌డమ్' చిత్రం నుండి ఇటీవల విడుదలైన 'హృదయం లోపల' ప్రోమోకి విశేష స్పందన లభించింది. తక్కువ వ్యవధిలోనే 20 మిలియన్లకు పైగా వీక్షణలు సాధించి, పూర్తి గీతం కోసం అందరూ ఎదురు చూసేలా ఉంది. తాజాగా 'హృదయం లోపల' గీతం విడుదలైంది. విడుదలైన నిమిషాల్లోనే ఊహించిన దానికంటే భారీ స్పందనను సొంతం చేసుకుంది. అనిరుధ్ రవిచందర్ తన మనోహరమైన సంగీ తంతో 'హృదయం లోపల' గీతాన్ని అందంగా మలిచారు. గాయని అను మిత నదేశన్ తో కలిసి అనిరుధ్ స్వయంగా ఈ పాటను ఆలపించడం విశేషం. వీరి మధుర గాత్రం పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చింది. ఈ గీతానికి కెకె కవితాత్మకమైన సాహిత్యాన్ని అందించారు. దార్ గై తనదైన కొరియోగ్రఫీతో పాటలోని భావోద్వే గానికి దృశ్య రూపం ఇచ్చారు. 'హృదయం లోపల' గీతం విడుదల సందర్భంగా సంగీత దర్శకుడు అనిరుధ్ కి కథానాయకుడు విజయ్ దేవరకొండ తన సామాజిక మాధ్యమం ఖాతా అయిన ట్విట్టర్ ద్వారా భావాలను పంచుకున్నారు. "3, VIP చిత్రాల సమయంలోనే అనిరుధ్ సంగీతానికి అభిమానిని అయిపోయాను. నటుడు కావాలనే నా కల నెరవేరితే, అతనితో కలిసి పని చేయాలి అనుకున్నాను. పదేళ్ల తర్వాత, నా పద మూడో సినిమాకి ఇది సాధ్యపడింది. మా కలయికలో మొదటి గీతం విడుదల కావడం చాలా సంతోషంగా ఉంది." అని విజయ్ దేవరకొండ రాసుకొచ్చారు.కథానాయకుడు విజయ్ దేవరకొండ, దర్శకుడు గౌతమ్ తిన్ననూరి, సంగీత దర్శకుడు అనిరుధ్ త్రయం చేతులు కలిపితే అంచనాలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యే కంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా 'హృదయం లోపల' గీతం ఉంది. 'కింగ్ డమ్' రూపంలో ఓ మంచి ఆల్బమ్‌ని అందించబోతున్నట్లు తొలి గీతంతోనే ఈ త్రయం హామీ ఇచ్చింది.

# 'బకాసుర రెస్టారెంట్' ఫస్ట్‌లుక్

ప్రముఖ కమెడియన్, నటుడు ప్రవీణ్ త్వరలోనే భకాసుర అనే రెస్టారెంట్‌ను ప్రారంభించబోతున్నారు.. అనే న్యూస్ అందరిలోనూ కాస్త ఆసక్తి కలిగించి వైరల్‌గా మారింది. అయితే ప్రవీణ్ నటుడిగా బిజీగానే ఉన్నాడు కదా.. మరీ వ్యాపారంలోకి ఎందుకు వెళ్లుతున్నాడు అనే సందేహం కూడా అందరిలో కలిగింది. అయితే ఎట్టకేలకు ఇప్పుడు ఈ న్యూస్‌పై ఓ క్లారిటీ వచ్చింది. ప్రవీణ్ ఎటువంటి రెస్టారెంట్‌ను పెట్టడం లేదు.. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం పేరు 'భకాసుర రెస్టారెంట్'. ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ను చిత్రబృందం శుక్రవారం విడుదల చేసింది. ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో ప్రవీణ్ పెద్ద గరిటెతో వంట



చేస్తుండటం.. ఆ పక్కనే ఇతర పాత్రలు ఆ పోస్టర్‌లో కనిపిస్తున్నాయి. ఆ పోస్టర్‌లోనే గమనిస్తే వైవా హర్ష, షైనింగ్ ఫణి మరో వైపు విచిత్రంగా సమ్‌థింగ్ స్పెషల్ పాత్రలుగా కనిపిస్తున్నారు. ఎన్నో విజయవంతమైన చిత్రాలతో మంచి నటుడిగా, కమెడియన్‌గా అందరికి సుపరిచితుడైన ప్రవీణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్థన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. ప్రమోషనల్ భాగంగా ఈ చిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది. పూర్తి వినోదాత్మకంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో నేటి యువతరంతో పాటు అన్ని వర్గాలు అలరించే అంశాలున్నాయి.

# "గుర్రం పాపిరెడ్డి" మోషన్ పోస్టర్

నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా "గుర్రం పాపిరెడ్డి". ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేను సడ్డి, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మిస్తున్నారు. డార్క్ కామెడీ కథతో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొందిస్తు న్నారు. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో ఉన్న "గుర్రం పాపిరెడ్డి" సినిమా మోషన్ పోస్టర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. "గుర్రం పాపిరెడ్డి" మూవీ మోషన్ పోస్టర్ పూర్తిగా కొత్తగా ఉండి ఆకట్టుకుంటోంది. పర్ఫెక్ట్ డార్క్ కామెడీ మూవీ ఎలా ఉండబోతుందో ఈ మోషన్ పోస్టర్ చూపిస్తోంది. డిఫరెంట్ గా డిజైన్ చేసిన క్యారెక్టర్స్‌ను హైదరాబాద్ సిటీ బ్యాక్ డ్రాప్‌లో కాంటెంపరరీగా, స్టైలిష్‌గా ప్రెజెంట్ చేశారు దర్శకుడు మురళీ మనోహర్. మోషన్ పోస్టర్‌లోని సర్ ప్రైజింగ్ ఎలిమెంట్స్, కామెడీ హైలైట్‌గా నిలుస్తున్నాయి.





# వేవ్స్ సమ్మిట్ అద్భుతం.. శ్రీలీల

ముంబైలో వేవ్స్ (వరల్డ్ ఆడియో విజువల్ సమ్మిట్) అట్టహాసంగా ప్రారంభమైంది. నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సును ప్రధాని నరేంద్ర మోడీ లాంఛనంగా ప్రారంభించారు. భారతీయ చిత్ర పరిశ్రమలోని 24 విభాగాలకు చెందిన అతిరథ మహారథులు ఈ కార్యక్రమానికి విచ్చేశారు. అంతర్జాతీయ స్థాయిలో భారతదేశాన్ని గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతోనే కేంద్ర ప్రభుత్వం వేవ్స్ 2025కు నాంది పలికిందని మోడీ పేర్కొన్నారు. భారత్‌లో ఆరులక్షల గ్రామాలున్నాయని.. మన పల్లెల్లోని ప్రతి వీధి ఒక కథ చెబుతుందని ప్రధాని చెప్పారు. శివుడి ఢమరుకం సృష్టిలోని తొలి శబ్ధమని మోడీ అన్నారు. సృజనాత్మకతను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో త్వరలోనే వేవ్స్ అవార్డులను ప్రవేశపెడతామని , సినిమా వల్ల మనదేశ ఘనత నలుదిశలకు వ్యాప్తి చెందిందని మోడీ తెలిపారు. సత్యజిత్ రే, రాజ్‌కపూర్, రాజమౌళి, ఏఆర్ రెహమాన్ తదితరులు భారతీయ సినిమాను ప్రపంచానికి పరిచయం చేశారని మోడీ ప్రశంసించారు. వేవ్స్ సదస్సులో స్టార్ హీరోయిన్ శ్రీలీల పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేవ్స్ సదస్సుపై ఆమె తన అభిప్రాయాలు పంచుకున్నారు. ప్రధాన నరేంద్ర మోడీ స్పీచ్ తనకెంతో నచ్చిందని, చాలా అద్భుతంగా ఉందని శ్రీలీల అన్నారు.




# దాదాఫాల్కే ఫిలిం ఫెస్టివల్‌లో "క"

కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన సూపర్ హిట్ మూవీ "క" మరో అరుదైన గౌరవం సొంతం చేసుకుంది. ఈ సినిమా ప్రతిష్టాత్మక 15వ దాదాఫాల్కే ఫిలిం ఫెస్టివల్‌లో ఉత్తమ చిత్రంగా అవార్డ్ గెల్చుకుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ మూవీ టీమ్ తమ హ్యాపీనెస్ సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది. ప్రేక్షకులు "క" సినిమా టీమ్‌కు తమ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ సినిమాకు డెబ్యూ డైరెక్టర్స్ సుజీత్, సందీప్ రాసిన స్ట్రాంగ్ స్టోరీ, మ్యాజికల్ స్క్రీన్ ప్లే, సరికొత్త బ్యాక్ డ్రాప్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. గతేడాది దీపావళికి రిలీజైన "క" సినిమా పెద్ద చిత్రాల పోటీని తట్టుకుని బాక్సాఫీస్ విన్నర్‌గా నిలిచింది. ఈ సినిమాలో తన్వీరామ్, నయన్ సారిక హీరోయిన్స్‌గా నటించారు. "క" సినిమాను శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్ టైన్ మెంట్స్ తో బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మించారు. తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి రిలీజ్ చేశారు.



# దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌లో సత్తా చాటిన 'రజాకర్'

భారతదేశంలో స్వతంత్ర, ప్రభుత్వేతర, లాభాపేక్షలేని, వాణిజ్యేతర చలనచిత్రోత్సవంగా 2011 నుంచి దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 30న జరిగే ఈ ఉత్సవం, భారతీయ సినిమా పితామహుడిగా గౌరవించబడే దాదా సాహెబ్ ఫాల్కే అని ప్రేమగా పిలుచుకునే దివంగత శ్రీ ధుండిరాజ్ గోవింద్ ఫాల్కే వారసత్వాన్ని గౌరవిస్తుంది. యువ, అనుభవజ్ఞులైన చిత్రనిర్మాతల నుండి వినూత్నమైన, ఆలోచనలను రేకెత్తించే, ప్రగతిశీల చిత్రాలను గుర్తించి ప్రోత్సహించడం దీని లక్ష్యం. ఈ క్రమంలో 'రజాకర్' ఉత్తమ తొలి దర్శకుడు, ఉత్తమ సినిమాటోగ్రాఫర్ అవార్డులను గెల్చుకుంది. తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటకలోని 16 జిల్లాలలో విస్తరించి ఉన్న నిజాం రాజ్యాన్ని మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పాలించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, చాలా రాజ్యాలు ఐక్యంగా ఉండగా, నిజాం రాజ్యం మాత్రం ప్రతిఘటించింది. 'తుర్కిస్తాన్' పేరుతో సార్వభౌమత్వాన్ని కోరింది. అన్ని రాజ్యాల్ని భారతదేశంలో విలీనం చేయడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ నడుం బిగించారు. ఈ క్రమంలో ఒక 'స్టాండ్‌స్టైల్ ఒప్పందం' ప్రజలు నిర్ణయించుకోవడానికి ఒక సంవత్సరం సమయం ఇచ్చారు. కానీ నిజాం మాత్రం ఖాసిం రజ్వీ నేతృత్వంలోని ప్రైవేట్ సైన్యమైన "రజాకర్"ను ఏర్పాటు చేసి బలవంతపు మతమార్పిడులు, హింసాత్మక ఆక్రమణలకు ప్రయత్నించాడు. పెరుగుతున్న అశాంతి మధ్య పటేల్ "ఆపరేషన్ పోలో"తో నిజాంను ఓడించారు. సెప్టెంబర్ 17, 1948న హైదరాబాద్ భారతదేశంలో విలీనం అయ్యింది. ఈ చరిత్ర ఆధారంగానే 'రజాకర్' చిత్రాన్ని తీశారు. ఈ తరం యువత తమ చరిత్రను అర్థం చేసుకోవాల్సిన ముఖ్యమైన అవసరాన్ని గుర్తించి ఈ సినిమాను తీశారు. సీనియర్ జర్నలిస్ట్, దర్శకుడు యాట సత్యనారాయణ తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక నివాళిగా "రజాకార్" చిత్రాన్ని అందంగా చిత్రీకరించారు. రజాకార్ చిత్రానికిగాను యాట సత్యనారాయణ ప్రతిష్టాత్మక ఉత్తమ తొలి దర్శకుడు అవార్డును అందుకున్నారు. ఆయన సూక్ష్మ నైపుణ్యం, అంకితభావం, లోతైన చారిత్రక పరిశోధనలకు నిదర్శనం. చరిత్రలో చెప్పని కథను తెరపైకి జీవం పోశారు. దర్శకుడు యాట సత్యనారాయణ రెండు, మూడేళ్లు పరిశోధించారు. 120 పుస్తకాలను విశ్లేషించి రజాకార్‌ను చాలా జాగ్రత్తగా రూపొందించారు. కె. రాఘవేంద్రరావుతో ఆయనకున్న అనుభవం ఈ ప్రాజెక్టుకు సహాయపడింది. భాష, మాండలికంలో ప్రామాణికతను నిర్ధారించింది. రచయిత, దర్శకుడిగా, స్క్రీన్ రైటర్‌గా ప్రేక్షకులను నిమగ్నం చేసేలా ఆయన ఈ చిత్రాన్ని రూపొందించారు.

# మహావీర్ జైన్ ఫిల్మ్స్‌తో లైకా సంస్థ

అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను గ్లోబల్ ఎంటర్టైన్మెంట్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన వేవ్స్ WAVES – వరల్డ్ ఆడియో విజువల్ ఎంట ర్టైన్మెంట్) సమ్మిట్ ఘనంగా జరిగింది. మే1నాడు జియో కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి భారత చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖు లెందరో విచ్చేశారు. ఈ క్రమంలో లైకా సంస్థ తమ భవిష్యత్ ప్రాజెక్ట్‌ల గురించి ప్రకటించింది. ప్రధాని మోదీ విజన్, లక్ష్యాలకు అనుగుణంగా భారత్‌ను అంతర్జాతీయ స్థాయిలో గ్లోబల్ ఎంటర్టైన్మెంట్‌గా తీర్చి దిద్దేందుకు 9 ప్రాజెక్టుల్ని చేయబోతోన్నట్టుగా లైకా సంస్థ ప్రకటించింది. ఈ మేరకు మహావీర్ జైన్ ఫిల్మ్స్, లైకా ప్రొడక్షన్ సంయుక్తంగా 9 ప్రాజెక్టుల్ని నిర్మించబోతోంది. ఈ సందర్భంగా లైకా సంస్థ గ్రూప్ చైర్మన్ డా.సుభాస్కరణ్ మాట్లాడుతూ.. 'భారతీయ మూలాలు కలిగిన ప్రపంచ సంస్థగా లైకా గ్రూప్ భారతీయ సినిమాకు, ప్రపంచ ప్రేక్షకులకు మధ్య వారధిగా పనిచేయడానికి మరింతగా కృషి చేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు భారతదేశ అసాధారణ సాంస్కృతిక వారసత్వం, కథల్ని చెప్పేందుకు, మన సంప్రదా యాలను చాటి చెప్పేందుకు, వరల్డ్ కంటెంట్‌ను రూపొందించడానికి మహావీర్ జైన్ ఫిల్మ్స్‌తో భాగస్వామ్యం అవ్వడం చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185 SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044